

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త


కర్నూలు  fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

6-12-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 308 పేజీలు: 10+4 వెల: 6.50


**11 మందితో సోరెన్ కేబినెట్ విస్తరణ** 5లో

**బంగ్లా జైళ్ల నుంచి 700 మంది పరార్**




శ్రీహరికోట నుంచి అంతరిక్షంలోకి దూసుకెళ్లిన పిఎస్ఎల్వి-సి59 రాకెట్


**శ్రీహరికోట, డిసెంబరు 5, ప్రభాతవార్త:** అడ్డంకులు అధిగమించి పిఎస్ఎల్వి-సి59 రాకెట్ అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. గురువారం సాయంత్రం 4.04 గంటలకు శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్‌సెంటర్ ఫస్ట్ లాంచ్‌ప్యాడ్ నుంచి యూరోపియన్ శాటిలైట్ల శ్రేణి ప్రోబా-3ని ఈ రాకెట్ అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. సూర్యుడి మీద మరిన్ని విస్తృత పరిశోధనల కోసం ప్రోబా3లోని రెండు ఉపగ్రహాలు ఉపయోగపడనున్నాయి. ఇంతకుముందు ఇస్రో శాస్త్రవేత్తలు స్వయంగా నిర్మించి ప్రయోగించిన ఆదిత్య-ఎల్1 ఉపగ్రహం ఇప్పటికే సూర్యుని పరిశోధించేందుకు లాగ్రాంజ్-1 పాయింట్‌లో ఉంది. ప్రస్తుతం ఇస్రో రాకెట్ పిఎస్ఎల్వి-సి59 ద్వారా ప్రయోగించిన కరోనా గ్రాఫ్ స్పేస్ క్రాఫ్ట్, ఆక్యుటర్ స్పేస్ క్రాఫ్ట్‌అనే రెండు ఉపగ్రహాలు యూరోపియన్ స్పేస్ ఏజన్సీ వారు నిర్మించారు. ఇవి సూర్య పరిశోధనల కోసం అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉన్నాయి. కృత్రిమ సూర్యగ్రహం ఏర్పాటు చేసుకోవడంతో పాటు భవిష్యత్‌లో సౌరతుపాను వలన భూమికి జరిగే అవాంతరాలను పసిగట్టే సామర్థ్యం కూడా ఇవి కలిగి ఉన్నాయి. ప్రపంచానికి ఈ శాటిలైట్లు ఎంతో మేలు చేస్తాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. ఇందులో కరోనాగ్రాఫ్ ఉపగ్రహం 310 కిలోలు >>2

# రెవెన్యూ సమూల ప్రక్షాళన

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విస్తృత సేవలు

## తప్పు చేసే అధికారులకు శిక్షలు తప్పవు

## సమస్యలకు తావు లేకుండా రీసర్వే: సిఎం చంద్రబాబు



**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** రెవెన్యూ రంగంలో ఆధునిక సాంకేతిక సేవలు, ఆన్‌లైన్‌లో అన్ని సర్వీసులు అందుబాటులోకి రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. టెక్నాలజీ కాలంలో కూడా సర్టిఫికేట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని సిఎం అన్నారు. బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్ కం సర్టిఫికెట్ వంటి సర్వీసుల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అవసరం లేకుండా ఆన్ లైన్‌లో సేవలు పొందేలా చేయాలన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి ప్రజల నుంచి వస్తున్న వినతులు, వాటి పరిష్కారం తీరుపై చంద్రబాబు సమీక్షించారు. సిఎంవో కార్యాలయం నుంచి అందిన సమాచారాన్ని నుంచి ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సమస్యలపై అన్ని శాఖలకు సంబంధించి 1,74,720 అర్జీలు రాగా అందులో 67,928 అర్జీలు కేవలం రెవెన్యూ విభాగం నుంచే వచ్చాయని స్పష్టం చేసారు.మొత్తం అర్జీలలో 1,32,572 పరిష్కరించగా...ఇందులో 49,784 రెవెన్యూ సమస్యలకు సంబంధించి ఉన్నట్లు అధికారులు తెలిపారు. రెవెన్యూ రికార్డులు, భూ కబ్జాలు, అసైన్మెంట్ భూములు వంటి సమస్యలపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులు వివరించారు. ప్రజల నుంచి వచ్చే వినతులపై సత్వర, పూర్తి స్థాయి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు.

తమ వినతులు, సమస్యలపై ప్రజలను అక్కడికి, ఇక్కడికి తిప్పే పరిస్థితి ఇకపై ఉంటే సహించేది లేదని సిఎం వ్యాఖ్యానించారు. ఒక దరఖాస్తు వస్తే దాన్ని పూర్తి స్థాయిలో పరిష్కరించాల్సిన అవసరం ఉందని... మొక్కుబడి తంతుకుదరదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ విధానాల కారణంగా ఎప్పుడూ లేనంతగా రెవెన్యూ శాఖ పరిధిలో పెద్దమొత్తంలో సమస్యలు తలెత్తాయని...వీటి పరిష్కారం కోసం ప్రజలు కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని సిఎం అన్నారు. ప్రజలు సులభంగా రెవెన్యూ సేవలు పొందేందుకు అవసరమైన ప్రక్షాళన చేపట్టాలని సిఎం అభిప్రాయపడ్డారు. ఏ తరహా ఫిర్యాదును ఎలా పరిష్కరిస్తున్నారు, ఎంత సమయం తీసుకుంటున్నారు, ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం అవుతుందా లేదా అనే అంశాలపై థర్డ్ పార్టీ ద్వారా ఆడిట్ చెయ్యాలని సిఎం అన్నారు. గత 5 ఏళ్లలో జరిగిన భూ కబ్జాలు, తప్పుడు లావాదేవీలు, వివాదాలపై శాఖా పరంగా తీసుకుంటున్న చర్యలను, నివేదికలను అధికారులు వివరించారు. రాష్ట్రంలో గత 5 ఏళ్లలో 13,59,805 ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశారని...వీటిలో 4,21,433 ఎకరాలు నిబంధనలకు విరుద్ధంగా ఫ్రీ హోల్డ్ చేసినట్లు గుర్తించామని అధికారులు తెలిపారు. మొత్తం ఫ్రీ హోల్డ్ భూముల్లో 25,284 ఎకరాలు రిజిస్ట్రేషన్ అవ్వగా... అందులో 7,827 ఎకరాల భూముల రిజిస్ట్రేషన్ లో నిబంధనల ఉల్లంఘన జరిగిందని గుర్తించి >>2

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

### జనవరి 8 దాకా కొనసాగింపు

**విజయవాడ, డిసెంబరు 5, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 6వతేదీ నుండి వచ్చే జనవరి 8వ తేదీ వరకూ రెవెన్యూ సదస్సులు ప్రారంభమవుతున్నాయి. గ్రామ స్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే ప్రాథమిక ఉద్దేశ్యంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోంది. రెవెన్యూ సదస్సుల సందర్భంగా స్వీకరించే ఫిర్యాదులన్నిటినీ రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ రూపొందించిన గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్లోని ప్రత్యేక విండోలో ఆన్‌లైన్లో పొందుపర్చి ఉంచడం జరుగుతుందని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఇప్పటికే వెల్లడించారు..షెడ్యూల్ ప్రకారం, రెవెన్యూ సదస్సులు ప్రతి రోజు ఉదయం 9.00 గంటలకు రెవెన్యూ గ్రామంలో నిర్దేశించిన ప్రదేశంలో నిర్వహించాలని సిసోడియా తెలిపారు. ఈనెల 6వతేదీన రెవెన్యూ సదస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంతో మొదలై జవనరి 8వతేదీ వరకు నిర్వహిస్తారు.ఈరెవెన్యూ సదస్సులకు జాయింట్ కలెక్టర్‌ను సమన్వయకర్తగా ఉంటారని, సబ్ కలెక్టర్లు,రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లను వారివారి డివిజన్‌ల్లో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సుల నిర్వహ >>2



ప్రధాని మోడీతో మహారాష్ట్ర కొత్త సిఎం ఫడ్నవిస్, డిప్యూటీలు షిండే, అజిత్ పవార్

# ఎఐతో వినూత్న ఆవిష్కరణలు

## అంతర్జాతీయ స్థాయి అవకాశాల కోసం యువతకు నైపుణ్య శిక్షణ

## ప్రభుత్వంతో గూగుల్ సంస్థ కీలక ఒప్పందం

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన తొలి అడుగు వేసింది. కృతిమ మేధో(ఎఐ)రంగంలో అధునాతన ఆవిష్కరణల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య కీలక ఒప్పందం జరిగింది. రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టిజి శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో గూగుల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ అండ్ గూగుల్ క్లౌడ్ ఇండియా ఎండీ బిక్రమ్ సింగ్ బేడీ, ఎపి రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ నడుమ సచివాలయంలో అవగాహన ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంప్రకారం అంతర్జాతీయంగా ఎఐ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ లోని పాఠశాలలు, కళాశాలల్లో గూగుల్ సంస్థ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. దీంతోపాటు స్టార్టప్‌లు, సాంప్రదాయ పరిశ్రమలు, చిన్న వ్యాపార సంస్థలకు అవసరమైన ఎఐ ఆధారిత సేవల కోసం శిక్షణ కార్యక్రమాలను చేపడుతుంది. ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ సుస్థిరత వంటి కీలకమైన అంశాల్లో ఎఐ ఎంఎల్ సొల్యూషన్స్‌ను ఏకీకృతం చేయడానికి గూగుల్ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సహకరిస్తుంది.



రాష్ట్ర ప్రభుత్వంతో మంత్రి లోకేష్ సమక్షంలో గూగుల్ సంస్థ కీలక ఒప్పందం దృశ్యం

ఎంఒయు సందర్భంగా అమరావతి సెక్రటేరియట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఇడిబి సిఇఒ సాయికాంత్‌వర్మ, ఆర్టీజిఎస్ సిఇఒ దినేష్ కుమార్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఎపి ప్రభుత్వ ఇన్వెస్టిమెంట్స్ విభాగం ఉన్నతాధికారి యువరాజ్ పాల్గొన్నారు.పరిపాలన వ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను ఉపయోగించడం ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనా విధానానికి అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకుంటున్నామని గూగుల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ బిక్రమ్ సింగ్ బేడీ, గూగుల్ మ్యాప్స్ ఇండియా జనరల్ మేనేజర్ లలితా రమణి తెలిపారు. తాము ఎపి >>2

# రాష్ట్రాలలో పెరుగుతున్న నిరుద్యోగం

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** అభివృద్ధిలో శరవేగంగా దూసుకునిపోతూ శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశంగా భారత్ ప్రపంచ రికార్డులకెక్కినా దేశంలో నిరుద్యోగం మాత్రం అదేస్థాయిలో పెరుగుతున్నట్లు తెలుస్తోంది. 2022-23 సంవత్సరం నాటికి జాతీయ నిరుద్యోగిత రేటులో తగ్గుదల ఉంది. 15 ఏళ్ల అంతకంటే ఎక్కువ వయసు కల వ్యక్తుల్లో నిరుద్యోగితరేటు 3.2శాతంకు చేరింది. 2020-21లో 4.2శాతం అయితే 2021-22లో అయితే 4.1శాతంగా ఉంది. నిరుద్యోగం ఎక్కువ ఉన్న రాష్ట్రాల్లో కేంద్రపాలిత ప్రాంతం లక్షద్వీప్ ఎక్కువ ఉంది. ఇక్కడ 11.1శాతం నిరుద్యోగిత రేటు ఉంది. గోవా అండమాన్,నికోబార్ దీవులు 9.7శాతం, నిరుద్యోగిత రేటును నమోదుచేసాయి. కాలానుగుణ ఉపాధి, ప్రభుత్వరంగ ఉద్యోగాలపై ఆధారపడటం తదితరమైనవి నిరుద్యోగాన్ని సవాల్‌చేస్తున్నాయి. ప్రభుత్వరంగంల పరిమిత అవకాశాలవల్లనే నిరుద్యోగం పెరుగుతున్నట్లు తేలింది. ఇక నాగాలాండ్, కేరళ రాష్ట్రాలు వరుసగా 9.1శాతం,7.0శాతంరేట్లతో రెండోస్థానంలో ఉన్నాయి. కేరళలో అధిక అక్షరాస్యత తక్కువ ఉపాధి అవకాశాలనే వైరుధ్యంతో ఉంది. >>2

# 'మహా' సిఎంగా ఫడ్నవిస్ ప్రమాణం

## డిప్యూటీలుగా షిండే, అజిత్‌పవార్

**ముంబయి, డిసెంబరు 5:** అత్యధిక మెజార్టీతోగెలిచినా సిఎం పదవి ఎంపికపై 11 రోజులపాటు కొనసాగిన ఉత్కంఠకు తెరపడింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోసారి దేవేంద్ర ఫడ్నవిస్ ప్రమాణ స్వీకారంచేసారు. ఆయనతోపాటే ఇద్దరు డిప్యూటి సీఎంలుగా షిండే శివసేన ఏక్‌నాథ్‌షిండే, ఎన్సీపీ అజిత్ వర్గం అధినేత అజిత్‌పవార్‌లు ప్రమాణ స్వీకారంచేసారు. దక్షిణ ముంబయిలోని ఆజాద్‌మైదాన్‌లో గవర్నర్ సిపి రాధాకృష్ణన్ వీరు ముగ్గురిచేత ప్రమాణస్వీకారం చేయించారు. బిజెపి అతిరథమహారథులు అందరూ హాజరయిన ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి బాలివుడ్, క్రికెట్‌ప్రముఖులు కూడాహాజంయ్యారు. అంతకుముందు ఆయన స్వగృహంలో తల్లి ఆశీస్సులను అందుకున్నారు. తర్వాత సిద్ధివినాయకదేవాలయానికి వెళ్లిప్రత్యేకపూజలు చేసారు. మహారాష్ట్రలోని విధానమంత్రాలయలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించి అనంతరం ఆజాద్‌మైదాన్‌కు >>2

## నటి జత్వాని కేసులో తీర్పు రిజర్వు

**విజయవాడ డిసెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన ముంబై నటి జత్వాని కేసులో నిందితుడు కుక్కల విద్యాసాగర్ బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఈ కేసులో వాదనలను హైకోర్టు ముగించింది.నిందితుడు విద్యాసాగర్,ప్రభుత్వం తరపు న్యాయవాదుల వాదనలు పూర్తిగా విన్న తరువాత తీర్పు రిజర్వు చేసినట్లు తెలిపింది. ఈ కేసుల నిందితుడు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత విద్యాసాగర్ జత్వాని కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్ దాఖలు చేశారు. కుక్కల విద్యాసాగర్ ఇక హైకోర్టులో >>2

## విజయసాయికి సిఐడి లుకవుట్ నోటీసులు

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ ఎంపీ విజయసాయి రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ సిఐడి విభాగం లుక్ ఔట్ నోటీసులు జారీ చేసింది. ఆయనతోపాటు వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి, అరబిందో యజమాని శరత్ చంద్ర రెడ్డి పై ఎల్వోసీ ఇచ్చింది. ఈ ముగ్గురూ విదేశాలకు పారిపోకుండా ముందు జాగ్రత్తగా ఈ సర్క్యులర్ జారీ చేసింది. కాకినాడ సీ పోర్ట్ లిమిటెడ్, కాకినాడ సెజ్‌లోని రూ. 3,600 కోట్ల విలువైన వాటాలను కర్నాటి వెంకటేశ్వరరావు, కెవి రావు నుంచి గత ప్రభుత్వ హయంలో >>2

# భవన నిర్మాణ అనుమతులకు ఇక సింగిల్ విండో విధానం

## రాజధానిలో ఐకానిక్ భవన నిర్మాణాల పనులు త్వరలో మొదలు: మంత్రి నారాయణ




**విజయవాడ, డిసెంబరు5, ప్రభాతవార్తప్రతినిధి:** భవనాలు,లేఅవుట్ల అనుమతులు సులభతరం చేస్తూ ఎపి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.టౌన్ ప్లానింగ్ విభాగంలో సంస్కరణలపై వేసిన కమిటీ రిపోర్ట్‌కు సిఎం ఆమోద ముద్ర వేశారు.15 మీటర్ల ఎత్తు వరకూ భవనాల నిర్మాణాల ప్లాన్‌లకు మున్సిపల్ శాఖ అనుమతి అవసరం లేదు.రాష్ట్రంలో వచ్చేనెల 31 నుండి వివిధ భవన నిర్మాణాలకు సంబంధించిన అనుమతులను మరింత సులభతరం చేయడం ద్వారా సింగిల్ విండో విధానంలో అనుమతులిచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పి.నారాయణ వెల్లడించారు.

మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు భవన నిర్మాణాలకు సంబంధించిన వివిధ అనుమతులను వేగవంతంగా సులభంగా ఇచ్చే అంశంపై మున్సిపల్‌శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న భవన నిర్మాణ అనుమతులు పరిశీలనకై 7 కమిటీలను ఏర్పాటు చేయగా వారు 10 రాష్ట్రాల్లో అధ్యయనం చేసి వచ్చి నివేదిక సమర్పించారని మంత్రి నారాయణ వివరించారు.భవన నిర్మాణ అనుమతులకై నిర్మాణదారులు వివిధ శాఖల అనుమతులకై రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్,అగ్నిమాపక శాఖలతో పాటు గనులు,రైల్వే,విమానాశ్రయ ప్రాంతాల సమీపంలో అయితే ఆయా శాఖల చుట్టూ అనుమతులకై తిరిగడం నెలల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా అన్ని అనుమతులు ఒకేచోట సింగిల్ విండో విధానంలో పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.ఇందుకు సంబంధించి ఆయా శాఖల సర్వర్లను మున్సిపల్ పరిపాలనశాఖ సర్వర్‌తో ఇంటిగ్రేట్ చేయనున్నట్టు తెలిపారు. ఈవిధానం వచ్చే నెల 31 నుండి అమలులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి నారాయణ వివరించారు.

లైసెన్సుడ సర్వేయర్లు భవన నిర్మాణ అనుమతులకు సంబంధించిన ప్రతిపాదనలను ఆన్‌లైన్లో అప్లై చేస్తే అందుకు సంబంధించిన అనుమతులను సకాలంలో మంజూరు చేయడం జరుగుతుందని మంత్రినారాయణ వెల్లడించారు. ఈ అను >>2

# అంతరిక్ష ప్రయోగాలలో సరికొత్త చరిత్ర: సోమనాథ్ 5లో



# రాష్ట్రం అన్నిరంగాల్లో వెనకబాటు

## వైద్య, వ్యవసాయ రంగాల పరిస్థితి మరింత దయనీయం

## ప్రజల తరపున నిలబడదాం

## పార్టీ నేతలతో మాజీ సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవస్థలన్నీ పూర్తిగా నీరుగారిపోతున్నాయని మాజీ సిఎం, వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. వైద్య రంగం పరిస్థితి దయనీయంగా ఉంది, వ్యవసాయ రంగం కూడా కుదేలైందన్నారు. విచ్చలవిడిగా అవినీతి పెరిగిపోయిందన్నారు.ప్రతి నియోజకవర్గంలో పేకాట క్లబ్బులు, లిక్కర్ మాఫియా, శాండ్ మాఫియా విజృంభిస్తున్నాయన్నారు. నియోజకవర్గాల్లో మైనింగ్ సహా ప్రతిదానికి ఎమ్మెల్యేలకు మామూళ్లు ఇవ్వాలన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందన్నారు. తొలిసారిగా మేనిఫెస్టోలో హామీలను మనం తూచ తప్పకుండా అమలు చేశామన్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడే సంక్షేమ కేలండర్ ఇచ్చామన్నారు. మనం కుటుంబం మొత్తానికి సహాయం చేశాం. టిడిపి ఇంటిలో ఉన్న ప్రతి ఒక్కరికీ సాయం చేస్తామని అబద్దాలు చెప్పారు. మనం ప్రజల తరపున నిలబడాల్సిన సమయం వచ్చిందన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా చెందిన పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపు ఆరునెలలు కావస్తోంది. ఆరునెలల కాలంలోనే ఇంత తీవ్రమైన వ్యతిరేకత వచ్చిన పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేదు. తొలిసారిగా చూస్తున్నాం. ఇలాంటి నేపథ్యంలో మనమంతా కలిసికట్టుగా ఏం చేయాలని ఆలోచన చేసి ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తున్నాం.కేవలం వైయస్సార్సీ ప్రభుత్వం మాత్రమే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేసిందని మనం సగర్వంగా చెప్పగలం. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడే ఏ పథకం ఏ నెలలో ఇస్తామో ముందుగానే బడ్జెట్‌తో పాటు సంక్షేమ కేలండర్‌ను విడుదల చేసి క్రమం తప్పకుండా ఆ నెలలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేశాం. ఆ రకమైన మంచి మనం చేశాం. ఆ రకమైన మంచి చేసినా కూడా ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చింది. అందుకు కారణాలు ఏమైనా వాటిని పక్కనపెడితే... మనకు గత ఎన్నికల్లో 50 శాతం ఓట్ షేర్ వస్తే ఈ సారి 40 శాతం వచ్చింది. ఇవాల్టికి నా దగ్గరకు వచ్చిన మన ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జీలు.. మీ దగ్గర అతి మంచితనం, అతి నిజాయితీ ఈ రెండూ మనకు సమస్యలు అంటున్నారు. కానీ రేపు మరలా మనం ఈ గుణాలతోనే అధికారంలోకి వస్తాం.

మరోవైపు వ్యవస్థలన్నీ పూర్తిగా నీరుగారిపోతున్న పరిస్థితులు. స్కూళ్లలో నాడు నేడు లేదు. ఇంగ్లిషు మీడియంలేదు. మన హయాంలో రోజు కొక మెనూతో భోజనం పెట్టే గోరుముద్ద >>2




న్యూఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో గురువారం వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ ఎంపీలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర ఎంపీలు

# సింగిల్ విండో విధానం

>> మ తులు మంజూ రుకు సంబంధించి ఎవరైనా లైసెన్సుదు సర్వేయర్లు అవకతవలకు పాల్పడితే అలాంటి వారి లైసెన్సును రద్దు చేయడం తోపాటు వారిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.దీనిపై ఏర్పాటైన టాస్కుఫోర్సు కూడా ఆన్లైన్ నిరంతరం పర్యవేక్షణ చేస్తుందని తెలిపారు.

రాష్ట్రంలో వివిధ లేఅవుట్లలో ప్రస్తుతం 12 అడుగుల వరకూ స్థలాన్నిరోడ్డుకు కేటాయించాల్సి ఉందని అయితే వివిధ రాష్ట్రాల్లో అది 9 అడుగులుగా ఉందని అదే విధానాన్ని రాష్ట్రంలో కూడా అనుసరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు.అదే విధంగా 500 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మించే వాణిజ్య భవనాలు,నివాస భవనాలకు సంబంధించి సెల్లార్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.హై రైజ్ భవనాలకు సంబంధించి సెట్ బ్యాక్ ఏరియా ఎంత ఉండాలనే దానిపై కూడా స్పష్టమైన అనుమతులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. టిడీఆర్ బాండ్లకు సంబంధించి కూడా సిఎంతో జరిగిన సమావేశంలో చర్చకు రావడం జరిగిందని దానిపై పూర్తి వివరాలు సేకరించి రావాలని 15 రోజుల్లో మరలా సమీక్షిస్తానని సిఎం చెప్పారని అన్నారు.మెప్మాకు సంబంధించి ప్రస్తుతం సుమారు 28లక్షల మంది సభ్యులుగా ఉన్నారని వారి అభ్యున్నతికి ఏ4 విధానంలో రానున్న రోజుల్లో మరిన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు.రాష్ట్రంలో అమృత్ 2.0 ను రెండేళ్లలో పూర్తి చేయాలని సియం ఆదేశించారని ఆప్రకారం తగిన చర్యలు తీసుకున్నట్టు మంత్రి నారాయణ పేర్కొన్నారు.

అమరావతి రాజధానికి సంబంధించి మంత్రి నారాయణ మాట్లాడుతూ రాజధాని అమరావతి అని పార్లమెంటులో కేంద్రం గతంలోనే స్పష్టంగా చెప్పిందని కేంద్రం అధికారిక గెజిట్ను జారీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని చెప్పారు.ఐదు ఐకానిక్ టవర్లు,అసెంబ్లీ, హైకోర్టు డిజైన్లను నార్మన్ పోస్టర్ సంస్థ గతంలో రూపొందించిందని అయితే గత ప్రభుత్వం నార్మన్ పోస్టర్ సంస్థ టెండర్ను, వారి డిజైన్లను రద్దు చేసిందని గుర్తు చేశారు. అందుకే మళ్లీ ఈభవనాల డిజైన్ల కోసం టెండర్లు పిలవగా ఆ టెండర్లు మరలా నార్మన్ పోస్టర్స్ సంస్థకే వచ్చాయని సిఆర్డిఏ సమావేశంలో వాటికి ఆమోదాన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు.త్వరలోనే వీటి తుది డిజైన్లకు సంబంధించిన ఉత్తర్వులు ఇస్తామని,గత ప్రభుత్వం ఎలాంటి నోటీసు లేకుండా టెండర్లు రద్దు చేయడంతో నార్మన్ పోస్టర్స్ ఆర్బిట్రేషన్ వేసిందని అన్నారు.అందుకే అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ కేంద్రంలో వారికి రూ.9 కోట్లు పరిహారం చెల్లించాల్సి వచ్చిందని ఆ కారణంగానే ఇప్పుడు మళ్లీ రీటెండర్ పిలవాల్సి వచ్చిందన్నారు. రాజధాని ప్రాంతంలో నిర్మాణాలకు సంబంధించి పనులు త్వరలోనే మొదలు అవుతాయని ప్రపంచ బ్యాంకు రుణానికి ఎలాంటి ఇబ్బంది లేదని దశలవారీగా రుణం ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు ఇప్పటికే ముందుకు వచ్చిందని మున్సిపల్ శాఖమంత్రి పి.నారాయణ స్పష్టం చేశారు.

# తీర్పు రిజర్వు

>> జత్వానీ, పోలీసుల తరపు న్యాయవాది న్యా శ్రీనివాస్ పిపి లక్ష్మీ నారాయణ వాదనలు వినిపించారు. బెయిల్ మంజూరు చేస్తే నిందితులు కేసును ప్రభావితంచేస్తారని కోర్టుకు తెలిపారు. విద్యాసాగర్ తరుపు న్యాయవాది నిరంజన్ రెడ్డి మంగళవారం రోజు కూడా కుక్కల విద్యాసాగర్ పిటిషన్ పై వాదనలు కొనసాగాయి. అయితే, తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసిన హైకోర్టు ఈ రోజు కూడా ఈ కేసులో ఇరువర్గాల వాదనలు వింది. ఇరుపక్షాల వాదనలు పూర్తి కావడంతో కుక్కల విద్యాసాగర్ బెయిల్‌పై తీర్పును రిజర్వ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ నెల 9 వ తేదీన కుక్కల విద్యాసాగర్ బెయిల్ ఆర్డర్స్ పై ఇవ్వనుంది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 340401
2nd Prize Rs.7000/- 81440
3rd Prize Rs.3500/-
04368 33532 38467 42912 42978
47101 51579 67183 72862 95950
4th Prize Rs.200/-
0112 0260 1071 3676 3701
3809 4817 5023 6997 7414
5th Prize Rs.100/-
1379 2060 2221 2412 2885
2973 4691 4702 6968 9350
6th Prize Rs.50/-
0046 2159 3696 5368 7673 8897
0123 2421 3851 5479 7734 9035
0137 2456 4044 5572 7805 9065
0214 2553 4141 5676 7937 9168
0220 2746 4249 5702 7964 9183
0453 2761 4251 5732 8086 9224
0494 2784 4370 5760 8106 9254
0518 2906 4414 5906 8138 9633
0630 2924 4661 6169 8203 9677
0768 3015 4726 6230 8217 9692
0831 3297 4854 6537 8276 9719
1387 3402 4941 6607 8319 9846
1483 3435 5045 6990 8365 9887
1616 3459 5066 7266 8526 9953
1784 3505 5139 7453 8576 9989
1786 3538 5208 7558 8608
1898 3565 5323 7611 8666

SINGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 253458
2nd Prize Rs.7000/- 60930
3rd Prize Rs.3500/-
22073 26023 45923 55026 55552
61329 61596 86720 88015 96880
4th Prize Rs.200/-
2513 4216 4247 5798 6541
7160 7221 7389 7571 9186
5th Prize Rs.100/-
1471 1899 4819 5125 6974
7060 7095 7336 7754 8053
6th Prize Rs.50/-
0202 1796 3187 4621 6559 8151
0472 1893 3258 4978 6610 8521
0613 1897 3427 5119 6843 8537
0677 1906 3579 5302 6926 8761
0776 1914 3589 5361 7286 8783
0782 2218 3613 5415 7294 8991
0798 2293 3645 5645 7477 9066
0841 2350 3667 5692 7522 9144
1056 2421 3668 5839 7592 9455
1074 2501 3885 5947 7612 9500
1177 2510 4003 6071 7661 9726
1280 2659 4008 6277 7700 9728
1417 2812 4101 6425 7763 9742
1420 2905 4369 6433 7793 9800
1435 2914 4471 6457 7884 9995
1667 2929 4553 6499 7969
1717 3113 4571 6502 8005

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 577408
2nd Prize Rs.7000/- 30012
3rd Prize Rs.3500/-
13180 25008 41327 54162 55195
61544 67408 74673 83346 88750
4th Prize Rs.200/-
0901 2313 3081 3370 3591
5964 7036 7342 7976 8540
5th Prize Rs.100/-
1822 2150 4239 4665 4771
5559 5850 7548 8802 9589
6th Prize Rs.50/-
0026 1387 2740 4378 6361 8006
0030 1483 2797 4400 6447 8060
0070 1516 2939 4843 6542 8067
0162 1526 2999 4952 6671 8100
0169 1641 3191 4993 6875 8392
0235 1759 3318 5118 7018 8440
0271 1816 3395 5131 7415 8771
0410 1903 3446 5277 7461 8860
0433 1956 3494 5347 7578 9321
0511 1968 3594 5355 7631 9336
0811 2096 3608 5684 7648 9417
0909 2098 3648 5757 7723 9596
0998 2350 3871 5929 7781 9628
1009 2411 3973 6044 7803 9677
1012 2489 4024 6115 7843 9981
1255 2532 4240 6161 7856
1325 2543 4243 6304 7938

NALLANERAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 223113
2nd Prize Rs.7000/- 37929
3rd Prize Rs.3500/-
00246 04888 21875 53594 54227
57598 68993 79028 84838 89337
4th Prize Rs.200/-
1606 1753 4784 5708 6690
7205 7493 8729 9253 9866
5th Prize Rs.100/-
2040 2053 2164 3467 3918
4672 6378 6692 8568 9729
6th Prize Rs.50/-
0318 2087 3758 5734 7064 8627
0342 2104 3848 5778 7120 8710
0383 2186 3894 5823 7133 8768
0471 2232 3981 5898 7199 8877
0627 2245 4206 6166 7431 8935
0738 2284 4277 6247 7523 8945
0802 2540 4328 6305 7584 9041
0909 2564 4363 6308 7850 9096
0992 2740 4435 6422 7899 9126
1076 3079 4914 6505 8014 9231
1155 3122 5218 6575 8363 9234
1294 3331 5350 6639 8391 9366
1313 3440 5414 6677 8395 9406
1343 3456 5618 6681 8437 9439
1496 3533 5650 6749 8465 9573
1739 3554 5668 6947 8539
2061 3725 5678 6976 8606

KUIL SERIES Dr No:23
1st Prize Rs.100000/- 187733
2nd Prize Rs.7000/- 06866
3rd Prize Rs.3500/-
02419 17185 25596 32884 58926
68493 76303 84996 93960 96304
4th Prize Rs.200/-
0158 0324 0403 3700 4474
4970 6456 6559 7958 8243
5th Prize Rs.100/-
0317 0435 0457 2852 5617
6571 6787 7216 9231 9811
6th Prize Rs.50/-
0038 1524 3015 4971 6672 8217
0048 1669 3162 5012 6798 8394
0057 1927 3234 5014 7041 8420
0161 1961 3405 5037 7168 8441
0342 2134 3507 5038 7183 8897
0414 2149 3606 5242 7227 8977
0446 2244 3613 5244 7266 9019
0456 2253 3796 5334 7280 9156
0632 2473 3906 5384 7444 9161
0645 2482 4077 5521 7808 9204
0694 2697 4121 5781 7842 9296
0875 2774 4210 5847 7904 9482
0941 2849 4268 5877 7913 9565
1174 2853 4459 5887 7924 9627
1247 2879 4703 6206 7953 9916
1346 2955 4932 6468 8048
1463 2975 4934 6581 8206

ROSA SERIES Dr No:23
1st Prize Rs.100000/- 168588
2nd Prize Rs.7000/- 10391
3rd Prize Rs.3500/-
16591 33198 34320 37867 38723
55474 66313 87935 88130 98069
4th Prize Rs.200/-
1979 1993 2055 3564 4187
4589 5596 6608 7331 7930
5th Prize Rs.100/-
0321 2858 2877 3409 4413
7479 8986 9556 9768 9798
6th Prize Rs.50/-
0033 1641 2998 5120 6974 8219
0184 1752 3084 5278 7029 8361
0269 1810 3324 5363 7070 8363
0417 1812 3387 5409 7237 8393
0485 1824 3404 5495 7269 8453
0596 1959 3694 5730 7326 8611
0708 2015 3737 5943 7385 8815
0761 2168 3872 5955 7475 8847
0965 2186 3883 5962 7510 9037
1096 2209 3913 6035 7619 9066
1153 2224 4065 6184 7651 9355
1237 2244 4468 6343 7742 9505
1337 2311 4804 6348 7882 9559
1397 2679 4805 6446 8048 9714
1408 2768 4888 6447 8076 9961
1449 2950 4928 6688 8077
1471 2976 5119 6733 8133

KUMARAN SERIES Dr No:23
1st Prize Rs.100000/- 826164
2nd Prize Rs.7000/- 62328
3rd Prize Rs.3500/-
05294 34040 41464 50152 50916
59054 76446 88328 95961 98084
4th Prize Rs.200/-
2519 3159 4077 4292 4654
6366 7134 7448 7680 8236
5th Prize Rs.100/-
0393 1289 1529 2197 3048
3779 6579 7919 8014 8622
6th Prize Rs.50/-
0159 1916 3537 4847 7107 8301
0257 1929 3581 4882 7162 8306
0267 1945 3613 4889 7209 8313
0397 1946 3619 5214 7230 8472
0439 1990 3656 5423 7284 8679
0540 2186 3959 5446 7417 8737
0614 2190 3960 5818 7509 8770
0854 2221 4004 5828 7603 8785
0994 2283 4033 5848 7609 8817
1272 2294 4187 5952 7779 8953
1403 2402 4203 5990 7783 9044
1446 2405 4237 6190 8019 9332
1612 2423 4384 6386 8083 9449
1648 2650 4510 6413 8158 9641
1768 2828 4659 6496 8178 9998
1806 3015 4761 6584 8248
1885 3449 4783 6913 8274

VISHNU SERIES Dr No:23
1st Prize Rs.100000/- 335721
2nd Prize Rs.7000/- 58261
3rd Prize Rs.3500/-
00318 22400 36078 49564 59311
60513 64740 65927 67255 87136
4th Prize Rs.200/-
0522 0739 1411 2108 2665
3393 3818 4250 7271 8689
5th Prize Rs.100/-
3217 3505 3986 4040 4567
5245 5563 6241 7088 9278
6th Prize Rs.50/-
0185 1572 3058 5000 6600 8799
0376 1582 3379 5266 6758 8803
0382 1598 3425 5293 6938 9079
0384 1691 3489 5334 6972 9156
0420 1710 3574 5468 7173 9212
0501 1836 3765 5481 7621 9232
0527 1896 3908 5513 7633 9408
0577 1916 4003 5738 7766 9423
0580 1922 4015 5740 8068 9489
0637 2157 4025 5838 8236 9508
0645 2431 4045 5843 8344 9538
0771 2460 4050 5909 8548 9542
0816 2551 4368 6070 8605 9549
1254 2666 4399 6092 8683 9574
1276 2782 4520 6168 8706 9610
1335 2801 4572 6443 8714
1391 2862 4723 6576 8786

DEAR SERIES Dr No:23
1st Prize Rs.100000/- 431576
2nd Prize Rs.7000/- 24560
3rd Prize Rs.3500/-
10796 44809 53636 54635 61921
67738 78256 90780 92013 95718
4th Prize Rs.200/-
0340 0450 0837 1066 1696
3147 5510 5988 8388 8948
5th Prize Rs.100/-
0206 2528 3090 4061 5898
6551 7044 7105 8213 9171
6th Prize Rs.50/-
0077 1786 3673 5042 7414 9110
0128 2161 3732 5313 7493 9161
0319 2218 3847 5628 7563 9185
0330 2224 3989 5992 7658 9195
0521 2243 3996 6386 7676 9205
0605 2433 3999 6446 7961 9213
0679 2539 4217 6532 7997 9223
0736 2612 4326 6577 8150 9423
0811 2614 4339 6637 8192 9438
0821 2667 4359 6745 8240 9457
0899 2839 4463 6771 8400 9594
1016 3062 4538 6871 8434 9598
1147 3246 4708 7070 8824 9628
1160 3293 4724 7074 8880 9659
1183 3416 4755 7076 8932 9927
1458 3639 4757 7146 8967
1516 3670 4798 7223 9106

THANGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 397814
2nd Prize Rs.7000/- 94243
3rd Prize Rs.3500/-
29493 32809 37450 38802 42732
51157 56081 61966 65958 68986
4th Prize Rs.200/-
1494 2107 2215 2762 3629
5960 8294 8588 9455 9974
5th Prize Rs.100/-
2342 3116 3161 3377 5027
5434 5978 6473 7520 9046
6th Prize Rs.50/-
0087 2129 3534 5677 7962 9200
0329 2192 3602 5707 7974 9272
0355 2217 3693 5904 8175 9296
0852 2242 3788 5988 8342 9361
1041 2291 3865 6210 8387 9424
1081 2755 3906 6867 8446 9472
1118 2880 3907 6965 8485 9485
1362 2924 4218 7005 8497 9515
1533 3004 4245 7160 8509 9576
1562 3008 4880 7275 8524 9651
1706 3243 5204 7335 8689 9699
1736 3333 5244 7391 8690 9753
1947 3383 5511 7500 8736 9865
1989 3399 5521 7539 8741 9903
2036 3428 5578 7542 8895 9913
2071 3437 5604 7629 9147
2082 3468 5674 7825 9197

SWARNALAXMI SERIES Dr No:23
1st Prize Rs.100000/- 672789
2nd Prize Rs.7000/- 37443
3rd Prize Rs.3500/-
15159 26529 37687 48522 59517
61247 61551 72292 83341 94618
4th Prize Rs.200/-
1084 3528 4240 4773 5136
6803 7742 7918 8455 9539
5th Prize Rs.100/-
0360 0413 3467 3837 4924
5749 6985 9257 9454 9716
6th Prize Rs.50/-
0131 1594 2973 4401 6001 8018
0170 1625 2992 4678 6235 8023
0230 1678 3185 4873 6270 8049
0328 1703 3219 4904 6548 8107
0332 1709 3225 4908 6594 8245
0597 1891 3682 4973 6713 8346
0771 2139 3740 5072 6775 8573
0936 2367 3829 5374 6884 8649
1001 2454 3883 5393 6974 8756
1106 2521 3920 5466 7260 8784
1127 2539 3971 5495 7435 8870
1164 2553 4087 5690 7448 8934
1327 2604 4124 5711 7463 9205
1421 2630 4225 5755 7595 9351
1509 2658 4237 5854 7693 9691
1531 2723 4354 5873 7710
1541 2902 4392 5943 7790

LION SERIES Dr No:23
1st Prize Rs.100000/- 647915
2nd Prize Rs.7000/- 71835
3rd Prize Rs.3500/-
14406 14916 25866 36462 47316
58541 69589 82145 82632 93818
4th Prize Rs.200/-
0535 0903 1358 2310 3815
3911 4239 4610 5249 5733
5th Prize Rs.100/-
0391 0478 0868 3081 3594
3871 4404 5339 7488 8969
6th Prize Rs.50/-
0336 2176 4146 6034 7072 8687
0479 2459 4321 6091 7245 8833
0513 2529 4492 6164 7496 9014
0542 2725 4512 6262 7497 9146
0562 2770 4546 6287 7581 9204
0754 2806 4611 6295 7596 9226
1073 3184 4663 6312 7632 9308
1340 3277 4740 6320 7660 9334
1395 3292 4905 6465 7671 9540
1449 3298 4939 6492 7907 9554
1457 3338 4981 6717 8112 9629
1486 3426 5569 6742 8180 9758
1895 3802 5640 6743 8289 9776
1913 3885 5692 6754 8428 9802
2055 3944 5718 6776 8434 9814
2086 4104 5837 6813 8476
2132 4115 5843 6841 8644

# రెవెన్యూ సమూల ప్రక్షాళన

>> నట్లు అధికారులు తెలిపారు. ఈ 7,827 ఎకరాలకు సంబంధించి జరిగిన అవకతవకల్లో రెవెన్యూ అధికారుల, సిబ్బంది సహ ఎవరి పాత్ర ఉంది, కారకులు ఎవరు, తెరవెనుక ఉన్న వాళ్లు, బినామీలు, రాజకీయ నేతల ప్రమేయాన్ని కూడా తేల్చాలని సిఎం ఆదేశించారు.

**రీ సర్వే సమస్యల సత్వర పరిష్కారం**

మొత్తం 16,816 గ్రామాలకు గాను 6,698 గ్రామాల్లో 85 లక్షల ఎకరాల్లో రీ సర్వే పూర్తి అయ్యింది. అయితే ఆ రీ సర్వేలో తప్పులపై ప్రజల నుంచి 2,79,148 ఫిర్యాదులు వచ్చాయి. వీటిని పరిష్కరించడంతో పాటు...ఇప్పటికే రీ సర్వే జరుగుతున్న గ్రామాలతో పాటు....రీ సర్వే మొదలవ్వని గ్రామాల్లోకూడా పారదర్శకంగా, సమస్యలు తలెత్తకుండా సర్వే పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు. అనంతరం రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం 77,98,516 సరిహద్దు రాళ్ల నాటి సిఎం బొమ్మలతో ముద్రించింది. కూటమి ప్రభుత్వం వీటిని తొలగించి సరిహద్దు రాళ్లు ఇస్తామన్న మాట మేరకు...ఆ రాళ్లపై బొమ్మల తొలగింపు జరుగుతోంది. దీనిలో భాగంగా ఇప్పటి వరకు 4,40,651 రాళ్లపై బొమ్మలు తొలగించారు. ఒక్క రాయిపై బొమ్మ తొలగించేందుకు రూ. 15 ఖర్చు అవుతుంది. మొత్తం అన్ని రాళ్లపై గత పాలకుల బొమ్మలు తొలగించేందుకు రూ. 12 కోట్లు ఖర్చు అవుతుందని...జనవరి నాటికి ఈ పనులు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రికి వివరించారు. వివిధిగా సియం మాట్లాడుతూ.....రెవెన్యూ శాఖ సమూల ప్రక్షాళన చేస్తాం. కఠిన నిర్ణయాల ద్వారా ప్రజల ఇబ్బందులు తగ్గించాలని అన్నారు. భూములు బలవంతంగా లాక్కునేందుకు 22ఎలో పెడతామని బెదిరించి చేసిన కబ్జాలు అనేకం ఉన్నాయని వీటిపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా కూడా చర్యలు తీసుకోవాలన్నారు.

# రెవెన్యూ సదస్సులు

>> ఐకు పర్యవేక్షణ చేస్తారు. ఈసదస్సుల సందర్భంగా సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ఫ్రీహోల్డ్ మరియు సెక్షన్ 22ఏ కు సంబంధించిన భూఆక్రమణ సమస్యలతో ప్రభావితమైన వారి నుండి ముందస్తు సమాచారంతో వినతులను స్వీకరించడం జరుగుతుందని.జిల్లా కలెక్టర్. జాయింట్ కలెక్టర్ జిల్లా షెడ్యూల్ను ఖరారు చేసి,గ్రామ,మండల స్థాయి పిటిషన్ల స్వీకరణ,పరిష్కార విధానాన్ని పర్యవేక్షించి సకాలంలో ఆయా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు.పెద్ద రెవెన్యూ గ్రామాల్లో రోజంతా ,చిన్న రెవెన్యూ గ్రామాలకు ఒకపూటలో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు తగినంత కార్యాలయాలే సామర్థ్యం ఉన్న సరైన ప్రదేశాలను ఎంపిక చేసుకోవాలని చెప్పారు.రెవెన్యూ సదస్సుల గురించి ప్రజలకు తెలియ జేయడానికి స్థానిక మీడియాను ఉపయోగించి విస్తృత అవగాహన కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ఈసమావేశాల ఉద్దేశ్యం,సదస్సులు జరిగే తేదీలు,వేదిక వివరాలతో కూడిన కరపత్రాలు మరియు పోస్టర్లను అన్ని గ్రామ పంచాయతీల్లో పంపిణీ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.రెవెన్యూ సదస్సుల తేదీ మరియు స్థలాన్ని టాంటాం ద్వారా గ్రామస్తులకు తెలియజేయాలని గ్రామ పంచాయతీ కార్యాలయం,పాఠశాల,గ్రామ సంస్థ కార్యాలయం,ఎకెపి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంటి ముఖ్యమైన ప్రదేశాల్లో ప్రదర్శించాలని తెలిపారు.

తహసీల్దార్,రెవెన్యూఇన్స్పెక్టర్,సంబంధిత గ్రామాల వి.ఆర్.ఓ.,మండల సర్వేయర్, రిజిస్ట్రేషన్ శాఖప్రతినిధి, అవసరమైన చోట్ల అటవీ,దేవాదాయ శాఖ,వక్ఫ్ బోర్డు సిబ్బందితో కూడిన ఈఅధికార బృందాలు ఆయా గ్రామాల సందర్శన గురించి గ్రామస్తులకు ముందస్తుగా తెలియజేసే విస్తృత ప్రచారం చేయాలని సిసోదియా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారులను మండల నోడల్ అధికారులుగా నియమించి వారి ఆధ్వర్యంలో ఈరెవెన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోదియా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# ఎఐతో వినూత్న ఆవిష్కరణలు

>> ప్రభుత్వంతో కలిసి చేపట్టే కార్యక్రమాలు భవిష్యత్తు ఎఐ ఆధారిత సేవల్లో సాధికారిత సాధించడానికి ఆలంబనగా నిలుస్తాయని అన్నారు. మేము ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన సమస్యలకు పరిష్కారాల కోసం ప్రాథమిక పరిశోధనను ప్రాధాన్యతనిస్తాం. ఎఐ ద్వారా సమాజానికి సానుకూల ప్రయోజనాలను కొనసాగించేందుకు గూగుల్ కట్టుబడి ఉంది. మేము ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన సమస్యలకు పరిష్కారాల కోసం ప్రాథమిక పరిశోధనకు ప్రాధాన్యతనిస్తాం. విభిన్న కమ్యూనిటీల సహకారంతో వేగవంతమైన పురోగతి సాధించాలన్నదే తమ లక్ష్యమని లలిత రమణి చెప్పారు.గూగుల్ సంస్థతో కృతిమ మేధోరంగంలో ఒప్పందం సందర్భంగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఈజ్ ఆఫ్ లివింగ్ తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. దైనందిక జీవితంలో ప్రజలు తమకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లు, సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారికి అందుబాటులోఉండే సెల్ ఫోన్ వంటి సాధనం ఆయా సేవలను అందుబాటులోకి తేవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

**సిఎం చంద్రబాబును కలిసిన గూగుల్ సంస్థ ప్రతినిధులు**

సిఎం చంద్రబాబు నాయుడు గారిని గూగుల్ క్లౌడ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ అండ్ కంట్రీ ఎండీ బిక్రమ్ సింగ్ బేడీ ఉండవల్లి నివాసంలో గురువారం కలిశారు. ఎఐలో రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య మంత్రి నారా లోకేష్ సమక్షంలో జరిగిన ఒప్పందానికి ముందు గూగుల్ ప్రతినిధులు సిఎంను కలిశారు. గూగుల్, రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం ఒక గొప్ప ముందడుగని సీఎం చంద్రబాబు అన్నారు. కృతిమ మేధో రంగంలో కచ్చితంగా ఏపీ అంతర్జాతీయ స్థాయిలో ముందంజన నిలుస్తోందన్నారు.



ముంబయిలో సిఎంగా ప్రమాణస్వీకారానికి ముందు తల్లి ఆశీర్వాదం తీసుకుంటున్న ఫడ్నవిస్

# 'మహా' సిఎంగా ఫడ్నవిస్ ప్రమాణం

>> వెళ్లారు. ప్రమాణస్వీకారానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జెపినడ్డా, రాజ్‌నాథ్‌సింగ్, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, శివరాజ్‌సింగ్‌చౌహాన్, రాందాస్ అథవాలే, ఎపి సీఎం చంద్రబాబునాయుడు, బీహార్‌సీఎం నితీశ్‌కుమార్, యుపిసిఎంయోగి ఆదిత్యనాథ్, రాజస్థాన్ సిఎం భజన్‌లాల్‌శర్మ, ఎంపి సిఎం మోహన్‌యాదవ్ తదితరులతోపాటు ఇతర ఎన్డీయేపాలిత రాష్ట్రాలముఖ్యమంత్రులు అందరూ హాజరయ్యారు.

వ్యాపారవేత్త ముకేష్ అంబాని, మాజీ క్రికెటర్ సచిన్ తెండూల్కర్ అంజలి దంపతులు, బాలివుడ్‌నటులు షారూక్‌ఖాన్, సల్మాన్‌ఖాన్,సంజయ్‌దత్; రణ్‌బీర్‌కపూర్, రణ్‌వీర్‌సింగ్ ఇతర ప్రముఖులు తరలివచ్చారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి 230 స్థానాలు గెలుచుకున్న సంగతి తెలిసిందే. బిజెపి ఒక్కటే 132 సీట్లతో అతిపెద్దపార్టీగా వచ్చినా షిండే సేనకు 57, అజిత్‌పవార్ పార్టీకి 41 సీట్లు దక్కాయి. కాగా ముఖ్యమంత్రి ఫడ్నవిస్ వరుసగామూడోసారి చేసారు. 2019లో ప్రమాణస్వీకారంచేసినా మెజార్టీకి కలిసిరాకపోవడంతో ఐదురోజులకే రాజీనామాచేయాల్సి వచ్చింది. 22 ఏళ్లకే కార్పొరేటర్, 27 ఏళ్లకే నాగ్‌పూర్ మేయర్‌గాను, 44 ఏళ్లకే రాష్ట్రముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిననాయకుడిగా ఫడ్నవిస్‌కు రికార్డు ఉంది. 1999నుంచి వరుసగా గెలుస్తూ వచ్చిన ఆయన 2014లో మొదటిసారి మహారాష్ట్ర సీఎంగా ఎన్నికయ్యారు. 2022 జూన్‌లో షిండే శివసేనలో తిరుగుబాటుచేసి సీఎంగా బాధ్యతలుచేపట్టారు. షిండేకేబినెట్‌లో ఫడ్నవిస్ డిప్యూటి సిఎంగా బాధ్యతలు నిర్వర్తించారు.

# రాష్ట్రం అన్నిరంగాల్లో వెనకబాటు

>> ఉండేది. ఇవాళ అధ్వాన్న పరిస్థితుల్లో మధ్యాహ్న భోజనం ఉంది. మూడో తరగతి నుంచి సబ్జెక్టు టీచర్లు, టోఫెల్ ఎత్తివేశారు. 8వతరగతి పిల్లల చేతుల్లో ట్యాబులు కూడా గాలికి ఎగిరిపోయిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. వైద్యరంగం పరిస్థితి కూడా అంతే దయనీయంగా ఉంది. ఆరోగ్యశ్రీ సేవలు అందించే నెట్ వర్క్ ఆసుపత్రులకు మార్చి నుంచి ఇంతవరకు బిల్లులు చెల్లింపులేదు. మార్చి నుంచి నవంబరు వరకు లెక్కిస్తే.. ఇప్పటికీ ఇంకా రూ.2400 బకాయిలు ఉన్నాయి.

వ్యవసాయ రంగం కూడా కుదేలైంది. దళారీ వ్యవస్థ లేకుండా ధాన్యం నేరుగా రైతు వద్దకే వచ్చి కొనుగోలు చేసే కార్యక్రమం మనం చేస్తే... ఈరోజు ఏ రైతుకూ ధాన్యానికి కనీస మద్ధతు ధర రావడం లేదు. రూ.200 నుంచి రూ.300 తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. ఇంత దారుణమైన పరిస్థితులు. మళ్లీ పథకాలు ఎలా ఉన్నాయని హాలో అని ఫోన్ చేసి అడుగుతామంటున్నారు... అసలు పథకాలుంటే కదా. ఆరు నెలల ప్రభుత్వ పాలన వేగంగా నడిచిపోయింది. జమిలి అంటున్నారు. అందరం చురుగ్గా ప్రజల తరపున పనిచేయాలి. ప్రజల తరపున గళం వినిపించాలి. మీ అందరినీ నేను ఒక్కటే కోరుతున్నాను. ప్రతిఒక్కరూ ప్రజలకేం కావాలి, వారికి తోడుగా అండగా ఉండాలి. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. ఇలాంటి సమయంలోనే మనం ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రతి ఒక్కరూ దీన్ని గుర్తుపెట్టుకోవాలి. నా జిల్లాల పర్యటన కార్యక్రమం సంక్రాంతి తర్వాత జనవరి మూడో వారం నుంచి ప్రారంభం అవుతుంది.అక్కడే నిద్ర చేస్తాను. ప్రతి బుధవారం, గురువారం ఒక్కో పార్లమెంటు నియోజకవర్గంలో రెండు రోజులు అక్కడే ఉంటాను. కార్యకర్తలతో మమేకం అవుతాను. మోసంతో అధికారంలో వచ్చిన వీళ్ల ప్రజల కోపానికి గురికాకతప్పదన్నారు.

# లుకవుట్ నోటీసులు

>> బలవంతంగా లాగేసుకున్నారంటూ సీఐడీ నమోదు చేసిన కేసులో కీలక నిందితులుగా వీరున్నారు. వాటాలు రాసివ్వకపోతే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని కేవీ రావును బెదిరించి, భయపెట్టి అత్యధిక షేర్లను అరబిందో సంస్థ సొంతం చేసుకుందనేది ప్రధాన అభియోగం.ఈ అంశంపై నిందితులు ఎవ్వరైనా చర్యలు తీసుకుంటామని ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రకటించారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌లు నేరుగా కాకినాడ పోర్టుకు వెళ్ళి ఈ వ్యవహారంపై తీవ్రస్థాయిలో స్పందించారు.

## పెరుగుతున్న నిరుద్యోగం

>> ఉత్తరభారత దేశంలో హర్యానా పారిశ్రామిక కేంద్రంగా ఉన్నప్పటికీ 6.1శాతం నిరుద్యోగితరేటు నమోదుచేసింది. పారిశ్రామికవృద్ధి ఒక్కటే ఉపాధి హామీ ఇవ్వదని ఈ వైరుధ్యం స్పష్టంచేస్తోంది. ఇక చండీగఢ్ మేఘాల రాష్ట్రాలు 6శాతం నిరుద్యోగిత రేటుతో ఉన్నాయి. చండీఘడ్ కేంద్రపాలిత ప్రాంతం, మేఘాలయలు పలు సవాళ్లున్నాయి. అక్కడి సేవా రంగాలు పూర్తిస్థాయిలో ఉపాధి కల్పించలేకపోతున్నాయి.

# పిఎస్ఎల్‌వి సి-59 ప్రయోగం సక్సెస్

>> బరువు కాగా, ఆక్యూటర్ ఉపగ్రహం 240 కిలోల బరువు కలిగి ఉంది. మొత్తం 550 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను ప్రయోగించాల్సి రావడంతో పిఎస్ఎల్‌వి-సి59 రాకెట్‌ను ఆరు స్ట్రాపాన్ బూస్టర్లతో ఎక్స్ఎల్ తరహాలో నిర్మించారు. ప్రోబా3 ఉపగ్రహాల శ్రేణిలో సాంకేతిక లోపం తలెత్తిన కారణంగా బుధవారం సాయంత్రం జరగాల్సిన ప్రయోగం ఒకరోజు ఆలస్యంగా జరిపారు.

**4 నిమిషాలు ముందు ఎందుకంటే..**

బుధవారం ఈ ప్రయోగాన్ని సాయంత్రం 4.08 గంటలకు జరపడానికి శాస్త్రవేత్తలు సమాయత్తం అయ్యారు. అయితే ఉపగ్రహంలో సాంకేతిక సమస్యను యూరోపియన్ శాస్త్రవేత్తలు గుర్తించారు. ఆ సమయంలో ప్రయోగం జరిగితే నిర్ణీత కక్ష్యకి చేర్చడం కష్టమని, సుమారు 45 నిమిషాల ముందే కౌంట్‌డౌన్ నిలిపేసి ప్రయోగాన్ని వాయిదా వేశారు. ఆ తర్వాత గురువారం సాయంత్రం 4.12 గంటలకు ప్రయోగం జరుగుతుందని ఇస్రో ప్రకటించింది. అయితే రాత్రి ఈ సమయాన్ని మళ్లీ సాయంత్రం 4.04 గంటలకు జరపనున్నట్లు ప్రకటించారు. ఈ సమయం ఎందుకు నిర్ణయించారంటే.. ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టేటప్పుడు యాంగిల్ ఆఫ్ ఇంజక్షన్ సరిగ్గా ఉండేలా శాస్త్రవేత్తలు అంచనా వేశారు. సూర్యుడిని పరిశీలించేందుకు ఆ సమయం ఆ కక్ష్యకు అనుకూలంగా ఉన్నప్పుడు మాత్రమే రాకెట్ ప్రయోగం జరగాల్సి ఉంది. ముందుగానే కక్ష్యను నిర్ణయించడం, సమయం నిర్దేశించుకోవడం వలన శాస్త్రవేత్తలు నిశితంగా పరిశీలించి ప్రయోగం 4.04 గంటలకు జరిపారు. ఇది గురితప్పకుండా శాస్త్రవేత్తలు అంచనా వేసినట్లే ప్రోబా3 కక్ష్యలో ప్రవేశించింది. రాకెట్ ప్రయోగం జరిగిన అనంతరం 1122 సెకన్లకు ప్రోబా3 రాకెట్‌లోని నాలుగో దశ నుంచి విడిపోయింది. ఆ క్షణాన షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్న యూరోపియన్ శాస్త్రవేత్తలు ఆనందంతో చప్పట్లు చరిచారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ కూడా తన సహచర శాస్త్రవేత్తలతో కరచలనాలు చేసి ఇస్రో బృందాన్ని, ఈసా బృందాన్ని అభినందించారు. ఇది జరుగుతుండగానే పిఎస్ఎల్‌వి-సి59లోని నాలుగో దశను శాస్త్రవేత్తలు మళ్లీ మండించారు. ఆ దశ అంతరిక్ష కక్ష్యలో పరిభ్రమిస్తోంది. నాలుగో దశ వేగాన్ని నియంత్రించడం, అవసరమైతే అందులోని ఇంధనం ద్వారా కొన్ని పరిశోధనలు చేయడానికి ఇస్రోకు సహకరిస్తుందని నమ్ముతున్నారు.

**అత్యంత ఎక్కువ దూరం నుంచి పరిశోధన**

ప్రోబా3 ఉపగ్రహాల శ్రేణి భూమికి అత్యంత ఎక్కువ దూరంలో పరిభ్రమిస్తూ పరిశోధన చేస్తుంది. సాధారణంగా ఇస్రో ప్రయోగించిన ఉపగ్రహాలు భూమికి తక్కువ దూరం 250 కిలోమీటర్ల నుంచి 600 కిలోమీటర్లు కాగా, భూమికి ఎక్కువదూరం 30వేల కిలోమీటర్ల నుంచి 36 వేల కిలోమీటర్ల దీర్ఘ వృత్తాకార కక్ష్యలో పరిభ్రమిస్తూ సమాచారం అందిస్తాయి. అయితే ఈ ప్రోబా3 ఉపగ్రహాన్ని సూర్యుడిపై పరిశోధనల కోసం భూమికి తక్కువ దూరం (పెరిజి) 600 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం (అపోజి) 60,530 కిలోమీటర్ల దూరంలోను దీర్ఘ వృత్తాకార కక్ష్యలో పరిభ్రమించేలా ప్రవేశపెట్టారు. ఇంత ఎక్కువదూరంలో ఉపగ్రహాలు ప్రవేశపెట్టేందుకు ఇస్రో పిఎస్ఎల్‌వి-సి59 రాకెట్‌లోని ఆన్‌బోర్డు సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయాల్సి వచ్చింది. నాలుగు దశల నిర్మాణం కలిగిన పిఎస్ఎల్‌వి-సి59 రాకెట్‌లో ఒక్కొక్కటి 12 టన్నుల బరువు ఉన్న ఆరు స్ట్రాపాన్ బూస్టర్లు, 139 టన్నుల బరువు ఉన్న మొదటి దశ సక్రమంగా పనిచేయడంతో రాకెట్ నిర్దేశించిన మార్గంలో వడివడిగా దూసుకెళ్లింది. ఈ మొదటి దశ మొత్తం ఘన ఇంధనంతో ఉండగా, ఇందులోని మొదటి నాలుగు స్ట్రాపాన్ బూస్టర్లు మొదటి దశతో ఒకేసారి పయనించాయి. అనంతరం కొన్ని నిమిషాల వ్యవధిలో మరో రెండు స్ట్రాపాన్ బూస్టర్లు కూడా వీటికి జత కలిసి పయనించాయి. ఆ తర్వాత రెండవ ద్రవ ఇంధన దశ, మూడవ ఘన ఇంధన దశ త్వరగా ముగియగా, నాలుగో దశను ఎప్పటికప్పుడు నియంత్రిస్తూ నిర్ణీత కక్ష్య వైపు మళ్లించారు. ఈ దశ కొనసాగుతున్నప్పుడు శాస్త్రవేత్తలు ఉత్కంఠతో వీక్షించారు. మొత్తం 320 టన్నుల బరువు, 44.5 మీటర్ల ఎత్తు కలిగిన పిఎస్ఎల్‌వి-సి59 మరోసారి గఘన విజయం సాధించి ఇస్రో శాస్త్రవేత్తల నమ్మకాన్ని నిలబెట్టింది. ఇప్పటికి ఈ సిరీస్‌లో 61 ప్రయోగాలు జరగ్గా, ఇది 59వ విజయం కావడం విశేషం. ఈ ఉత్సాహంతో 62వ పిఎస్ఎల్‌వి ప్రయోగాన్ని పిఎస్ఎల్‌వి-సి60 పేరుతో ఈ నెలలోనే ప్రయోగిస్తామని, దీనిద్వారా స్పేస్ ఎక్స్ ఇస్రో ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేరుస్తామని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. ఆయనతో పాటు మిషన్ డైరెక్టర్ జయకుమార్, ఈ ప్రాజెక్టుకు కారణమైన న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్ రాధాకృష్ణన్‌లు కూడా భవిష్యత్ ప్రయోగాలపై మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి ఇస్రో బృందాన్ని అభినందించారు. దేశంలోని మరికొందరు ప్రముఖులు సైతం విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చి వాణిజ్య ప్రయోగాలు విజయవంతం చేసిన శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 06-12-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
పంచమి మ.12.08
శ్రవణం సా.5.17
వర్జ్యం : రా.9.13-10.47
దు.ఉ.8.46-9.31, 2) మ.12.29-1.14
శుభసమయం : ఉ.9.30-10.15,
సా.6.00-7.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** పెట్టుబడులకు తగిన సహాయం లభిస్తుంది. సన్నిహితుల నుండి ధన లాభాలు పొందుతారు.

**వృషభం :** స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదుర్చు కుంటారు. వస్తు కొనుగోలు.

**మిథునం:** ఇంటర్వ్యూలు, పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**కర్కాటకం :** గణితంలోని లోపాలను వెలుగు చూస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు పొందుతారు.

**సింహం:** వృద్ధాశ్రమలు వాటి నిర్వహణ బాధ్యతలను చేపట్టవలసి వస్తుంది. శ్రమ ఫలిస్తుంది.

**కన్య :** చట్టపరమైన చిక్కుల నుండి బయట పడగలుగుతారు. రాజకీయ రంగాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**తుల :** అనుమానాలు ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవడం మంచిది. పూర్వపు మిత్రుల కలయిక.

**వృశ్చికం:** నూతన భాషలను అభ్యసించాలనుకునే మీ అభిలాష నెరవేరుతుంది. వాహన సౌఖ్యం.

**ధనుస్సు:** రాజకీయవేత్తల తోటి పరిచయాలు ఉపకరిస్తాయి. చర్చలు ఫలవంతగా సాగుతాయి.

**మకరం:** కాగల కార్యం గంధర్వులే తీర్చారన్న విధంగా ఒక పని అనాయాసంగా సానుకూల పడుతుంది.

**కుంభం:** కొత్త పరిశ్రమలు, సంస్థలు ప్రారంభిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**మీనం :** సంఘంలో గౌరవం, పలుకుబడి పెరుగుతుంది. నూతన పెట్టుబడులకు ఎక్కువ ప్రాముఖ్యత నిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గన్నవరం విమానాశ్రయంలో బుల్లెట్ల కలకలం


విమానాశ్రయంలో విద్యార్థి వద్ద పట్టుబడిన బుల్లెట్‌లు

**గన్నవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** ప్రశాంతంగా ఉండే గన్నవరం విమానాశ్రయంలో ఓప్రయాణికుడి వద్ద గురువారం తుపాకీ తూటాలు పట్టుబడటం కలకలం సృష్టించింది. గన్నవరం సిఐ బి.వి.శివప్రసాద్ కథనం ప్రకారం గురువారం ఉదయం గన్నవరం నుండి న్యూఢిల్లీ వెళ్ళేందుకు విమానాశ్రయానికి వచ్చిన ఓయువకుడి బ్యాగ్ తనిఖీ చేయగా అందులో రెండు బుల్లెట్లు ఉండటాని ్న విమానాశ్రయంలోని తనిఖీ సిబ్బంది గుర్తించారు. వెంటనే అతనిని అదుపులోకి తీసుకుని విమానాశ్రయం భద్రతాధికారులకు అప్పగించారు. విమానాశ్రయం భద్రతాధికారులు గన్నవరం పోలీసులకు సమాచారం అందించి పట్టుబడిన యువకుడిని, బుల్లెట్లను గన్నవరం పోలీసులకు అప్పగించారు. సదరు యువకుడిని అదుపులోకి తీసుకున్న గన్నవరం పోలీసులు విచారించగా యువకుడు విజయవాడలోని కెఎల్. యునివర్శిటీలో బిటెక్ కంప్యూటర్ సైన్స్ రెండవ సంవత్సరం చదువుతున్న ఆర్యగా నిరా ్ధరించారు. ఆర్య వివరాలను ఆరా తీయగా హర్యానా కు చెందిన ఆర్య తండ్రి హర్యానాలోని ఓబ్యాంకులో సెక్యూరిటీ సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. తన తండ్రికి గన్ లైసెన్స్ ఉందని, తన తండ్రి బ్యాగును తాను తీసుకురాగా అందులో బుల్లెట్‌లు ఉన్న విషయం తనకు తెలియదని ఆర్య పోలీసుల విచారణలో వెల్లడించారు. తుపాకీ లైసెన్స్ లేని వ్యక్తులు తూటాలు కలిగి ఉండటం నేరం కాబట్టి ఆర్యపై అక్రమ ఆయుధాల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా పట్టుబడిన రెండు బుల్లెట్‌లు రెండు వేర్వేరు తుపాకీలలో వినియోగించేవి కావటంతో పోలీసులు ఈకేసును లోతుగా విచారిస్తున్నారు.

కృష్ణాజిల్లా గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలోని ఓగోదాములో అక్రమంగా నిలువ ఉంచిన 550 బస్తాలు(255 క్వింటాళ్ళు) రేషన్ బియ్యాన్ని గన్నవరం సిఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం పట్టుకున్నారు. గ్రామంలోని ఓగోదాములో రేషన్ బియ్యం నిలువ చేసారన్న సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు.


గంజాయిని స్వాధీనం చేసుకున్న అధికారులు, శ్రీకాళహస్తి సబ్‌డివిజన్ పోలీసులు

# పుణ్యక్షేత్రంలో గంజాయి బ్యాచ్‌పై దాడి

## 17 మంది అరెస్టు

## 32 కిలోల గంజాయి స్వాధీనం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 5 ప్రభాతవార్త** గంజాయిని అరకు,పాడేరు నుంచి తిరుపతి మీదుగా రవాణా చేస్తున్న గంజాయి బ్యాచ్‌పై గంజాయి టాస్క్‌ఫోర్సు బృందాలు దాడులు జరిపి 17 మందిని అదుపుతీసుకొని వారి నుంచి 32 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు గురువారం తెలిపారు. మూడు వేర్వేరు ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు జరిపి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.శ్రీకాళహస్తి ఒకటవ పోలీసుస్టేషన్ సమీపాన గల బృందమ్మ కాలనీ వద్ద,శ్రీకాళహస్తి ంరెండవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ పనస కోన సమీపంలో తొట్టంబేడు పోలీసు స్టేషన్ పరిధిలోని పెద్దకనపర్తి గ్రామం స్వర్ణముఖి వంతెన వద్ద కలసి 17 మందిని అరెస్టు చేసి 32కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి తెలిపారు. తిరుపతిజిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు జిల్లాలో గంజాయి బ్యాచ్‌పై నిఘా ఏర్పాటు చేసారు. ఆయన ఆదేశాల మేరకు శాంతి భద్రతల ఆదనపు ఎస్‌పి రవిమరోహాచారి పర్యవేక్షణలో శ్రీకాళహస్తి డివైయస్‌పి నరసింహామూర్తి శ్రీకాళహస్తి పోలీసు డివిజన్ పరిధిలోని డి.గోపి,వెంకటేశ్వర్లు, తిమ్మయ్య, రవినాయక్‌లతో ప్రత్యేకంగా మూడు బృందాలుగా పంపి నిషేధిత గంజాయి విక్రేతలపై నిఘా పెట్టి శ్రీకాళహస్తి పరిసరాల్లో దృష్టిసారించారు.ఇప్పటికే గంజాయిని రవాణా చేసే వారిపై,అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకున్నట్లు ఎస్‌పి వివరించారు. నాత నేరస్తులపై కూడా నిఘా ఉంచి గంజాయి కేసులున్న వారిపై పిడి ఆక్టు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ప్రత్యేక బృందాల్లో సిఐలతో పాటు ఎస్‌ఐ ఎల్ సుధాకర్‌రెడ్డి, సిబ్బంది జే.హేమాద్రి, శంకరయ్య, పి.ప్రసాద్, కే.బాలకృష్ణ, ఈ గంగాధరమ్ భరత్, హరీష్, నాగభూషణం, బాబు, నరేష్, ప్రవీణ్‌లు బృందాలుగా ఏర్పడి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసారు.వారు పకడ్బందీగా నిఘా వేసి పట్టుకున్నారు. గంజాయి కేసులో అరెస్టు చేసిన వారి వివరాలు ఇలా ఉన్నట్లు ఎస్‌పి తెలిపారు. గొడ్ల గుంట సాయి సందీప్(21), పులకుల జశ్వంత్(20), గాది గణేష్(24), కుంచాల నాగరాజు(21), సొంగుల అనంత్‌రామ్(29), ఇసకమట్ల మనోజ్‌కుమార్(19), కనుకూరు తేజ(26), షక్ వసీం(24), ఎలిరిహేమంత్ (24), కోంబేటి రాజా(20), పెనమల రాజు(20), బత్తిని కుమార్ రాజ(26), ఆవల ఆకాష్(24),కారణి సాయికుమార్(24), కుప్పం శశి(20), విచాంగుల శివ అనే వైకో శివ(24),చెరుకుట్టి వంశి అనే పిట్ట కూది(22)లను అరెస్టు చేసినట్లు వివరించారు. వీరిలో శ్రీకాళహస్తికి చెందిన 14 మంది, వెంకటగిరికి చెందిన ఇద్దరు,పాడేరు జిల్లా నుంచి ఒకరిని అరెస్టు చేసినట్లు వివరించారు.

# చంద్రబాబు, లోకేష్ కన్నా పవన్ కళ్యాణ్ మంచి నాయకుడిగా ఎదుగుతారు

## ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** చంద్రబాబు, లోకేష్ కంటే పవన్ కళ్యాణ్ మంచి నాయకుడిగా ఎదుగుతారని ఎంపీ విజయసాయిరెడ్డి వెల్లడించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాకినాడ పోర్టును కేవీ రావుకు కట్టపెట్టే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ పోర్టును చంద్రబాబు ప్రైవేట్ పరం చేశారని అన్నారు. కాకినాడ పోర్టు వ్యవహారంపై 1997 నుంచి సిబిఐతో దర్యాప్తు జరిపించాలని విజయ సాయి రెడ్డి డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చంద్రబాబు నాయుడు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. చంద్రబాబు తనపై లుక్ అవుట్ నోటీసు ఇవ్వాల్సిన అవసరం లేదని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. తాను విదేశాలకు వెళ్లాలంటే సిబిఐ కోర్టు అనుమతి ఇవ్వాలని, ఆ మాత్రం తెలుసుకోకుండా చంద్రబాబు తనపై లుకౌట్ నోటీస్ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. తన ఇమేజ్ను దెబ్బతీయడానికి చంద్రబాబు కుట్ర చేస్తున్నారని విజయసాయిరెడ్డి ఆరోపించారు. . జగన్మోహన్ రెడ్డి పై పగతో ఆయనపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని విజయసాయిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# అమరావతి నిర్మాణానికి మంత్రాలయం పీఠాధిపతి విరాళం

- రూ.50 లక్షల చెక్కు సిఎంకు అందజేత
- చంద్రబాబు,లోకేష్‌కు ప్రత్యేక ఆశీర్వచనాలు


చెక్కును చంద్రబాబుకు అందిస్తున్న పీఠాధిపతి

**మంత్రాలయం,డిసెంబర్ 5,ప్రభాతవార్త:** ఏపిరాష్ట్ర రాజధాని నగరమైన అమరావతి నిర్మాణానికి మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు గురువారం రూ.50 లక్షల విరాళం అందించారు. అమరావతిలోని సిఎంక్యాంపు కార్యాలయంలో పీఠాధిపతి సిఎం చంద్రబాబునాయుడిని ప్రత్యేకంగా కలిసి ఈ విరాళం నగదు చెక్కును అందజేశారు. అమరావతి నిర్మాణంలో తమ వంతు సాయంగా ఈవిరాళం అందించినట్లు పీఠాధిపతి తెలియజేశారు.అనంతరం సిఎం చంద్రబాబు,మంత్రి నారాలోకేష్‌కు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటోలను అందజేశారు. పట్టువస్త్రాలు,పరిమళ ప్రసాదం,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు.వీరివెంట ఏపిఓ మాధవశెట్టి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

# 7న మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్

## హాజరుకానున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** తల్లిదండ్రుల సహకారం, భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకే సారి ఈ నెల 7 వ తేదీన భారీ తల్లిదండ్రుల ,ఉపాధ్యాయుల సమావేశం (మెగా పేరెంట్ - టీచర్ మీట్ )ను నిర్వహించనున్నట్లు రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. బాపట్ల మున్సిఫల్ హై స్కూల్ లో జరిగే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ హాజరు అవుతారన్నారు. తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, సంబందిత పాఠశాలల్లో చదివిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, దాతలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు మెగా పేరెంట్ - టీచర్ మీట్ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులను పెద్ద ఎత్తున ప్రభుత్వ పాఠశాలలకు ఆకర్షించే విధంగా ప్రైవేటు పాఠశాలల కంటే ఉత్తమంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ మెగా పేరెంట్ - టీచర్ మీట్ ను నిర్వహిస్తున్నా మన్నారు. ఇటు వంటి కార్యక్రమాన్ని ఇప్పటికే చిన్న రాష్ట్రమైన డిల్లీలో నిర్వహించడం జరిగిందని, పెద్ద రాష్ట్రాల్లో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లోనే నిర్వహించడం జరుగుచ ున్నదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మరియు విద్యా ప్రమాణాలను పెద్ద ఎత్తున మెరుగు పర్చాలనే లక్ష్యంతో మౌలిక వసతులు మరియు విద్యా ప్రమాణాల ఆధారంగా ప్రతి పాఠశాలకు స్టార్ రేటింగ్ ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్రంలో వినూత్నంగా అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. 05 స్టార్ రేటింగ్ విధానాన్ని ప్రతి పాఠశాలలో అమలు పరుస్తామని, ప్రతి పాఠశాలకు తొలుత ప్రకటించిన స్టార్ రేటింగ్ క్రమంగా ఏడాదికి ఏడాది వృద్ధి అయ్యే విధంగా ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు మరియు విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తూ గరిష్టంగా 5 స్టార్ రేటింగ్ లోకి అన్ని ప్రభుత్వ పాఠశాలలను తీసుకువెళ్లేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నెల 7 వ తేదీన ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు రాష్ట్ర వ్యాప్తంగా నున్న 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఈ మెగా పేరెంట్ - టీచర్ మీట్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 35,84, 621 మంది విద్యార్థులు, 71,60,000 మంది తల్లి దండ్రులు, 1,88,266 మంది ఉపాధ్యాయులు, 50 వేలకు పైగా ప్రజా ప్రతినిధులు వివిధ పాఠశాలల్లో పాల్గొంటారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మాన వనరుల అభివృద్ధి శాఖ మంత్రితో పాటు ఇతర మంత్రివర్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు, కార్పొరేటర్లు, జెడ్పీ ఛైర్మన్లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, సర్పంచులు తదితర ప్రజాప్రతినిధులు తమ తమ దగ్గరలో ఉన్న పాఠశాలలో పాల్గొంటారన్నారు.

# నేడు ఒడిశాకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 05, ప్రభాత వార్త:** ప్రస్తుత పండుగల సీజన్ లో ప్రయాణీకులరద్దీని దృష్టిలో ఉంచుకుని తెలుగు రాష్ట్రాల నుంచి వివిధప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే ఈనెల 06 నుంచి పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. డిసెంబర్ 06,13, 20,27 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి బరంపురంకు బయలుదేరే నెంబర్ 07027 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ప్రతి శుక్రవారం రాత్రి 07 15 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి, శనివారం మధ్యాహ్నం 0245 గంటలకు బరంపురం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బరంపురం నుంచి సికింద్రాబాద్ వెళ్ళే నెంబర్ 07028 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ డిసెంబర్ 07,14,21,28 తేదీల్లో శనివారం సాయంత్రం 0445 గంటలకు బరంపురం నుంచి బయలు దేరి, ఆదివారం ఉదయం 1135 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.

# 14 నుండి సాగునీటి సంఘాలకు ఎన్నికలు


## మంత్రి నిమ్మల రామానాయుడు




**సచివాలయం,డిసెంబరు5,ప్రభాతవార్త:** ఈ నెల 14 నుండి సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ వ్యవసాయం, రైతాంగమే రాష్ట్రానికి ప్రాణం అనే ఉద్దేశ్యంతో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి, చివరి ఎకరం వరకూ సాగు నీరు అందజేయాలనే లక్ష్యంతో సాగునీటి సంఘాలను పునరుద్ధరించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోవడం జరిగిందన్నారు. సాగునీటి సంఘాలకు మూడు అంచెల్లో ఎన్నికలు జరుగుతాయని, తొలి రోజు సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులను, రెండో రోజు డిస్ట్రిబ్యూషన్ కమిటీకు, మూడో రోజు ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సేవా దృక్పధంతో పనిచేసే వ్యక్తులు ఈ సంఘాలకు ప్రతి నిధులుగా ఉండటం ఎంతో అవసరమని, అటు వంటి ఎన్నికల్లో ఎటు వంటి వర్గ, పార్టీ పోరు లేకుండా సాధ్యమైనంత మేర ఏకగ్రీవంగా ప్రతి నిధులను ఎన్నుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. దేశానికి వెన్నెముఖ అయిన రైతాంగం సంక్షేమాన్ని కాంక్షిస్తూ 2015 లో తమ ప్రభుత్వం సాగునీటి సంఘాలను ఏర్పాటు చేసి ఎన్నికల ద్వారా ప్రతి నిధులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం వాటి విలువను గుర్తించకుండా 2020లో సాగు నీటి సంఘాలను అన్నింటినీ రద్దు చేయడం జరిగిందన్నారు. రైతులు, వ్యవసాయం పై గత ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యదోరణికి ఇది నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వం సాగు నీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణకు ఎటు వంటి నిధులు విడుదల చేయకుండా ప్రాజెక్టులను అన్నింటినీ గాలికి వదిలేసిందన్నారు. ఫలితంగా గుండ్లకమ్మ, పులిచింతల, అన్నమయ ప్రాజెక్ట్ గేట్లు కొట్టుకు పోవడం జరిగిందన్నారు. ఈ మధ్య రైవస్ కెనాల్ గేటు కూడా కొట్టుకు పోయినట్లు ఆయన తెలిపారు. అటు వంటి పరిస్థితులు తిరిగి పునరావృతం కాకుండా ఉండేందుకై తమ ప్రభుత్వం సాగునీటి ప్రాజక్టుల నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఉమ్మడి తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు 92.62శాతం పోలింగ్

## - రిటర్నింగ్ అధికారి, కాకినాడ కలెక్టర్ షణ్మోహన్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** ఉమ్మడి తూర్పుగోదావరి-పశ్చిమగోదావరి జిల్లాల పరిధిలోని ఆరు జిల్లాల్లో ఉన్న 16,737 మంది ఉపాధ్యాయ ఓటర్ల నిమిత్తం 116 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని గురువారం నిర్వహించిన ఎన్నికల్లో 92.62శాతం మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులను సురక్షితంగా కాకినాడ జేఎన్టీయూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 9న ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలు వెల్లడి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం ఓటింగ్ సరళిని పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. పిఠాపురం, శంఖవరం మండలాల ఉమ్మడి తూర్పు- పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి కాకినాడ జిల్లా పిఠాపురం, శంఖవరం మండలాల పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను ఓటింగ్ ప్రక్రియను తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కె.హర్షవర్ధన్ పరిశీలించారు. కాకినాడ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు సందర్శించి ఓటింగ్ సరళిని పర్యవేక్షించారు. కాకినాడ జిల్లాలో 22 పోలింగ్ కేంద్రాల్లో 3,418 ఓటర్లకు గానూ 3,118 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 91.22 శాతం పోలింగ్ నమోదైందన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాల్లో 2,990 మంది ఓటర్లకు గానూ 2,753 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 92.07శాతం పోలింగ్ నమోదైందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 22 పోలింగ్ కేంద్రాల్లో 3,296 ఓటర్లకు గానూ 3,138 మంది ఓటు హక్కు నియమించుకోగా 95.21 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 12 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 637 మంది ఓటర్లకు గానూ 565 మంది ఓటుహక్కు వినియోగించుకోగా 88.70 శాతం పోలింగ్ నమోదైందని పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 3,729 ఓటర్లకు 3,484 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 93.43శాతం పోలింగ్ నమోదైందన్నారు. ఏలూరు జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 2,667 ఓటర్లకు గాను 2,444 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 91.64 శాతం పోలింగ్ నమోదైందన్నారు. మొత్తం ఉమ్మడి తూర్పుగోదావరి- పశ్చిమగోదావరి జిల్లాలో 116 పోలింగ్ కేంద్రాల్లో 16,737 మంది ఓటర్లకు 15,502 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు.

# రైల్వే ఎన్నికల్లో రెండవ రోజు 83.94 శాతం పోలింగ్

**గుంతకల్లు రైల్వే, ప్రభాతవార్త, డిసెంబర్ 5:** తెలుగు రాష్ట్రాలతో సహా, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రైల్వే కార్మిక సంఘాల గుర్తింపుకై జరుగుతున్న ఎన్నికల రెండవ రోజు పోలింగ్ ముగిసే సమయానికి 83.94 శాతంగా నమోదైంది. గురువారం సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి అత్యధికంగా పోలింగ్ నమోదై గత రికార్డులను బ్రేక్ చేసింది. ఎపి, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 10 డివిజన్‌లలో మొత్తం 170 పోలింగ్ కేంద్రాలలో 78,293 మంది ఓటర్లకుగాను, తొలిరోజు 41,342 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోగా, రెండవరోజు పోలింగ్ ముగిసే సమయానికి అదనంగా 24,529 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 83.94శాతం పోలింగ్ నమోదైంది. రైల్వే జిఎం కార్యాలయంలో 2,584 ఓట్లు పోల్ కాగా, సికింద్రాబాద్ డివిజన్‌లో 16,626 ఓట్లు, హైదరాబాద్ - 5,480, విజయవాడ - 15,117, గుంతకల్లు డివిజన్ -11992 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 83.51 శాతం రికార్డు అయింది. గుంటూరు - 3,954, నాందేడ్ - 4,294, తిరుపతి వర్క్ షాప్ -1,275, గుంటుపల్లి వర్క్ షాప్ - 1,902, లాలాగూడ వర్క్‌షాప్ - 2,644, చొప్పున మొత్తం రెండు రోజులకు కలిపి 65,871 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో ఓటింగ్ శాతం 83.94గా నమోదైంది.

# కాకినాడ సెజ్, పోర్టు ఆక్రమణ కేసులో జగన్‌ను ఎ1గా చేర్చాలి

## - ఆనం వెంకటరమణారెడ్డి



**విజయవాడ డిసెంబర్ 5 ప్రభాతవార్త ప్రతినిధి:** కాకినాడ సెజ్ , పోర్టు ఆక్రమణ కేసు ఎఫ్ఐఆర్‌లో వైకాపా అధ్యక్షుడు జగన్‌ను ఏ1గా చేర్చాలని రాష్ట్ర ఆక్వా కల్చర్ అథారిటీ ఛైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐడీని ఆయన కోరారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆనం మాట్లాడారు. 8320 ఎకరాల కాకినాడ సెజ్‌ను వైకాపా నేతలు దోపిడీ చేశారన్నారు. వాటాదారుగా ఉన్న కేవీ రావును అన్నివిధాలా బెదిరించి 4వేల ఎకరాల భూమిని అప్పనంగా కొట్టేశారని ఆరోపించారు. దేశంలో ఎక్కడా ఎకరా రూ.29వేలకు దొరకని భూమి జగన్ వర్గీయులకు కాకినాడ సెజ్‌లో ఎలా దొరుకు తుందని నిలదీశారు. ప్రముఖ కన్సల్టెంట్ రోహిత్ చతుర్వేది ఇచ్చిన నివేదిక ప్రకారం ఇక్కడ ఎకరా రేటు రూ.50 లక్షల పైచిలుక ఉందన్నారు. రూ.2 వేల కోట్ల రూపాయల విలువైన కేవీరావు వాటా భూమిని రూ.12కోట్లు ఇస్తామని చెప్పి కొట్టేశారన్నది సుస్పష్టమని చెప్పారు. చెక్ రూపంలో ఇచ్చిన రూ.12 కోట్లు కూడా 6 నెలల తర్వాత బ్యాంకులో జమ చేసుకోమనటాన్ని దోపిడీ? దొంగతనమనాలా అని నిలదీశారు.

# రాష్ట్రంలో ఆందోళనలు సృష్టించేందుకు జగన్ కుట్ర: యనమల రామకృష్ణుడు

**విజయవాడ డిసెంబర్ 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజా సమస్యలపై ఆందోళనలకు జగన్ పిలుపునివ్వడం హాస్యస్పదమని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. ఆయన గత అయిదేళ్ళలో అనేక అవినీతి,అక్రమాలతో పాలన చేసి,ప్రజల చీత్కారంతో కనీసం విపక్షనేతగా కుడా నిలవలేకపోయారన్నారు.గత ప్రభుత్వంలో చోటు చేసుకున్న తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వానికి ఆయన బదిలీ చేయాలనకుంటున్నారని విమర్శించారు. ఖజానాను ఖాళీ చేసిన జగన్. అధికారం లేకుండా ఉండలేకపోతున్నట్లుందని వ్యాఖ్యానించారు. అరాచక పాలనను కొద్ది నెలల క్రితమే ప్రజలు తిరస్కరించారని ఈ విషయాన్ని జగన్ గుర్తించాలని యనమల హితవు పలికారు. వైకాపా ప్రభుత్వంలో పడిన అష్టకష్టాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని యనమల అన్నారు. వైకాపా ఆందోళనలతో రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించేందుకు జగన్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. గతంలో చెన్నారెడ్డి పాలనలో ఇలాగే చేసిన అనుభవం వైఎస్ఆర్ కుటుంబానికి ఉందని గుర్తుచేశారు.

# దివ్యాంగులకు ఉచితంగా త్రిచక్ర వాహనాలు


త్రిచక్ర వాహన నమూనా

**విజయవాడ డిసెంబర్ 05 ప్రభాతవార్త ప్రతినిధి:** దివ్యాంగులకు ఏపీ ప్రభుత్వం ఉచితంగా త్రిచక్ర వాహనాలను అందిస్తుంది.వారికి 100 శాతం రాయితీతో త్రిచక్ర వాహనాలు అందించాలని నిర్ణయించింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దివ్యాంగుల సంక్షేమం పై దృష్టి సారించింది. ఈ ఏడాది 1750 మందికి త్రిచక్ర వాహనాలు అందించడంతోపాటు ఏటా ఇదే స్థాయిలో అర్హులను ఎంపిక చేసి ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించింది. త్రిచక్ర వాహనాల పంపిణీకి దివ్యాంగుల అర్హతలను ప్రభుత్వం నిర్ధారించింది. డిగ్రీ ఆపై ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులకు కనీసం ఏడాదికి పైబడి స్వయం ఉపాధి రంగంలో ఉన్నవారికి ఎంపికలో తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. 70 శాతం అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారు అర్హులు 18-45 ఏళ్ల మధ్య ఉన్నవారికి అందిస్తారు. రూ. 3 లక్షలలోపు ఆదాయ పరిమితి ఉండాలి. ఇప్పటికే దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.దీంతో సంబంధిత అధికారులు ప్రతి పాదనలు సిద్ధం చేసి ఆర్థికశాఖకు నివేదించారు. ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ నుంచి నిధులు విడుదలైన వెంటనే తదుపరి చర్యలు తీసుకోనున్నారు. 20 24-25 ఏడాదికి, నియోజకవర్గానికి 10మంది చొప్పున 1740 మంది దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు అందించనున్నారు. ఒక్కో వాహనం ఖరీదు రూ.లక్ష వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తం వాహనాల పంపిణీకి రూ.17.50 కోట్ల వ్యయం అవుతుందని ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రభుత్వం నుంచి అనుమతి లభించిన వెంటనే టెండర్ల ప్రక్రియ నిర్వహించి నాలుగు నెలల్లో లబ్దిదారులను ఎంపిక చేసి పంపిణీ చేసేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. త్రిచక్ర వాహనాలకు సంబంధించి భారీగా డిమాండ్ ఉంది.

# వైఎస్సార్సీ నేతలకు వ్యవసాయంపై చర్చించే ధైర్యం ఉందా?: అచ్చెన్నాయుడు

**విజయవాడ డిసెంబర్ 5 ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయంతో పాటు అనుబంధ సంస్థలను వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నాశనం చేసిందని మంత్రి అచ్చెన్నాయుడు ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వ్యవసాయంపై చర్చకు వచ్చే ధైర్యం వైకాంగ్రెస్‌పార్టీ నేతలకు ఉందా? అని ప్రశ్నించారు. గతంలో ధాన్యం సేకరించి రైతులకు డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదని ఇప్పుడు ప్రకృతి విపత్తులు, తుపానులకు దెబ్బతిన్న ధాన్యాన్ని సైతం కూటమి ప్రభుత్వం సేకరిస్తోందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. వ్యవసాయానికి గత అయిదేళ్ళ జగన్ చేసిందేమి లేదన్నారు. రైతు భరోసా పేరుతో రైతులను దారుణంగా మోసగించారన్నారు.అందుకు ఆయనను రైతులు విశ్వసించలేదన్నారు. రాష్ట్రానికి కీలక ఆదాయ వనరుగా వ్యవసాయం ఉందన్నారు.ఈ రంగాన్ని మరింత శక్తి వంతంగా ఉండాలన్నారు.

వార్త

వయసులో ఉన్నప్పుడే మంచి పనులు చేయి. ఆలస్యం అయితే కాలం నీ చేతిలో ఉండదు.

-ఎడ్వర్డ్ స్పెన్సర్

# సురక్షితమేనా!

నిన్న మొన్నటి దాకా వర్షాలతో, చలితో ఇళ్లు కదలని వారు సైతం ఇప్పుడు భూకంప ప్రకంపనలతో ఇంట్లోంచి రోడ్లపైకి పరుగులు తీసారు. తెలుగు రాష్ట్రాల్లో రిక్టర్ స్కేల్ మీద 5.3 తీవ్రతతో భూమి కంపించిన విషయం నమోదైంది. బుధవారం ఉదయం 7.27 ని॥లకు కొన్ని సెకన్లపాటు భూప్రకంపనలను జనం గుర్తించారు. తెలుగు రాష్ట్రాలోనే కాక ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర ప్రాంతాలలోను జనం భయభ్రాంతులయ్యారు. తెలంగాణ ప్రాంతంలోనిములుగు కేంద్ర బిందువుగా భూమిలోపల 40 కిలో మీటర్ల మేర రేడియేషన్ ఉద్భవించడం ఇప్పుడు శాస్త్రజ్ఞులకు అగ్ని పరీక్షగా మారింది. ములుగు జిల్లా మేడారంలో భూకంప కేంద్రాన్ని హైదరాబాద్‌లోని సిఎస్ఐఆర్, ఎన్‌జిఆర్ఐ శాస్త్రవేత్తలు గుర్తించారు. భూకంప కేంద్రం నుంచి 250 కి.మీ పరిధిలో ప్రకంపనల ప్రభావం కన్పించింది. 1969లో భద్రాచలం పరిసరాల్లో ఇంతే తీవ్రతతో భూకంప ప్రకంపనలు ఏర్పడ్డాయని నమోదైన రికార్డుల్లోని అంశాలు నేటి ప్రకంపనల తీవ్రతలో శాస్త్రజ్ఞులు పోల్చుకున్నారు. మళ్లీ 55యేళ్లకు అదే ప్రాంతంలో అదే స్థాయిలో రావడం విస్తుగొల్పుతోంది. వాతావరణ మార్పులతో ప్రకంపనలకు ఎలాంటి సంబంధమూ లేదని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. కాగా ఇలాంటి విలయాలలో ఎక్కువ విధ్వంస ఘటనలు చూసిన జనానికి 95 రోజుల నాడు గత యేడాది ఆగస్టు 31 ఐలాపూర్ అటవీ ప్రాంతంలో 'టోర్నడో' తరహా గాలులకు ఎన్నో చెట్లు కుప్పకూలాయి. ఆ సంఘటనలపై లోతు అధ్యయనం జరుగుతున్న వేళ తాజా భూకంప సంఘటన తర్వాత ఎన్నో అనుమానాలు రేకెత్తాయి. ఆనాటి ఈదురు గాలులకు 50వేలకుపైగా చెట్లు నేల కూలాయి. ఏటూరు నాగారం నుంచి మేడారం మీదుగా తాడ్వాయి మండలం గోనెపల్లి వరకు దాదాపు 334 హెక్టార్ల ఎకరాల విస్తీర్ణంలో విధ్వంసం జరిగింది. అడవుల్లో టోర్నడోల తీవ్రత కారణంగా గత ఆగస్టులో లక్షలాది చెట్లు నేలకొరిగినప్పుడే భూకంపాల హెచ్చరికలు జారీ అయినట్లు గుర్తించాల్సి ఉండగా వీటిపై ఎన్‌జిఆర్ఐ ప్రత్యేక అప్రమత్తం అయిన దాఖలాలు లేవు. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో తీవ్ర పెనుగాలులతో చెట్లు భారీ విధ్వంసానికి ఎందుకు గురయ్యాయో ఇంతవరకు శాస్త్రీయ వివరణలేమీ లేవు. భారీ వర్షాలు పెనుగాలులకు గ్లోబల్ వార్మింగ్ వంటి వాతావరణ మార్పులే కారణం. వీటికి భూకంపాలకు ఎలాంటి సంబంధం లేదని కొందరు శాస్త్రజ్ఞులు విశ్లేషిస్తున్నారు. అయినా మరో విడత భూకంపాలు త్వరలో రానున్నాయని హెచ్చరికలుండడం తో ఇప్పుడు జనం ఆందోళనపడ్తున్నారు. ఈ కారణాల చేత భూమిలోపలి పొరల్లో ఎలాంటి మార్పులు జరిగాయో విశిష్ట పరిశోధనలు, అధ్యయనం జరగాల్సి ఉంది. హైదరాబాద్ జోన్ 2ను భూకంపాలు తక్కువగా వచ్చే జోన్‌గా నిర్దేశించినా అక్కడ కూడా తీవ్ర ప్రకంపనలే రావడం విశేషం. కొన్ని ప్రాంతాలలో సిమెంట్ ఇటుకలతో గోడలు పడిపోయాయి. కొన్ని ఇళ్లపై రేకులు విరిగిపోయాయి. ఇంటి గోడలు పడిపోయాయి. భూమి పొరలు, ఫలకాల మధ్య వ్యత్యాసాలున్నప్పుడు భూ ప్రకంపనలు వస్తాయని శాస్త్రజ్ఞులు చెప్పేమాట. గోదావరి బెల్ట్‌లో భూమి పొరల్లో చాలా తేడాలున్నందునే ఆ ప్రాంతంలో ఎక్కువ సార్లు భూ ప్రకంపనలు వచ్చాయని సైంటిస్టులు వివరించారు. భూకంపాల విషయంలో హైదరాబాద్ అత్యంత సురక్షిత ప్రాంతం. అలాంటిది హైదరాబాద్‌కు 212కి.మీ దూరంలో ఉన్న ములుగులో భూకంప కేంద్రం ఏర్పడడం అంతుపట్టని పరిస్థితి. దక్కన్ పీఠభూమికి పైన హైదరాబాద్ ఉన్నందున కూడా ఇక్కడ భూకంప ప్రమాదం తక్కువే. అయినా 1959 నుంచి ఇంతవరకు 158 సార్లు భూకంపాలు వచ్చినా అవన్నీ స్వల్పమైనవే. భూకంప పరిస్థితులను అంచనా వేసుకునేందుకు ఏర్పరచిన జోనలలో, బుధవారం నాటి భూకంప సృష్టించిన ప్రాంతం జోన్ 2లోకి వచ్చింది. ఈ విధంగా సురక్షిత ప్రదేశంలో ఉన్నామనే చెప్పుకోవాలి. 1969 జూన్ 13న తెలంగాణలో రిక్టర్ స్కేలుపై 5.3 భూకంపం వచ్చింది. 1983లో మేడ్చల్‌లో 4.5 తీవ్రతలో, 2021 జనవరి 26న పులిచింతలలో 4.8 తీవ్రతలో భూకంపాలు నమోదయ్యాయి. దక్షిణ భారతదేశంలో భూకంప తీవ్రత ఎక్కువగా ఉండదనే అభిప్రాయం శాస్త్రజ్ఞుల అంచనా. అయినా కానీ ఇరవై యేళ్లనాటి ఈ ప్రాంతంలోనే మళ్లీ ప్రకంపనలు ఏర్పడ్డాయి. గోదావరి పరీవాహక ప్రాంతంలోనే ఈసారి ఎక్కువ ప్రకంపనలు వచ్చాయని అవగతమౌతోంది. ఏటూరు నాగారంలోనే ప్రకంపనలు రావడాన్ని బట్టి, ఇతరత్రా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో భూకంప ప్రదేశాలను బట్టి చూస్తే అవన్నీ గోదావరి పరీవాహక ప్రాంతాలేనని గుర్తించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనైతే భూమి లోపల రెండు ఖండాలుగా పగుళ్లలో కదలికల వల్ల భూకంప కారణంగా శాస్త్రజ్ఞులు పేర్కొంటున్నారు. ఉత్తర భారతదేశంలో భూకంపం వచ్చిందంటే ఆస్తి, ప్రాణనష్టంఉండనే ఉంటుంది. రిక్టర్ స్కేలుపై ఏడు శాతంపైగా వస్తేనే ఈ ప్రమాదం ఎక్కువని అంచనా. గతంలో మహారాష్ట్రలోని లాతూర్‌లో 1993 సెప్టెంబరు 20న ఏర్పడిన భూకంప విలయం అంతకుముందు గుజరాత్ రాష్ట్రంలోని 'కచ్' భూకంపం భారతదేశంలోనే అతిపెద్దది. కాగా అంతటి విలయానికి నమోదైన భూకంప తీవ్రత 6.7 అంతకు ముందు 1969లో మహారాష్ట్రలోని కోయనగర్ భూకంప తీవ్రత కూడా 6.6గానే ఉంది. తాజా భూకంప తీవ్రత 5.3గా నమోదైంది. ఇంతకన్నా పెరిగితే నష్టం భారీగా ఉండే అవకాశముంది. మరోసారి భూకంపాలను ఎదుర్కోవాల్సి వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు తెలియచేయడమూ ముఖ్యమే.



మన జీవితానికి ఒక ఉద్దేశం, ఒక లక్ష్యం ఉంటేగాని అది జీవితం అనిపించుకోదు.

రాచెల్



మనిషికి మనసును మించిన మహాశత్రువు వేరొకరు లేరు. అందుకే మనస్సును జయిస్తే ప్రపంచాన్ని జయించవచ్చు.

గురునానక్

# పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ సద్వినియోగమయ్యేనా?

**పిల్లలలో అన్నిరకాల సృజనశక్తులను వెలికి తీయటానికి, కళల పట్ల మక్కువతో ప్రోత్సహించడానికి అన్ని విధాల సంయుక్తంగా ప్రయత్నించాలి. ఆయా కమిటీలో వారు తమ బాధ్యతలను కర్తవ్యాలను న్యాయం చేయగలిగితేనే వాటికి సార్థకత. పిల్లలకు పాఠశాల, ఇల్లేకాకుండా వారి చుట్టూ ఓ సమాజం ఉంటుంది. అది తనదైన దారిలో పోతుంటుంది. దాని దుష్ప్రభావాలు పిల్లలపై ఏమాత్రం పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంబంధిత కమిటీలు, ప్రభుత్వం వారికి ఓ రక్షక కవచంగా ఉండాలి. ఇందుకు దీర్ఘకాల ఉమ్మడి కార్యాచరణ అవసరం. అందుకు ఇలాంటి సమావేశాలు తప్పనిసరిగా దోహదపడాలి. ఈ సమావేశాలు అందుకు ఏ కొంత మేర అయినా దోహదపడతాయని ఆకాంక్షి స్తూ, వీటిని పేరెంట్స్, టీచర్స్ బాలల మంచి భవిష్యత్తు సంపూర్ణంగా సద్వినియోగ పరుచుకుంటారని ఆశిద్దాం.**

బి. లలితానంద ప్రసాద్

రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలో ఈనెల 7న ఏర్పాటు చేస్తున్న పేరెంట్స్ టీచర్స్ సమావేశం ఎంతైనా ఆహ్వానించదగినది. పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దే ప్రయత్నంలో ఇది మంచి ముందడుగు. దీన్ని అన్నివిధాల సద్వినియోగ పరచుకున్నప్పుడే ఇదిసాధ్యం. ఈ బృహత్తర కార్యక్రమంలో ఎలాంటి రాజకీయ పరమైన ఫ్లెక్సీలు, జెండాలు, గుర్తులు లేకుండా ఉండాలని ఆదేశించటం ఎంతైనా ముదావహం. తెల్లారిలేస్తే ప్రతిదీ రాజకీయం అవుతున్న ప్రస్తుతం సమకాలీనంలో ఇదో చక్కటి సాంప్రదాయానికి నాంది అవుతుంది. ఉత్తరోత్తర అన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు దీనిని విస్తరించాలి. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం పరిపక్వ దిశగా పయనిస్తుంది. పటిష్టమైన పాఠశాల విద్య పునాదులపైనే అనంతర ఉన్నత విద్యాప్రమాణ సౌధాలు గగనాలకి ఎదుగుతాయి. ఈ సమావేశాలను సక్రమంగా వినియోగించుకోవడానికి కొన్ని దిగువ పరిశీలన అంశాలు దృష్టిలోఉంచుకోవాలి. సమాజ ప్రస్తుత, భవిష్యత్తు నిర్మాణంలో అధ్యాపకుల పాత్ర గురించి తరచూ ప్రస్తావనలు వస్తూనే ఉంటాయి. అవి ఎంత వరకు ఏమేరకు అమలులో ఉంటుంది. ఆయా ప్రమాణాలు, విలువల పాటింపులో, యువత ధోరణిలలో వివిధ రూపాల్లో ప్రదర్శితం అవుతున్నాయి. ప్రస్ఫుటం అవుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో వారికి వేతనాల్లో పురోగమనం, విద్యా ప్రమాణాలలో తిరోగమనం సభ్య సమాజానికి విస్తుగొలుపుతుంది. ఉద్యోగ భద్రత బాధ్యతారాహిత్యానికి సోపానం అవుతుందనే విమర్శ సర్వత్ర వినరావడం ఎంతైనా శోచనీయం. వీరిపై వెచ్చిస్తున్న ప్రజాధనం అంతా అదే ప్రజలసంతతికి ఎంతగా ఉపయోగపడుతుందో ఆత్మవలోకనం చేసుకోవాలి. అందుకు ఈ సమావేశాలు ఏకొంతైనా ఉపకరిస్తే అది దీర్ఘకాల బహుళ ప్రయోజనాలకు ప్రాతిపదిక కాగలదు. టీచర్స్ని ఆక్షేపించే ముందు, ఆరోపించే ముందు పేరెంట్స్ తమ సొంత బిడ్డలపట్ల తాము ఎంతవరకువిద్యుక్త ధర్మం నిర్వహిస్తున్నారో నిష్కర్షగా స్వీయ పరిశీలన గావించుకోవాలి. పిల్లలు పాఠశాలల్లో గడిపే కాలం కన్నా వారి ఇండ్లలో గడిపేకాలం రెండు రెట్లు ఎక్కువ. ఆ సమయంలో ఆయా గృహాల్లోని తల్లిదండ్రుల ఇతర కుటుంబ సభ్యుల ప్రభావం పిల్లలపై అపారంగా ఉంటుంది. సామాన్యంగా ఇటు అమ్మానాన్నలు అటు అధ్యాపకులు పిల్లలకి ఏమి తెలియదనుకుంటూ ఉంటారు. నిజానికి పసితనం నుండి వారు పరిసరాలలో ప్రతిదీ నిశితంగా గమనిస్తూనే ఉంటారు. వాటి నుండి ఎంతో కొంత మౌనంగానే గ్రహిస్తూ ఉంటారు. వారితో గడిపే వారి ముఖకవళికలు, స్వరంలో గమకాలు, బాడీ లాంగ్వేజ్, వారితో ప్రవర్తించే తీరుల నుండి అసమాన్యంగా మదించి అద్వితీయ రీతుల అంచనా వేస్తుంటారు. పైగా బాల్యంలో మెదడు అద్భుతంగా అధిక మోతాదులలో పని చేస్తుంది అంటారు మానసిక శాస్త్రవేత్తలు. వీటి రీత్యా పిల్లలు పసివారిగా ఉన్నప్పుడే వారి ఇల్లే వారికి తొలి పాఠశాల, తల్లిదండ్రులే తొలి గురువులు అవుతారు. మన పురాణ ఇతిహాసాలలో వీటికి చెందిన అనేక దృష్టాంతాలు కనిపిస్తాయి. అలాంటి తొలి గురువులైన ప్రతి తల్లిదండ్రులు తమ బిడ్డలకి ఇవ్వదగిన, ఇవ్వగలిగిన అపూర్వఅమూల్య, నిరంతర బహుమానం వీలైనంత అత్యధిక సమయంవారితోగడపడం మాత్రమే. ఇరువురికి ఈ మహత్తర అవకాశం మరల మరల రాదు. అపురూప అనురాగ దీపకాంతులు ఆ పిల్లల ఎదుగుదలతోపాటు విస్తరించి పరిసరాలను ప్రకాశవంతంగావిస్తాయి. ఈసంక్లిష్ట, వేగవంత పోటీ ప్రపంచంలో ఇది ఎంత వరకు సాధ్యంఅనే కుహనా సందేహాలు ప్రక్కనపెట్టి ఇందులకు తప్పకశక్తి వంచన లేకుండా తల్లిదండ్రులు ప్రయత్నించాలి. బిడ్డలతో తల్లిదండ్రుల అనుబంధం శాశ్వతం. అందుకు విరుద్ధం అయితే దాని సమస్త ఫలితాలు వారితోపాటు యావత్తు సమాజం భరించాల్సి వస్తుందనే విషయం విస్మరించరాదు. కాబట్టి వారి పట్లనిరక్ష్యం, అలక్ష్యం ఏ మాత్రం




క్షమార్హం కాదు. అవధులు లేని ప్రేమను వారికి అందించాలి. అటు పాఠ శాలల్లో అధ్యాపకులుగానీ ఇటు ఇంటి బడిలో అమ్మానాన్నలు గానివారు చెప్పినట్లు పిల్లలు చేయరనడంలో సందేహంలేదు. తప్పనిసరిగా వారు చేసినట్లే, చేస్తునేచేస్తారు. కాబట్టి వారి నుండిమనం ఆశించేది ఆచరణద్వారా చెప్పగలగాలి. తద్వారా మనకు గల ఆ నైతిక అర్హత వారికి శిలాశాసనంలా రాజీలేకుండా పాటించేలా చేస్తుందనే విషయం సదాస్మరణలోఉండాలి. ఆచరణలోకి అనువదించాలి. ఇలాంటి సందర్భాల్లోనే గ్రామాల్లో తరచూ వినవచ్చేది ఆవు చేలో మేస్తే దూడగట్టున మేస్తుందాఅనేది. బాల్యంలో తాము నిత్యం గడిపే పెద్దవారి ఔన్నత్యం, ఔదార్య మాటలకి చేతలకి తేడా లేనప్పుడే వారి వ్యక్తిత్వస్థాయి ఇనుమడిస్తుంది. తద్వారా తాము మంచి ఆదర్శ నమూనాగా పిల్లలను అత్యధికంగా ప్రభావితం గావించేది. మెరుగైన మంచిసమాజానికి వెలుగుదారులు చూపేది. పిల్లలు సహజంగానేమనం ఉన్నమన్నట్లు ఉండరు. మనం ఉంటున్నట్లే ఉంటారని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. పిల్లలలో భావోద్రేకాలు నియంత్రించమని ఒత్తిడి చేసేముందు ఆపని పెద్దవారైన మనం ఎంతవరకు చేస్తున్నామో ముందుగా ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఆంక్షలరహితంగా వారిని స్వేచ్ఛగా ఎదగటానికి అవకాశం కల్పించాలి. వారిని వారు బహిర్గత పరుచుకోవడానికి ఎలాంటి షరతులు ఉండరాదు. అప్పుడే వారిలో సర్వ సమగ్రంగా, సమున్నతంగా ఎదిగే దిశగా పరిణమించడానికి కావలసిన జీవ ధాతువు ఏర్పడుతుంది. పాఠశాలల్లో నిర్దేశిత కాలానుగుణ ప్రణాళికలు ఉంటాయి. అక్కడివారు వాటికి అనుగుణంగా ఆ చట్రంలోనే పనిచేయాలి. పైగా ఎంతోవైవిధ్యంగల అధిక సంఖ్యాకపిల్లలని కలుపుకుపోవాలి. ఎంతటి సమర్థులకైనా ఈప్రక్రియలో వారికి పలు పరిమితులుంటాయి. ఇండ్ల దగ్గర ఇందుకుభిన్నం. పరిమిత సంతానం వలన అమ్మానాన్నలు వారిపై పూర్తిదృష్టి కేంద్రీకరించి అధిక కాలం గడపవచ్చు. తాముఉన్నత, ఉత్తమస్థాయి నమూనాగా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో టీచర్స్‌ని మించిఆసక్తితో, అభిలాషతో, ముచ్చటపడుతూ ప్రయత్నించవచ్చు. వారికి చక్కటి వాతావరణం ఏర్పరచవచ్చు. అసంకల్పితంగా వచ్చే బదులు ఎప్పుడు, ఎక్కడ, ఎవరికైనా, ఏవిషయంలో నైనా మనసుంటే మార్గం ఉంటుంది. పిల్లలంతా మట్టి ముద్దలే కాదు మాణిక్యాలుకూడా. మలచుకోవడంలో, తీర్చి దిద్దుకోవడంలోనే ఉంటుంది. బాల్యదశలో ప్రతిదీసాధ్యమే ప్రయత్న లోపం ఉండరాదు. అందుకే మొక్కై వంగనిదిమానైవంగునా? అంటారు. ఇలాగాక మరికొందరైతే ఖరీదైన కాన్వెంట్లకి, కార్పొరేట్ స్కూళ్కి, ఇంటర్నేషనల్ స్కూళ్కి పంపించి చేతులు దులుపుకుంటారు. ఈ బాదరబందీ ఎందుకని విరామం లేకుండా ట్యూషన్ పెడుతున్నాం. ఇంకేంచేయాలనుకుంటారు. అనంతర ప్రభావాల ఫలితాలు తదనుగుణంగానేఉంటాయి. గంజాయి గింజలు నాటితులసి మొక్కలు రమ్మంటే రావని గుర్తుంచుకోవాలి. అమ్మానాన్నల ఆప్యాయత పూరిత ఆదర్శ శిక్షణకు ఏదీ ప్రత్యామ్నాయం కాదని గుర్తుంచుకోవాలి. ప్రతి తల్లిదండ్రులు, పాఠశాలలో టీచర్స్ పిల్లల్ని ప్రభావితంచేసినట్లు పైస్థాయివిద్యలో ఎవరు చేయరు, చేయలేరు. వారి విద్యార్థులస్థాయి ఆయా టీచర్స్ స్థాయికి కొలబద్ద. అందుకే టీచర్స్ శాశ్వత విద్యార్థులు. వెలిగేదీపమే మరొక దీపాన్ని వెలిగిస్తుంది అంటారు ఠాగూర్. వారుమంచి ఉద్యోగస్తులను, సంపాదపరుల్ని మాత్రమేకాదు ఆదర్శఉత్తమ ప్రపంచపౌరులను అందించగలగాలి. విద్యార్థులలోసాహిత్య అభినివేశం కలిగించాలి. ఈ విషయాలలో పేరెంట్స్ సహకారం తప్పనిసరి. పేరెంట్స్ కమిటీల్లో పాఠశాల, పిల్లల అంశాలకు సంబంధించిన పరిజ్ఞానం ఉన్నవారికి ప్రాధాన్యతనివ్వాలి. తద్వారా పాఠశాల సమస్త వనరులను ఆయారూపాల్లో గరిష్టంగా వినియోగించుకోవచ్చు. పాఠశాలలో నెలకొన్నస్థితి గతులను పరిశీలించి పరిస్థితులను మెరుగుదలకు ప్రయత్నించగలరు. అలాగే ఆటలకు, ఇతరసాంస్కృతి కార్యక్రమాల ఏర్పాటు, కొనసాగింపుకు అవసరమైన ఏర్పాట్లకు దోహదపడగలరు. పిల్లలలో అన్నిరకాల సృజనశక్తులను వెలికి తీయ టానికి, కళల పట్ల మక్కువతో ప్రోత్సహించడానికి అన్నివిధాల సంయుక్తంగా ప్రయత్నించాలి. ఆయా కమిటీలోవారు తమ బాధ్యతలను కర్తవ్యాలను న్యాయం చేయగలిగితేనే వాటికి సార్థకత. పిల్లలకుపాఠశాల, ఇల్లేకాకుండా వారి చుట్టూ ఓ సమాజం ఉంటుంది. అది తనదైనదారిలో పోతుంటుంది. దాని దుష్ప్రభావాలు పిల్లలపై ఏమాత్రం పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంబంధిత కమిటీలు, ప్రభుత్వం వారికి ఓ రక్షక కవచంగా ఉండాలి. ఇందుకు దీర్ఘకాలఉమ్మడి కార్యాచరణ అవసరం. అందుకు ఇలాంటి సమావేశాలుతప్పనిసరిగా దోహదపడాలి. ఈ సమావేశాలు అందుకు ఏ కొంత మేర అయినా దోహదపడతాయి. ●

# పుతిన్ పర్యటన సఫలమవుతుందా!

కనుమ ఎల్లారెడ్డి

రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటనలో పెక్కు విషయాలు చర్చలకు రాబోతున్నాయి. ముఖ్యంగా ఉక్రెన్‌తో చేస్తున్న యుద్ధం ఆగిపోవాలని, శాంతి చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే సమస్య జటిలం కాకుండా చూడవలసిన బాధ్యత భారత్‌పై ఉంది. రష్యా అధ్యక్షుడు కూడా భారత్ రాజీ ఫార్ములాను అంగీకరించవచ్చు. ఎందుకంటే మనకు అత్యంత ప్రాణ ప్రదేశం రష్యానే, రష్యాకు కూడా భారత్ అంటే మక్కువ. ఒకవైపు అమెరికాతో చెలిమి ఉన్నా, రష్యాను కాదనలేని స్థితి. భారత్ కూడా రష్యా, చైనా సంబంధంపై పెద్దగా స్పందించలేదు. అంతర్జాతీయంగా దేశాలు సహాయ, సహకారాలు అందించుకోవాల్సిన అవసరంఉంది. భారత్ అంటే చైనాకు పొసగకున్నా, రష్యా అన్న అమెరికాకు సరిపోకున్న భారత్ మాత్రం అటు అమెరికా, ఇటు రష్యాతో తన మైత్రిబంధం కొనసాగిస్తుంది. అందుకే చైనా, రష్యాకు భారత్‌పై ఏమాత్రం ఫిర్యాదు చేయదు. ఎందుకంటే రష్యా, భారత్ స్నేహం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయంనుంచి గట్టి పడ్డాయి. ఇరవై సూత్రాల కార్యక్రమం రెండు దేశాలు విస్మరించవు. ప్రస్తుత ప్రధాని మోడీ రష్యాతో దృఢమైన బంధాన్నే కోరుతున్నాడు. ఉక్రెయిన్‌తో, రష్యా రాజీమార్గం పట్టాలనే ఆలోచనతో ఉన్నాడు. ఏదిఏమైనా రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మోడీ ఫార్ములాతోనే ముగుస్తుందని, మోడీ రష్యా ముందుకు తెచ్చే అంశాలు రష్యా అంగీకరించవచ్చని భోగట్టా. అటు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కి భారత్ పై బోలెడు ఆశ పెట్టుకున్నాడు. ఉక్రెయిన్ నాటోలో చేరకుండా చూసే బాధ్యత భారత్‌పై ఉంది. రష్యా దాడితో అతలాకుతలమైనా ఉక్రెయిన్‌లోని పలు నగరాలను రష్యా తన సొంత ఖర్చుతో పునర్నిర్మించాలి. ఉక్రెయిన్‌కు అండగా ఉండాలి. ఉక్రెయిన్ కూడా విదేశీ సహాయం తీసుకోకూడదు. పుతిన్ భారత్‌లో ఉండగానే లేదా రష్యా వెళ్ళగానే ఉక్రెయిన్‌పై దాడి చేయం. ఆదేశం మాకు మిత్రదేశం అనే ప్రకటన చేయాలి. మా దాడిలో ధ్వంసం అయిన ప్రాంతాలను మానవతా దృక్పథంతో మేము ఆదుకుంటాం. అందుకు ఉక్రెయిన్ కూడా ఒప్పుకోవాలి అని రష్యా ప్రకటన చేయాలి. అందుకు జెలెన్స్కి కూడా దేశ భవిష్యత్ దృష్ట్యా, పౌరుల సంక్షేమం, సుస్థిర శాంతికి మార్గం సుగమం చేయాలి. ఇరుదేశాల సైనికులలో కూడా నిరుత్సాహం, బడలిక, అయిష్టత ఏర్పడింది. యుద్ధం ఎంత తొందరగా ముగిస్తే చాలు అనే ధోరణిలో ఉన్నారు. యుద్ధం ఎంత నష్టమో, దేశాలు ఎంత వెనక్కుపోతాయో మోడీ, పుతిన్‌కు వివరించవచ్చు. మోడీ దృష్టిలో రష్యా, ఉక్రెయిన్ రెండు ఒకటే. ఇరు దేశాలలోనూ ఆయన పర్యటించారు. ప్రస్తుతం అమెరికా నూతన అధ్యక్షుడు ట్రంప్ అధికారంలోకి రాకముందే యుద్ధం ఆగుతుందని ఆశిద్దాం. ఇదే జరిగితే ముందు సంతోషించేది భారతే. ఈ శాంతి ప్రక్రియ క్రిస్మస్ బహుమతిగా భావించవచ్చు. కనీసం శాంతికి మార్గం చూపే ఆ జీసస్‌ను చూసి రెండు దేశాలు పట్టువిడుపులకు, రెచ్చిపోకుండా ఉంటే ఇరు దేశాల పౌరులు, విశ్వం కూడా సంతోషిస్తుంది. ఇక కొద్ది రోజులలో క్రిస్మస్, నూతన సంవత్సరం రాబోతున్నాయి. క్రిస్మస్ రెండుదేశాలు ఉత్సాహంగాజరుపుకుంటాయి. నూతన సంవత్సరం విశ్వమంతా ఒక నిర్ణయానికి వస్తాయి. 2025లో రష్యా, ఉక్రెయిన్ యుద్ధంఆగి, మోడీ నిర్ణయానికిరష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కిఅంగీకరిస్తారని, పుతిన్ భారత్ పర్యటన విజయవంతం కావాలి. ●



# ప్రజావాక్కు



### కఠిన శిక్షలు వేయాలి

మన దేశంలో రోజురోజుకు అవినీతి పెరిగిపోతుంది. ముఖ్యంగా మనతెలంగాణాలో అక్రమార్కుల సంఖ్య అమాంతంపెరిగిపోయింది. లంచం తీసుకుంటూ దొరికిపోతున్న ప్రభుత్వ ఉద్యోగులకు సస్పెన్షన్‌తో సరిపెడుతున్నారు. దాంతో వారు నిర్భయంగా మళ్ళీ కొంత కాలానికి ఎలాగో అలా తిరిగివిధుల్లోకి చేరిపోతున్నారు. మళ్లీఅదే తంతు. అదే తీరు అనే విధంగా అక్రమాలకు పాల్పడుతున్నారు. కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దిగమింగుతున్నారు. ముఖ్యంగా ఈ లంచావతారులు ఎక్కువగా జలమండలి ఎలక్ట్రిసిటీ ఇంజినీరింగ్, మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ రంగాలలోజరుగుతోంది. కావునా ప్రభుత్వందీనిపై గట్టి చర్యలు తీసుకోవాలి. కేవలం సస్పెండ్‌లతో సరిపెట్టకుండా చట్టాలు వీరిని కఠినంగా శిక్షి ంచాలి. నేరం రుజువు అయితే అటువంటి వారిని విధుల్లోకి ఎట్టి పరిస్థితుల్లో తీసుకోకూడదు.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### గ్రామీణ రోడ్లను బాగు చేయాలి

అనేక గ్రామాల్లోరోడ్లు గుంతల మయంగా మారి వాహనదారులు ప్రమాదాల బారిన పడే విధంగా ఉన్నాయి. గ్రామాల నుండి మండల కేంద్రాలకు వెళ్లేదారులు కూడా గుంతల మయంగా తయారయ్యాయి. వర్షాకాలం నేపథ్యంలో ఈ రోడ్లలోప్రయాణించేవారికి ప్రమాదాలుజరిగే అవకాశముంది. ఉద్యోగులు, గ్రామప్రజలు నిత్యం అనేక పనులకోసం రోజూ ఈ రోడ్లపై ప్రయాణించాల్సి ఉంటుంది. గ్రామీణ రోడ్లను వెంటనే బాగు చేయాలి లేదా కనీస ప్యాచ్ వర్క్ చేయాలి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

### నాణ్యతలేని విద్యాప్రమాణాలు

తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పలు యూనివర్సిటీలు అభివృద్ధికి ఆమడదూరంలోఉన్నాయి. కేటాయిస్తున్న నిధులు సరిపోక, రెగ్యులర్ ఫ్యాకల్టీ లేక విశ్వవిద్యాలయాలు విలవిల్లాడుతున్నాయి. కొన్ని వర్సిటీలలో ఇంచార్జి వీసిలతో, కాంట్రాక్ట్ అధ్యాపకులతో నెట్టుకొచ్చేస్తున్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీల సమస్యలు పరిష్కారం చేసి వాటిని అభివృద్ధి దిశగా నడిపించాలని అశేష విద్యార్థిలోకం కోరుతోంది. అధ్యాపకుల నియామకాలు చేపట్టకపోవడం, రిసెర్చ్ గ్రాంట్స్ విడుదల చేయకపోవడంతో పరిశోధనలు పక్కదారి పట్టాయి.

-ఎన్.ప్రతాప్, శ్రీకాకుళం

### బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేయాలి

గల్లీకొక శంకర్ దాదా గుట్టులను విశదీకరించి ప్రచురించిన వార్త పరమ సత్యం. గతంలో ఇటువంటి వార్తలెన్నో వచ్చినా ప్రభుత్వం ఏ చర్యలు సమగ్రంగా తీసుకోలేదని రుజువవుతూనే ఉంది. ఒపది పదిహేను మందులపేర్లను గుర్తుంచుకుని ఏజబ్బుకైనా వాటినే తిప్పితిప్పి రాస్తున్నారు. ముఖ్యంగా గల్లీల్లోనే వీరి ఆటలు సాగుతున్నాయి. ఖరీదయిన ఆసుపత్రులకు వెళ్లే స్తోమత లేక బీదలు వీరినే ఆశ్రయిస్తున్నారు. అధిక రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. బస్తీదవఖానాలను రెండు తెలుగు రాష్ట్రాలలోనూ మరింతగా నెలకొల్పాలి. వాటిలో నర్సులతో బాటు అర్హత గల వైద్యులను నియమించాలి. లేకపోతే లేమితనంతో బాటు రోగాల బాటపడాలి. పరిస్థితిశృతిమించకుండాప్రభుత్వాలు మేలుకోవాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### యుద్ధానికి ముగింపు ఎప్పుడు?

దాదాపుమూడేళ్లుగా కొనసాగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఇప్పట్లో ముగిసేలా కనిపించటంలేదు. ఒక్క భారతదేశం తప్ప ఏదేశం, శాంతి చొరవకు రావడం లేదు. ఉక్రెయిన్ మాత్రం యుద్ధం ఆగిపోతుందనే ఆశతో ఉంది. కానీ రష్యా ఖండాంతర క్షిపణిదాడితో ఆ ఆశ సన్నగిల్లింది. దీనికి తోడు ఉత్తర కొరియా సేనలుకూడా రష్యాకు బాసటగా నిలవడం అగ్నికి ఆజ్యం పోసినట్టయింది. ఉత్తరకొరియా, చైనాలు అమెరికాతో నేరుగా యుద్ధం చేసే సాహసం లేక పరోక్షంగా రష్యాకు సహాయపడుతూ యుద్ధాన్ని మూడవ ప్రపంచ యుద్ధం స్థాయికి తీసుకెళ్లుతున్నాయి. ఇది చాలా ప్రమాదకరం. రష్యా ఒక వైపు శాంతికి తాము సిద్ధం అంటూనే ఇలా దాడి చేయడం సరికాదు. అమెరికా ప్రస్తుత ఎలెక్టెడ్ ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ 2025, జనవరి 20న అధికారంలోనికి వచ్చిన తర్వాత యుద్ధాన్ని ఆపి శాంతి బాటపట్టిస్తానని చెప్పడం కొంత ఊరట కలిగించే సంగతే.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### కొత్త టీచర్లతో ప్రభుత్వ బడులకు ఊరట

మధ్యతరగతి, పేద ప్రజలు, యువత, మహిళలు, రైతులు వివిధవర్గాల వారెన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వారిని చాలా ఇబ్బందులు పెడుతోంది. రూపాయి విలువ పతనం, ద్రవ్యోల్బణం, విద్వేషరాజకీయాలు, ఘరానా మోసగాళ్లు, బ్యాంకుదోపిడీలు, నిరుద్యోగం, నిరంకుశత్వం ఇంకా అనేక సమస్యలు దేశాన్నిపట్టి పీడిస్తున్నాయి. ప్రజలన్నింటిని మౌనంగా భరిస్తున్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

-పి.మోహన్‌రావు, హైదరాబాద్

# అదానీ కేసులో జగన్‌ను అమెరికా విచారించగలదా?

శ్రీనివాస్ గుండోజు

అదానీ సోలార్ పవర్ ప్రాజెక్ట్‌కు సంబంధించిఅమెరికాలో పెట్టుబడుల సేకరణ విషయంలో గౌతమ్ అదానితో పాటు ఆయన అన్న కుమారుడు సాగర్ అదానీ కలిసి ప్రలోభాలకు గురిచేశారని, భారీగా ముడుపులు ఇచ్చి పెట్టుబడులు రాబట్టుకున్నారని అమెరికా న్యూయార్క్ కోర్టుపబ్లిక్ ప్రాసిక్యూటర్ అభియోగంలో పేర్కొన్నారు. అయితే ఇందులో ఏపి మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రస్తావన ఎందుకు వచ్చింది.? జగన్‌కు అమెరికాలో అదాని లంచం ఇష్యూకు సంబంధం ఏంటి?అనేది ప్రస్తుతం సామాన్యుల్లో నలుగుతున్న ప్రశ్న. అదాని సోలార్ పవర్ ప్రాజెక్టు కంపెనీలో అమెరికాలో లంచాలు ఇచ్చి పెట్టుబడులు రాబట్టినట్టు అమెరికా న్యూయార్క్ ప్రాసిక్యూటర్ అభియోగం చేశారు. అయితే ఇందులో జగన్ పేరు నేరుగా ఎక్కడాప్రస్తావించలేదు. ఏపీకి సంబంధించిన ఫారెన్ అఫీషియల్‌కు కూడా అదాని తన సోలార్ పవర్ పెట్టుబడుల కోసం 1750 కోట్ల రూపాయలు లంచంగా ఇచ్చారని అభియోగంలో పేర్కొన్నారు. తప్పుడు మోటివ్‌తో మోసపూరితంగా పెట్టుబడులు సేకరించినందుకు గౌతం అదాని, సాగర్ అదానీలపై క్రిమినల్ అభియోగాలు మోపింది. ఈ క్రమంలో గత మార్చి నెలలో సాగర్ అదాని ఫోన్ సీజ్ చేసి డాటా ఎక్స్ట్రాక్ట్ కూడా చేసింది. అయితే కేసులో జగన్ పేరు నేరుగా ప్రస్తావించకపోయినప్పటికీ ఏపీకి చెందిన ఫారెన్ అఫీషియల్‌గా పేర్కొంది. అలాగే అమెరికాకు చెందిన సెక్యూరిటీఅండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ ఫిర్యాదులో మాత్రం అప్పటి ఏపీసీఎం ప్రస్తావన ఉన్నట్టు సమాచారం. అంతేకాదు 201924 మధ్యకాలంలో సీఎంగా ఉన్న వ్యక్తి అంటూ స్పష్టంగా పేర్కొందట. ఈ క్రమంలో సెక్యూరిటీ అండ్ఎక్స్ఛేంజ్ కమిషన్ ఫిర్యాదు కొన్ని గొలుసుకట్టు సంఘటనలను ఫిర్యాదులో పేర్కొంది. దీని ప్రకారం2021 ఆగస్టు 7న అదాని మొదటిసారి అప్పటి ఏపీ సీఎం జగన్‌తో భేటీ అయ్యారు. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిఫారసుల మేరకు ఒప్పందం చేసుకున్నారు. నజరాణాలను ఆశ చూపి ఏపీతో పవర్ఒప్పందం కుదుర్చుకున్నట్టు ఫిర్యాదులో పేర్కొంది. 2021 ఆగస్టు 8న గంగవరం పోర్టులో 10.4వాటాను అదాని పోర్ట్స్ అండ్‌స్పెషల్ ఎకనామిక్స్ జోన్ లిమిటెడ్‌కు 640కోట్ల రూపాయలకు అప్పటి ఏపిప్రభుత్వం అమ్మినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక 2021 సెప్టెంబర్ 12న అదానీ, జగన్ మరోసారి భేటీ అయినట్టు అభియోగ పత్రంలో పేర్కొన్నారు. 2021 సెప్టెంబర్ 17న సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అదానీ సోలార్ పవర్ ప్రాజెక్టును సిఫారసుచేస్తూ ఏపీప్రభుత్వానికి లెటర్‌వచ్చింది. సెకి సిఫారసుల ఆధారంగానే ఏపి ప్రభుత్వం యూనిట్ ధర 2.49 రూపాయల చొప్పున 25సంవత్సరాలకు గాను రాజస్థాన్లోని అదానీ సోలార్ పవర్ ప్రాజెక్టుతో ఒప్పందం కుదుర్చుకుంది. దీనికోసం యుద్ధ ప్రాతిపదికన మరుసటి రోజే మంత్రివర్గ తీర్మానం చేసింది ఎపి ప్రభుత్వం. ఈ విషయాన్ని కూడా అమెరికన్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో న్యూయార్క్ కోర్టు ప్రాసిక్యూటర్ మొత్తం 8 మందిపై అభియోగాలు మోపారు. అయితే న్యూయార్క్ కోర్టు ప్రాసిక్యూటర్ మోపిన అభియోగాలలో కేవలం ఎపి పేరు మాత్రమే లేదు. ఏపీతోపాటు ఒడిస్సా, తమిళనాడు, ఛత్తీస్‌గడ్, జమ్మూ అండ్ కాశ్మీర్ ప్రధాన వాటాదారులుగా ఉన్నట్టు అభియోగంలో పేర్కొన్నారు. ఇప్పుడు ఈ కేసులో జగన్‌ను అమెరికా న్యూయార్క్ కోర్టు విచారిస్తుందా? అమెరికాతో నేరుగా క్రిమినల్ చర్యలకు లింకు లేకుండా ఉండే భారతదేశంలోని ఒక సీఎంను కానీ ఒక సామాన్యుడిని కానీ విచారించే అధికారం న్యూయార్క్ కోర్టుకు ఉంటుందా? అనే విషయాలను ఇప్పుడు పరిశీలిద్దాం. ఏదేని ఒక దేశంతో టెర్రరిస్ట్, క్రిమినల్, మనీ లాండరింగ్ మరే ఇతర నేరంలోనైనా నేరుగా సంబంధాలు ఉంటే ఆ దేశం సంబంధిత క్రిమినల్‌ను అప్పగించాలని.. క్రిమినల్ ఉన్న దేశానికి నోటీసులు పంపి రప్పించుకొని విచారణ చేపట్టాల్సి ఉంటుంది. ఈ కేసులో గౌతమ్అదాని, ఆయన అన్న కొడుకు సాగర్ ఆదాని మాత్రమే అమెరికాలో పెట్టుబడుల విషయంలో మోసపూరితంగా పెట్టుబడులు సేకరించినట్టు నేరుగా క్రిమినల్ అభియోగాలుమోపబడ్డాయి. మోసపూరిత పెట్టుబడుల విషయాన్ని వివరిస్తూ మాత్రమే ఏపీ సీఎంతో పాటు మిగతా రాష్ట్రాల పెట్టుబడులను అభియోగంలో పేర్కొన్నారు అనేది ఇక్కడ ప్రధానంగా గమనించాల్సిన విషయం. వివరించిన సంఘటనలకు సంబంధించిన వారందరినీ అమెరికా విచారించాల్సిన అవసరం ఉండదు. నేరుగా క్రైమ్‌తో సంబంధం ఉండి, ఆ క్రైమ్ అమెరికాకు నష్టం చేసే విధంగా ఉన్నప్పుడు మాత్రమే. అమెరికా ఆ వ్యక్తులను విచారించగలదు. ఇక్కడ జగన్ లంచం తీసుకున్నాడు అని వచ్చిన అభియోగాలు కూడా ప్రధానితోజగన్కు ఉన్న సంబంధం మాత్రమే తెలుపుతుంది తప్ప.. అమెరికాతో నేరుగా జగన్ క్రిమినల్ చర్యలు ఉన్నట్టుగా కాదు అని భావించాల్సి ఉంటుంది. అమెరికాతో నేరుగా మోసపూరిత చర్య అభియోగం ఉన్నది కేవలం గౌతం అదాని, సాగర్ ఆదానీలకు మాత్రమే. అమెరికా విచారించాల్సింది కూడా నేరుగా వారి దేశానికి నష్టం చేసిన వారిని మాత్రమే అనేది సుస్పష్టం. ఒకవేళ జగన్‌పై అమెరికాలో వివరించిన విధంగా అభియోగాలు ఉంటే అది భారతదేశం అంతర్గత సమస్యగా మాత్రమే పరిగణించాల్సి ఉంటుంది. ఆ విషయంలో దేశ ప్రధాని విచారణకు ఆదేశించవచ్చు. లేదా ప్రస్తుత ఏపీ ప్రభుత్వం కూడా ఈ విషయంలో విచారణకు ఆదేశించనూ వచ్చు. ఇది జగన్‌కు, అమెరికా న్యూయార్క్ కోర్టు విచారణకు సంబంధించిన లీగల్ పరిమితులు. సర్వసాధారణంగా ముఖ్యమంత్రులకు ఆయా కార్పొరేట్ శక్తులు ఇచ్చే నజరానాలలో భాగమే అని భావించక తప్పదు. దొరికిన వాడే దొంగ.. దొరకనివాడు సత్యహరిశ్చంద్రుడు అన్నట్టుగా మన దేశంలో పరిస్థితి తయారైంది. ●

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అంతరిక్ష ప్రయోగాలలో సరికొత్త చరిత్ర



శాస్త్రవేత్తలను అభినందిస్తున్న ఇస్రో చైర్మన్ సోమనాథ్

## పిఎస్ఎల్వి-సి59తో పాటు ప్రోబా-3 ఉపగ్రహాలు కూడా ఎంతో విభిన్నం

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 5 ప్రభాతవార్త :** అంతరిక్ష ప్రయోగాల్లో గురువారం ఇస్రో సరికొత్త చరిత్ర సృష్టించింది. విభిన్న ప్రయోగాలతో ఇప్పటికే స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షానికి చేర్చి ప్రపంచ దేశాలతో పోటీపడిన ఇస్రో పిఎస్ఎల్వి-సి59 ద్వారా మరో చరిత్రకు శ్రీకారం చుట్టింది. భూమికిఏకంగా 60వేల కిలోమీటర్లకు పైగా దూరంలో ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టడం ఇది తొలిసారి. ఇందుకు సంబంధించి ఎప్పటికప్పుడు ఆన్‌బోర్డు సాఫ్ట్‌వేర్‌లను మార్పులు చేస్తూ ఇస్రో శాస్త్రవేత్తలు ముఖ్యంగా పిఎస్ఎల్వి రాకెట్లు రూపొందిస్తున్నారు. తక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను ప్రయోగించేటప్పుడు స్ట్రాపాన్లు లేకుండా పిఎస్ఎల్విలు తయారు చేస్తారు. కొంత తేలికైన ఉపగ్రహాలను ప్రయోగించే సమయంలో నాలుగు స్ట్రాపాన్ బూస్టర్లతో రాకెట్ తయారు చేస్తారు. 500 కిలోల బరువు కలిగిన ఉపగ్రహాలను ప్రవేశపెట్టేటప్పుడు ఆరు స్ట్రాపాన్ బూస్టర్లతో శక్తివంతమైన పిఎస్ఎల్విలు తయారు చేస్తారు. అనంతరం రాకెట్ నుంచి అంతరిక్షంలో వేర్వేరు కక్ష్యలలోకి ఉపగ్రహాలను ప్రవేశపెట్టడం కూడా ఇస్రోకి సాధ్యమవుతుంది. నాలుగో దశను మళ్లీ భూకేంద్రాల నుంచి నియంత్రించి దానిని ఒక ప్రయోగశాలగా కూడా చేసుకుంటున్నారు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన ప్రైవేటు సంస్థ ఎలాన్ మస్క్ రాకెట్లు సైతం ఒకే కక్ష్యలోకి చేర్చిన సందర్భాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే మన ఇస్రో రూపొందించే రాకెట్లు విభిన్నమైన సాఫ్ట్‌వేర్లు కలిగి సరికొత్త పరిశోధనలకు దారులు చూపిస్తున్నాయి. ఇదిలా వుంటే పిఎస్ఎల్వి-సి59 అంతరిక్షంలో ప్రవేశపెట్టిన ప్రోబా3 ఉపగ్రహాల శ్రేణి సైతం ఎంతో విభిన్నమైనది. ఈ ఉపగ్రహాలు సూర్యుడిపై పరిశోధనలు మాత్రమే కాకుండా మానవాళిని రక్షించగలిగే శక్తి కలిగి ఉన్నట్లు శాస్త్రవేత్తలు అంటున్నారు.

సూర్యుని చుట్టూ భూమి తిరిగేటప్పుడు ఒక్కోసారి సౌరతుపాను ప్రమాదం ఏర్పడుతుంటుంది. అటువంటి సమయాన సౌర తుపానులను కొంత ముందే పసిగట్టి భూకేంద్రాలకు సమాచారం అందించే సామర్థ్యం ప్రోబా3 లోని శక్తివంతమైన ఉపకరణాలకు ఉంది. అంటే అయస్కాంత తుపానులు వచ్చేటప్పుడు ముందుగా పసిగట్టిగలిగిన సామర్థ్యం వీటికి ఉంది. దీనివలన ప్రపంచంలోని శాస్త్రవేత్తల సూచనలతో కొన్ని ఎలక్ట్రానిక్ వ్యవస్థలను నిలిపివేసి అయస్కాంత తుపాను ఆగిన తర్వాత మళ్లీ సరిచేసుకునే అవకాశం దొరుకుతుందని అంటున్నారు.




## 11 మందితో హేమంత్‌సోరెన్ కేబినెట్

### మంత్రులుగా రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** రాష్ట్రముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంచేసిన ఆరురోజులకు జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ తన మంత్రివర్గ విస్తరణచేపట్టారు. మొత్తం 11మంది మంత్రులుగా గురువారం ప్రమాణస్వీకారంచేసారు. కొత్తగా తీసుకున్నవారిలో నలుగురు కాంగ్రెస్; ఆరుగురు జెఎంఎం ఒకరు ఆర్జెడి నుంచి ఉన్నారు. జెఎంఎం కాంగ్రెస్ పార్టీలు పాత మంత్రివర్గంలో తమ సభ్యులు 50శాతం మందిని ఉపసంహరించారు. కొత్తముఖాలకు ఛాన్స్ ఇచ్చారు.

కొత్త మంత్రివర్గంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాధాకృష్ణకిశోర్‌కూడా ఉన్నారు. గవర్నర్ సంతోష్ గాంగ్వార్ రాజ్ భవన్‌లో వీరందరిచేత ప్రమాణంచేయించారు. కాంగ్రెస్ కోటా కింద ప్రమాణాలుచేసినవారిలో దీపికా పాండేసింగ్, శిల్పినేహా టిర్కీ, డాక్టర్ ఇర్ఫాన్ అన్సారిలు ఉన్నారు.

జార్ఖండ్ ముక్తి మోర్చానుంచి ప్రమాణం చేసిన వారిలో దీపికా బిరువా, చామ్రా లిండా, రామ్‌దాస్ సోరెన్; హఫిజుల్ హసన్, యోగేంద్ర ప్రసాద్; సుదివ్యకుమార్‌సోనులు ఉంటే సంజయ్ యాదవ్ ఆర్జెడి తరపున సోరెన్ మంత్రివర్గంలో ఉన్నారు. 11 మందిని మంత్రివర్గంలోకి తీసుకోవడంతో ఇక జార్ఖండ్‌లో కేబినెట్ ఏర్పాటు పూర్తిచేసినట్ల యింది. కొత్త ప్రభుత్వంలో నలుగురు ఎమ్మెల్యేలు సంతాల్‌పరగణ ప్రాతంనుంచి మంత్రు లుగా ఉన్నారు. జెఎంఎం, కాంగ్రెస్ పార్టీలు ఈప్రాంతానికి చెందినవారికే మంత్రి పదవులకు సూచించాయి.



# వయనాడ్‌ను ఆదుకోండి

### హోంమంత్రి అమిత్‌షాను కలిసిన ప్రియాంక

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ప్రకృతి భీభత్సంలో తీవ్రంగా నష్టపోయిన వయనాడ్ ప్రజలను ఆదుకోవాలని ఎంపి ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో ఎంపిలు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు వినతిపత్రం అందించారు. కుండపోత వర్షాలతో ఈ ఏడాది జులై 30న వయనాడులో మట్టిపెళ్లలు విరిగిపడి సుమారు 400 మందికి పైగా మృతిచెందిన విషయం తెలిసిందే. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వయనాడును సందర్శించి బాధితులతోమాట్లాడారని ఆయన నుంచి సహాయం అందుతుందని స్థానికులు ఆశించినా ఇంతవరకూ ఏమీ అందలేదని ప్రియాంక మీడియాకు తెలిపారు. వయానడు వరదలకు పాఠశాలలు, ఇళ్లు, వ్యాపారాలు అన్నీ కొట్టుకుపోయాయని బాధితులకు కేంద్రం కాకమరెవరు సాయం చేస్తారని ఆమెప్రశ్నించారు. రాజకీయాలు పక్కనపెట్టి వయనాడు వరద బాధితులకు సహాయం చేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను అభ్యర్థించినట్లు తెలిపారు. వివరాలు రప్పించి 24 గంటల్లోనే ఏవిషయం తెలియజేస్తానని అమిత్‌షా చెప్పారని ప్రియాంక విలేకరులకు తెలిపారు.

# గాజాపై తీర్మానంలో ఉగ్రవాదం, హమాస్ అంశాలుండాలి

### విదేశాంగ మంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** గాజా సమస్యకు ద్విదేశ పరిష్కారానికి భారత్ మద్దతు ఇస్తుందని విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. ఆయన పార్లమెంట్‌లో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. గాజాపై చేసే ఏ తీర్మానంలో అయినా ఉగ్రవాదం, హమాస్ బందీల అంశం ప్రస్తావించకపోతే అది వాస్తవిక పరిస్థితిని ప్రతిబింబించదు, సమతౌల్యంగా ఉండదని చెప్పారు. భారత్ స్వయంగా ఉగ్రవాద బాధిత దేశం. అలాంటిది మనమే ఉగ్రవాదాన్ని విస్మరించడం, తక్కువగా చూపడం వంటివి మన ప్రయోజనాలకు విరుద్ధం. ఎటువంటి తీర్మానాన్ని అయినా అందులో వాడిన పదాలతో సహా పరిపక్వతతో భారత్ చూస్తుంది. ఉగ్రవాదాన్ని, ప్రజలను బంధించడాన్ని న్యూఢిల్లీ ఖండిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఏ దేశానికి సాధారణ పౌరుల ప్రాణాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలి. మానవీయ చట్టాలకు, కాల్పుల విరమణకు, హింస ముగింపునకు భారత్ మద్దతు ఇస్తుంది అని విదేశాంగ మంత్రి పేర్కొన్నారు.

ఇక ఇజ్రాయెల్‌లో రక్షణ సహకారంపై ఆయన మాట్లాడుతూ దీనికి సంబంధించిన నిర్ణయాలు జాతీయ భద్రతా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తీసుకొంటామన్నారు. జాతీయ భద్రతా ప్రయోజనాల విషయంలో ఇజ్రాయెల్‌తో బలమైన బంధం ఉంది. మన భద్రత ప్రమాదంలో పడిన సందర్భాల్లో అండగా నిలిచిన దేశం అది. మనం జాతీయ భద్రతా ప్రయోజనాలను బట్టి ఓ నిర్ణయం తీసుకొంటాం అని పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌లో యూఎన్ఆర్ఎడబ్ల్యు సంస్థను బ్యాన్ చేయడంపై భారత్ వైఖరిని టిఎంసి నేత సాకేత్ గోపాల్ ప్రశ్నించారు. ఆ సమయంలో వెస్ట్‌బ్యాంక్‌లో అక్రమ సెటిల్మెంట్లపైనా విదేశాంగ మంత్రి స్పందించాలని కోరారు. దీనికి జైశంకర్ సమాధానమిస్తూ యూఎన్ఆర్ఎడబ్ల్యూకు మద్దతు ఇవ్వడంతోపాటు సహకరించాలని భారత్ నిర్ణయించింది. దీనికే కట్టుబడి ఉంటాము.

తాజాగా ఆ సంస్థకు సాయం కూడా పంపించాము అని పేర్కొన్నారు. ఆ సంస్థకు ఏటా అయిదు మిలియన్ డాలర్ల సాయం పంపిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. పాలస్తీనా ప్రజలకు అవసరమైన సాయం భారత్ నుంచి అందుతోందన్నారు. 70 మెట్రిక్ టన్నుల సహాయ సామగ్రి, 16.5 మెట్రిక్ టన్నుల ఔషధాలను పంపించినట్లు చెప్పారు.

# ప్రత్యక్ష రాజకీయాలనుంచి ఢిల్లీ స్పీకర్ నిష్క్రమణ

### ఆప్ జాతీయ కన్వీనర్‌కు లేఖరాసిన రామ్‌నివాస్ గోయల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ షహద్ర ఎమ్మెల్యే రామ్‌నివాస్ గోయల్ గురువారం తాను రాజకీయాలనుంచి రిటైర్ అవుతున్నట్లుప్రకటించారు. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్‌కు ఆయన ఈమేరకు లేఖరాసారు. 76 ఏళ్ల గోయల్ స్పీకర్‌గా ఢిల్లీ అసెంబ్లీలో కొనసాగారు. పార్టీకి సేవలందిస్తానని, ఎన్నికల రాజకీయాలనుంచి మాత్రం నిష్క్రమించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న క్రమంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రామ్‌నివాస్‌గోయల్ నిష్క్రమణం తీవ్ర చర్చకు దారితీసింది. గడచిన పదేళ్లుగా తాను పార్టీకి ప్రభుత్వంలోను సేవలందించానని, ఎమ్మెల్యే స్పీకర్‌గా తన శక్తివంచలేకుండా కృషిచేసానని అన్నారు. మీరంతాకూడా తనకు ఎంతో గౌరవం ఇచ్చారని సేవలందించే అవకాశం కల్పించారని అన్నారు. పార్టీ ఎమ్మెల్యేలుకూడా తనను ఎంతో గౌరవించారని, ఇందుకు సర్వదా కృతజ్ఞుడనని అన్నారు. ప్రస్తుతం వయోభారం రీత్యా తాను ఎన్నికల రాజకీయాలనుంచి తప్పుకోవాలనుకుంటున్నానని, అయితే ఆప్ లోనే కొనసాగుతా నని, పార్టీకి సేవలంది స్తానని చెప్పారు. పార్టీ పరంగా ఎలాంటి బాధ్యతలు అప్ప గించినా సేవలంది స్తానన్నారు. రామ్‌నివాస్ నిష్క్రమణం మాకు ఎంతో ఉద్విఘ్న క్షణాలని ఆయన మార్గదర్శనం తమను సవ్యదిశగా నడిపించిందని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. ఆయనఆరోగ్యం, వయోభారం వల్లనే ప్రత్యక్షరాజకీయాలనుంచి తప్పుకోవాలని భావించారని ఆయన నిర్ణయాన్ని గౌరవిస్తామని కేజ్రీవాల్ అన్నారు. 2025 తొలినాళ్లలోనే ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతాయి. 70 స్థానాల్లో 62 స్థానాలను ఆప్ గెలుచుకుని ఏకైక అతిపెద్దపార్టీగా అవతరించి ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

# సామాజిక విభజనకు పాల్పడే వ్యక్తులతో ప్రమాదం

### యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ అల్లర్ల అంశం రాజకీయ దుమారం రేపుతున్న వేళ ఆ రాష్ట్ర సిఎం యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో అయోధ్య, ఇటీవల సంభల్, బంగ్లాదేశ్‌లో చోటు చేసుకున్న పరిణామాలను ఉటంకిస్తూ ప్రజల మధ్య చిచ్చుపెట్టి, సామాజిక విభజనకు పాల్పడే వ్యక్తులు అన్ని చోట్ల ఉన్నారని, వాళ్లతో చాలా ప్రమాదమని అన్నారు. అయోధ్యలో నిర్వహించిన రామాయణ్ మేళాలో ఆయన మాట్లాడుతూ సమాజాన్ని ఏకతాటిమీదకు తీసుకొచ్చిన వ్యక్తి రాముడని కొనియాడారు. సమాజాన్ని విభజించే కుట్రలను మనం గతంలోనే తిప్పి కొట్టి ఉంటే, ఈ దేశం వలస రాజ్యమై ఉండేది కాదు. మన మధ్య విభేదాలు సృష్టించిన వారు విజయం సాధించారు. కులం పేరుతో ప్రజల మధ్య విభజనలు సృష్టించి ఐక్యతను నీరుగారుస్తున్న వ్యక్తులు ఇప్పటికీ సమాజంలో ఉన్నారు అంటూ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష పార్టీలపై ఆదిత్యనాథ్ విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో చోటు చేసుకున్న పరిస్థితులను యోగి ప్రస్తావించారు. అక్కడి మైనారిటీలైన హిందువులపై జరుగుతున్న దాడులను ఖండించారు. హిందూ సాధువు చిన్మయ్ కృష్ణదాస్‌పై దేశద్రోహ నేరారోపణలు మోపి అరెస్టుచేయడాన్ని తప్పుబట్టారు. అక్కడి మైనారిటీలకు తగిన రక్షణ కల్పించాల్సిన అవసరముందన్నారు. సంబల్‌లో అల్లర్ల వెనుక బిజెపి ప్రమేయం ఉందంటూ ప్రతిపక్ష సమాజ్‌వాది పార్టీ నేత అఖిలేశ్ యాదవ్ ఆరోపణలపైనా ఆదిత్యనాథ్ స్పందించారు. సమాజ్‌వాది పార్టీ నేతలు సోషలిస్ట్ సిద్ధాంత కర్త రామ్ మనోహర్ లోహియా గురించి మాట్లాడతారని, కానీ ఆయన భావజాలాన్ని మాత్రం అనుసరించరని విమర్శించారు. రాజకీయ నాయకులకు లోహియా ఓ దిక్సూచి లాంటివారు. నిజమైన సోషలిస్టు. తన వారసులపైనా, సంపదపైనా ఏ మాత్రం వ్యామోహం లేని వ్యక్తి. కానీ ఇప్పటి సోషలిస్టులు రాజవంశీయులు. గూండాలు, నేరస్తుల మద్దతు లేకుండా వారు ముందుకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేరు. అవి లేకపోతే నీటి నుంచి తీసిన చేపపిల్లలా గిలగిలా కొట్టుకుంటారు అని ఎద్దేవా చేశారు.

# సిద్ధిఖీ కంటే ముందే సల్మాన్ హత్యకు ప్లాన్

### దర్యాప్తు బృందానికి వెల్లడించిన షూటర్

**ముంబయి:** ఎన్సీపి నేత బాబా సిద్ధిఖీ కంటే ముందే బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్‌ను హత్య చేయాలని షూటర్లు ప్లాన్ చేశారట. కానీ అది సాధ్యం కాకపోవడంతో బాబా సిద్ధిఖీని హత్య చేసినట్లు దర్యాప్తు బృందాలు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించి నిందితుల ఇంటరాగేషన్‌లో ఈ విషయాలు బయటపడినట్లు తెలుస్తోంది. తమ హిట్‌లిస్ట్‌లో సల్మాన్ ఖాన్ టాప్‌లో ఉన్నట్లుషూటర్ దర్యాప్తు బృందానికి వెల్లడించాడు.

తొలుత ఆయన్నే హత్య చేయాలని తమకు ఆదేశాలున్నాయని చెప్పాడు. ఈ క్రమంలో నిందితులు ఆయన ఇంటి వద్ద రెక్కీ కూడా నిర్వహించారు. కానీ ఆయన భద్రతా వలయంను దుర్భేద్యంగా ఉండటంతో తాము బాబా సిద్ధిఖీని టార్గెట్ చేసినట్లు తెలిపాడు. దీనికి సంబంధించిన వాంగ్మూలాలు, డిసిటల్ ఆధారాలను కూడా అధికారులు సేకరించారు. లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్ ఇప్పటికే సల్మాన్‌ఖాన్‌ను హత్య చేస్తామని బెదిరించడంతో ఆయనకు వై ప్లస్ కేటగిరి భద్రతను కల్పించారు. ప్రస్తుతం రెండు ఎస్కార్ట్ వాహనాలతో సహా దాదాపు 60 మంది సిబ్బంది ఆయన రక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

అక్టోబర్ 12న ముంబయిలోని బాంద్రా వద్ద జీషాన్ సిద్ధిఖీ కార్యాలయ సమయంలో బాబా సిద్ధిఖీని షూటర్లు కాల్చి చంపిన విషయం తెలిసిందే. వాస్తవానికి ఆ సమయంలో జీషాన్ అక్కడ లేకపోవడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. హంతకుల హిట్‌లిస్ట్‌లో అతడు కూడా ఉన్నాడు. మహారాష్ట్ర వ్యవస్థీకృత నేర నియంత్రణ చట్టం కింద అన్మోల్ బిష్ణోయ్ పేరును అధికారులు చేర్చారు. ప్రస్తుతం అతడు అమెరికాలోని జైల్లో ఉన్నట్లు సమాచారం. ఇతడే ముగ్గురు షూటర్లకు బ్రెయిన్ వాష్ చేసి బాబా సిద్ధిఖీ హత్యకు ప్రేరేపించినట్లు తెలుస్తోంది.

# బంగ్లా జైళ్ల నుంచి 700 మంది పరార్

**ఢాకా, డిసెంబరు 5:** బంగ్లాదేశ్ విద్యార్థి ఉద్యమం సమయంలో జైళ్లను బద్దలు కొట్టడంతో పెద్ద సంఖ్యలో కరుడుగట్టిన ఉగ్రవాదులు, ఉరిశిక్ష పడిన హంతకులు పరారయ్యారు. వారిలో 700 మంది ఆచూకీ ఇప్పటికీ తెలియలేదు. ఈ విషయాన్ని ఆ దేశ అధికారులే బుధవారం వెల్లడించారు. నాటి ప్రధాని షేక్ హసీనాపై తిరుగుబాటు సందర్భంగా జరిగిన ఆందోళనల్లో దేశవ్యాప్తంగా 2,200 మంది ఖైదీలు తప్పించుకొన్నారు. ఈ విషయాన్ని జైళ్ల శాఖ చీఫ్ సయీద్ మహమ్మద్ మోతెర్ హొస్సైన్ ధ్రువీకరించారు. వీరిలో దాదాపు 1500 మందిని భద్రతా దళాలు తిరిగి అదుపులోకి తీసుకొన్నాయని పేర్కొన్నారు. పరారీలో ఉన్న 700 మంది ఖైదీల్లో 70 మంది వరకు కరుడుగట్టిన ఉగ్రవాదులు, ఉరిశిక్ష పడిన ఖైదీలు ఉన్నట్లు వెల్లడించారు. జులై 19న అల్లర్ల సందర్భంగా ఢాకా నగరానికి తూర్పున ఉన్న నార్సింగిలోని జైలుపై వందల మంది దాడిచేసి నిప్పుపెట్టారు. అనంతరం పెద్దసంఖ్యలో ఖైదీలను విడిపించారు. ఆ తర్వాత వారాల్లో మరో నాలుగు జైళ్లపైకూడా దాడులుజరిగాయి. వీటిల్లో కరదుగట్టిన నేరస్థులను ఉంచే కషిమ్‌పుర్ జైలు కూడా ఉంది. పోలీసు శాఖ ప్రతినిధి ఇమామ్ హొస్సైన్ సాగర్ మాట్లాడుతూ పరారీలో ఉన్న ఖైదీల కోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే వీరి సమాచారం దేశంలోని అన్ని పోలీసు స్టేషన్లకు పంపామన్నారు.

# నాసా చీఫ్‌గా ప్రైవేట్ వ్యోమగామి జేర్డ్ ఐజాక్‌మెన్

### మస్క్‌కు బిజినెస్ ఫ్రెండ్.. ట్రంప్ మరో కీలక ఎంపిక



**వాషింగ్టన్, డిసెంబరు 5:** అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమవుతున్న రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్ తన పాలకవర్గంలో నియామకాల జోరు కొనసాగిస్తున్నారు. తాజాగా అగ్రరాజ్య అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా తదుపరి చీఫ్‌గా బిలియనీర్, ప్రైవేట్ వ్యోమగామి జేర్డ్ ఐజాక్‌మెన్‌ను నామినేట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈయన స్పేస్ఎక్స్ అధినేత ఎలాన్‌మస్క్ వ్యాపార సహచరుడు కావడంతో ఈ ఎంపిక చర్చనీయాంశంగా మారింది. 'వ్యాపారవేత్త, దాత, పైలట్, వ్యోమగామి అయిన జేర్డ్ ఐజాక్‌మెన్‌ను నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేటర్‌గా నామినేట్ చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఆయన నాయకత్వంలో నాసా మిషన్ మరింత పురోగతి సాధిస్తుంది. స్పేస్‌సైన్స్, టెక్నాలజీలో సరికొత్త లక్ష్యాలను చేరుకుంటుందని విశ్వసిస్తున్నా' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో రాసుకొచ్చారు.

**ఎవరు ఈ జేర్డ్ ఐజాక్‌మెన్?**

'షిఫ్ట్ 4 పేమెంట్స్' కంపెనీ సిఇఒగా ఉన్న 41 యేళ్ల ఐజాక్‌మెన్.. తన 16వ యేటలోనే ఈ కంపెనీని ప్రారంభించారు. ప్రభుత్వం, రాజకీయాలతో పెద్దగా పరిచయాలు లేని ఆయనకు రెండుసార్లు అంతరిక్షంలోకి వెళ్లిన అనుభవం ఉంది. అంతరిక్షంలో స్పేస్‌వాక్ చేసిన తొలి ప్రైవేట్ వ్యోమగామిగా గుర్తింపు సాధించారు. ఈ యేడాది సెప్టెంబరులో స్పేస్ఎక్స్ సంస్థ 'పొలారిస్ ప్రాజెక్టు కింద ఫాల్కన్-9 రాకెట్‌లో నలుగురు వ్యోమగాములను నింగిలోకి పంపిన సరికొత్త చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. వారిలో ఒకరైన ఐజాక్‌మెన్ క్యాప్సుల్ నుంచి బయటకు వచ్చి స్పేస్‌వాక్ చేశారు. ప్రొఫెషనల్ వ్యోమగాములు కాకుండా.. అంతరిక్షంలో స్పేస్‌వాక్ నిర్వహించిన తొలి వ్యక్తిగా ఆయన చరిత్ర సృష్టించారు.

ఇక, స్పేస్ఎక్స్ కార్యకలా పాల్లోనూ ఐజాక్‌మెన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. 2021లో ఈ కంపెనీ చేపట్టిన ఇన్స్పిరేషన్ 4 ఆర్బిటల్ మిషన్‌కు ఈయన సొంతంగా 200 మిలియన్ డాలర్లు ఇచ్చినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టుకు కమాండర్‌గానూ వ్యవహరించి తొలిసారి అంతరిక్షంలోకి వెళ్లొచ్చారు.

# హత్యాయత్నంతో బాదల్‌కు జడ్‌ప్లస్ భద్రత

**చండీఘర్, డిసెంబరు 5:** తనపై హత్యాయత్నం జరిగిన తర్వాత మరుసటిరోజు కూడా శిరోమణి అకాలిదళ్ నాయకుడు టంఖా విధులు నిర్వహించారు. అలాగే స్వర్ణదేవాలయం బయట సేవాదార్ విధులు కూడా నిర్వహించారు. ఈసారి కేంద్ర బలగాలు భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాట్లుచేసాయి. తక్త్ కేశ్ఘర్‌సాహిబ్‌వద్ద సేవాదార్ విధుల సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటుచేసారు. పంజాబ్‌లోని రూప్‌నగర్ జిల్లాలోని మందిరవద్ద ఈ సేవాదార్ విధులు నిర్వహించారు. సుఖ్‌బీర్‌సింగ్ బాదల్‌కు ఇప్పటికే జడ్‌ప్లస్ కేటగిరీ భద్రత ఉంది. గురువారం ఆనంద్‌పూర్ సాహిబ్ మందిరం వద్దకు వచ్చారు. చుట్టూగట్టిభద్రతా వలయం, రాష్ట్రపోలీసులు, పారామిలిటరీ సిబ్బంది ఆయనకు రక్షణగా వచ్చారు. బల్లెం చేతపట్టి గురుద్వారా ప్రవేశ ద్వారం వద్దసేవాదార్ యూనిఫాం ధరించి బాదల్ సేవాదార్ విధులు నిర్వహించారు. ఆయన భార్య హర్‌సిమ్రత్‌కౌర్‌తోకలిసి కీర్తనలు విన్నారు. కుమారుడు అనంత్‌వీర్‌సింగ్ బాదల్ మొత్తం కుటుంబం గురుద్వారాలో వంటపాత్రలు శుభ్రంచేసారు. హత్యాయత్నం జరగడంతో రాష్ట్రపోలీసులు గట్టిబందోబస్తు ఏర్పాటుచేసారు. ఎస్ఎస్‌పి రూప్‌నగర్ గుల్నీత్‌సింగ్ ఖురానా మాట్లాడుతూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసామన్నారు. సాదాసీదా దుస్తులో ఉన్న పోలీసులను కూడా నియమించామని, మొత్తం వీరంతా అక్కడిపరిస్థితిని గమనిస్తారన్నారు. బాదల్‌తోపాటు అకాలిదళ్ నాయకులు, కార్యకర్తలు కూడా గురుద్వారాకు వచ్చారు. మతపరమైన శిక్ష అనుభవిస్తున్న బాదల్ స్వర్ణదేవాలయంతోపాటు అనేక సిక్కు గురుద్వారాల్లో కూడా ఆయన సేవాదార్‌విధులు నిర్వహించారు. సుఖ్‌బీర్‌సింగ్‌కు ఇచ్చిన జడ్‌ప్లస్ కేటగిరీలో 36 మంది ఉంటారు. వారిలో పదిమందికిపైగా సిఆర్‌పిఎఫ్ కమాండోలు ఉంటారు.

# వాయునాణ్యత మెరుగుపడటంతో ఆంక్షల సడలింపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** వాయుకాలుష్యకోరల్లో చిక్కుకున్న దేశ రాజధాని ఢిల్లీలోప్రజలు నిత్యం తీవ్ర సమస్యలు ఎదురొనకంటున్నారు. కాలుష్య నియంత్రణకు గ్రేడెడ్‌రెస్పాన్స్ యాక్షన్‌ప్లాన్-4 నిబంధనలు విధించడం కాస్త సత్ఫలితాలు ఇచ్చాయి. దీనితో గ్రాప్ యాక్షన్‌ప్లాన్ నిబంధనలు కొంతమేర సడలించింది. ఢిల్లీ ఎన్సీఆర్‌పరిధిలో వాయుకాలుష్యాన్ని అరికట్టేందుకు తీసుకున్నచర్యలపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. గతనెల రోజులుగా కాలుష్యం కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగామారింది. తాజాగా గాలి నాణ్యత సూచీలో మెరుగుదల కనిపించింది. దీనితో గ్రాప్-4 ఆంక్షల సడలింపునకు న్యాయస్థానం అనుమతినిచ్చింది. పంజాబ్, హర్యానాల్లో వరికంకులు కాల్చడం వల్లనే కాలుష్యంపెరిగిందని అధికారులు చెపుతున్నారు.

# భారత్‌లో పెట్టుబడులు, ఉత్పత్తియూనిట్లు స్థాపిస్తాం: పుతిన్

**మాస్కో, డిసెంబరు 5:** ప్రధానిమోడీ విధానాలు ప్రణాళికలు పెట్టుబడిదారులను ఆకర్షించేవిధంగా ఉన్నాయని, ఇకపై రష్యా కూడా భారత్‌లో మేకిన్ ఇండియాను ఫాలో అవుతుందని, రష్యాకంపెనీల ఉత్పత్తి కేంద్రాలను భారత్‌లో కూడా ఏర్పాటుచేస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ అన్నారు.

ప్రధాని మోడీ నేతృత్వంలో స్థిరమైన పాలసీ విధానాలు భారత్‌ను మరింత ముందుకు నడిపిస్తున్నట్లు పుతిన్ వ్యాఖ్యలుచేసారు. ప్రధాని మోడీ భారత్ ఫస్ట్ విధానాలు ఎంతో మంచివని అన్నారు. మాస్కోలో జరిగిన పెట్టుబడుల సదస్సులో పుతిన్ మాట్లాడుతూ ప్రధానిమోడీ మేకిన్ ఇండియా కార్యాచరణ భారత్‌ను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిందని అన్నారు. రష్యా కంపెనీ రోస్నెట్ ఇటీవలే 20 బిలియన్ డాలర్ల మేర భారత్‌లోపెట్టుబడులు పెట్టిందన్నారు.

దేశ అవసరాలకు తగినట్లుగా ప్రధాని విధివిధానాలున్నాయని అందువల్లనే భారత్ శరవేగంగా వృద్ధిని సాధిస్తోందని చెప్పారు. అంతేకాకుండా దేశప్రజల సంక్షేమానికి మోడీ ఎంతో కృషిచేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా చిన్నమధ్యతరహా పరిశ్రమలకు కూడా మోడీ ప్రభుత్వం ఎంతోప్రోత్సాహం ఇస్తోందని పుతిన్ చెప్పారు. చిన్నపరిశ్రమల వృద్ధికి బ్రిక్స్‌దేశాలు సమిష్టిగా కృషిచేయాలని సభ్యదేశాలు కీలక రంగాలను గుర్తించి వచ్చే ఏడాది బ్రెజిల్‌లోజరిగే సదస్సులో పరస్పర ప్రోత్సాహం అందించుకునేందుకు కృషిచేయాలన్నారు. బ్రిక్స్‌దేశాలకు పెట్టుబడుల ఫోరం వేదికగానే ఈ పిలుపునిస్తున్నట్లు పుతిన్ అన్నారు. బ్రిక్స్‌దేశాలతోకలిసి రష్యా అభివృద్ధి బాగస్వామికంగా ముందుకు వెళుతుందని చెప్పారు. గ్లోబల్‌సౌత్, గ్లోబల్ ఈస్ట్‌ఆర్థికాభివృద్ధికి బ్రిక్స్ కూటమి కృషి కీలకంకాగలదని అన్నారు.

# పల్లవరం కంటోన్మెంట్‌లో కలుషిత నీటిసరఫరా

### ఇద్దరు మృతి, 35 మందికి అస్వస్థత

**చెన్నై, డిసెంబరు 5:** తమిళనాడులోని పల్లవరం కంటోన్మెంట్‌పరిసరాల్లో రక్షిత మంచినీటిలో కలుషితనీరు కలిసిపోయి ఆ నీటిని సేవించడం వల్ల ఇద్దరు మృతిచెందగా 35 మంది తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. మృతులు తిరువీథి(54), ఎం మోహనరంగం (43)గా గుర్తించారు. పల్లవరంలోని కోయిల్‌వీధికి చెందిన వారు ఒకరు కాగా మంగాడునుంచి వచ్చి కామ రాజనగర్‌లో ఉంటున్న తాత్కాలిక నివాసితుడు మరొకరని రెవెన్యూ అధికారులు తెలిపారు. పల్లవరం కంటోన్మెంట్; మలైమేడు, కామరాజనగర్ ప్రాంతాల్లో ప్రజలకు వాంతులు, విరేచనాలతో బాధపడుతు ఆసుపత్రులకు వచ్చారని వైద్యులు తెలిపారు. ఈలక్షణాలు విషాహారం సేవించడం, కలుషిత నీరుతాగడంవల్లనే జరిగినట్లు ధృవీకరించారు. మృతుల మరణాలకు అసలు కారణం ఏదయినా ఉందా అన్నకోణంనుంచి కూడా పోస్టుమార్టంతో నిర్వహించనున్నట్లు తెలిపారు.

# వైవి సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్

**- కాకినాడ సెజ్, పోర్టు లాక్కొన్నారన్న కేసులో తనను బలవంతంగా ఇరికించారంటూ అభియోగం**

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి::** కాకినాడ సెజ్, పోర్టు లాక్కొన్నారన్న కేసులో ఏ1గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్‌రెడ్డి హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారంలో తనకు సంబంధం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. తమతో పాటు తమ కుటుంబసభ్యులపైనా అక్రమ కేసులు పెడతామని, అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని, తమ వ్యాపారాల్ని మూయించేస్తామని బెదిరించి ఆస్తులు రాయించుకున్నారని బాధితుడు కర్నాటి వెంకటేశ్వరరావు (కేవీ రావు) సీఐడీకి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన సీఐడీ జగన్‌మోహన్‌రెడ్డికి వరుసకు సోదరుడైన వై.విక్రాంత్‌రెడ్డి, వైఎస్సార్సీపీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి, ఆయన అల్లుడి సోదరుడు, అరబిందో సంస్థ ప్రతినిధి పి.శరత్‌చంద్రారెడ్డి, పీకేఎఫ్ శ్రీధర్ అండ్ సంతానం ఎల్ఎల్‌పీ ఆడిట్ సంస్థలు, అరబిందో రియాల్టీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, దాని డైరెక్టర్లు, ఇతరులను ఈ కేసులో నిందితులుగా చేర్చింది. ఈ క్రమంలో కేవీరావు ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన సీఐడీ విక్రాంత్ రెడ్డిని ఏ1గా ఎఫ్ఐఆర్ లో చేర్చింది. కాకినాడ సీ పోర్ట్స్ లిమిటెడ్, కాకినాడ సెజ్‌లోని 3,600 కోట్ల రూపాయలు విలువైన వాటాలను కర్నాటి వెంకటేశ్వరరావు (కేవీ రావు) నుంచి గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో బలవంతంగా లాగేసుకున్నారంటూ సీఐడీ నమోదు చేసిన కేసులో వీరు కీలక నిందితులుగా ఉన్నారు. వాటాలు రాసివ్వకపోతే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిస్తామంటూ కర్నాటి వెంకటేశ్వరరావును బెదిరించి, భయపెట్టి అత్యధిక శాతం షేర్లను అరబిందో సంస్థ పరం చేశారనేది వీరిపై ప్రధాన అభియోగంగా ఉంది.

ఇప్పటికే ఈ కేసులో వైఎస్సార్సీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై ఏపీ సీఐడీ విభాగం లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేసింది. ఆయనతో పాటు ఆ పార్టీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్‌రెడ్డి,

అరబిందో యజమాని పెనక శరత్‌చంద్రారెడ్డి పైనా ఎల్‌వోసీ ఇచ్చింది. వీరు ముగ్గురూ విదేశాలకు పారిపోకుండా ముందు జాగ్రత్తగా ఈ సర్క్యులర్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో ముందస్తుబెయిల్ కోసం విక్రాంత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.



పౌరసరఫరాల శాఖ ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియపై వర్చువల్‌గా సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి

# రైతుల నుండి నిరంతరంగా ధాన్యం కొనుగోలు

## సిఎం చంద్రబాబునాయుడు

రైతుల నుండి ధాన్యం కొనుగోలు క్రమం తప్పకుండా నిరంతరం చేపడతామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నచిన్న సమస్యలు సాకుగా చూపి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఉండవల్లి నివాసం నుంచి పౌరసరఫరాల శాఖ ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.వర్చువల్‌గా నిర్వహించిన ఈ సమావేశంలో 26 జిల్లాల కలెక్టర్లు, సివిల్ సప్లై శాఖ అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు సీఎం చంద్రబాబుకు వివరించారు. సమావేశంలో చోటు చేసుకున్న అంశాలను సీఎంవో మీడియాకు శుక్రవారం విడుదల చేసింది. ఏ ఒక్క చోటా ధాన్యం కొనుగోలు జరగలేదన్న మాట ఉత్పన్నం కాకూడదని స్పష్టం చేశారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడమని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు సమయంలో రైతులు పడ్డ ఇబ్బందులు అన్నీఇన్నీ కావని అన్నారు. నాటి పరిస్థితులు పునరావృతం కాకుండా చక్కదిద్ది రైతుల నుండి సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. గత ప్రభుత్వంలో కొనుగోలు చేసిన నెలకు కూడా ధాన్యం డబ్బులు రైతులకు అందేవి కావని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 24 గంటల్లోపే ధాన్యం డబ్బులు రైతులు ఖాతాల్లో వేస్తున్నామని, దీన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని అన్నారు. ధాన్యం సంచుల సమస్యలు కూడా తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. గత ప్రభుత్వం గతేడాది 71,002 మంది రైతుల నుండి 4,43,904 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయగా.... ఈ యేడాది ఇప్పటి వరకు 1,30,580 మంది రైతుల నుండి 9,14,680 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి సకాలంలోనే డబ్బులు రైతులకు అందించామని అధికారులు వివరించారు.రాష్ట్రంలో ఇప్పటికే తొమ్మిది లక్షల 91వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.2,283 కోట్లు నగదు చెల్లించామన్నారు. ఇందులో రూ.2,067 కోట్లు సొమ్మును ధాన్యం విక్రయించిన రైతులకు 24 గంటల్లోనే చెల్లించినట్లు తెలిపారు. తుఫాను నేపథ్యంలో 40 రోజులపాటు జరగాల్సిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ కేవలం మూడు రోజుల్లో హడావిడిగా జరుగుతున్న నేపథ్యంలో ఎదురైన సమస్యలను సమర్థవంతంగా పరిష్కరిస్తున్నామన్నారు.

# కాకినాడ పోర్టు వ్యవహారంపై సిబిఐతో విచారణ జరిపించాలి

**- వైఎస్సార్సీ ఎంపి విజయసాయిరెడ్డి**

**విజయవాడ,డిసెంబరు 5,ప్రభాతవార్త** ప్రతినిధి: కాకినాడ పోర్టు వ్యవహారంపై 1997 నుంచి దర్యాప్తు జరిపించాలని వైకాంగ్రెస్ ఎంపీ విజయసాయి రెడ్డి డిమాండ్ చేశారు. జగన్‌తో పాటు,తనపై పగతోనే అక్రమ కేసులు పెడుతున్నారని విజయసాయి ఆరోపించారు. విజయసాయి రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేశారాయన. కాకినాడ పోర్టును ఏడీబీ నిధులతో ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ పోర్టును చంద్రబాబు ప్రైవేటుపరం చేశారని విజయసాయి రెడ్డి ఆరోపించారు. కాకినాడ పోర్టును కేవీరావుకు కట్టబెట్టారని ఆరోపించారు. కేవీరావును దొడ్డిదారిన సీఎండీ స్థానంలో కూర్చోబెట్టారన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారంటూ కూటమి ప్రభుత్వం విమర్శలు గుప్పించారు.

అన్యాయం జరిగితే నాలుగున్నరేళ్ల నుంచి కేవీరావు ఏం చేస్తున్నారని విజయసాయి ప్రశ్నించారు. చంద్రబాబు రాగానే ఫిర్యాదు చేయడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. చంద్రబాబు మరో నాలుగున్నరేళ్ల అధికారంలో ఉంటారన్న విజయసాయి.. తాము అధికాం ంలోకి వచ్చాక ఆయనకు జైలు తథ్యం అని వ్యాఖ్యానించారు. సింగపూర్‌లో బ్రోకర్ పనులు చేసే వ్యక్తి కేవీరావు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, కేవీరావుపై హైకోర్టులో పరువునష్టం కేసు వేస్తానని అన్నారు విజయ సాయి. తనకు లుకౌట్ నోటీసులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. తాను బయటకు వెళ్లాలంటే సీబీఐ అనుమతి అని గుర్తు చేశారు.

# ఏడుగంగమ్మల జాతరకు దక్షిణకైలాసం ముస్తాబు

## కొత్త కమిటీలు: ఏర్పాట్లలో ఉత్సాహం

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 5 ప్రభాతవార్త** ఓ వైపు తుఫాను ప్రకటనలు దడపుట్టిస్తుంటే మరో వైపు జారత కమిటిలు ఏర్పాట్లులో తలమునకలై ఉన్నారు. ఈ ఏడాది కొత్త ప్రభుత్వం కొత్త అధికారులు,కొత్త జాతర కమిటిలతో యువకులు ఉత్సాహంగా పరుగులు తీస్తున్నారు. అప్పుడే రోడ్ల మీద జయరామారావు వీది, రిపబ్లిక్‌క్లబ్ వద్ద చలువ పందిళ్లు వెలిసాయి. ఈ నెల 8 రాత్రి చాటింపు కార్యక్రమాలకు సిద్ధం చేస్తున్నారు. ముత్యాలమ్మగుడివీధిలో విద్యుత్ శాఖ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించారు.ఇప్పటికే ఏడుగంగమ్మలు నిల్చు స్థలంలో కన్నులు మిరుమిట్లు కొల్పొనట్లు ముస్తాబు చేస్తున్నారు. రంగు రంగుల పూల అలంకారాలతో ముస్తాబు చేస్తున్నారు. క్షేత్రంగా దక్షిణకైలాసంగా భాసిల్లుతున్న శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతర అత్యంత వైభవంగా నిర్వహించడానికి సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈనెల 12,13వ తేదీల్లో ఏడుగంగమ్మల జాతర అంగరంగ వైభంగా జరుగుతుంది. రాష్ట్రంలోనే శ్రీకాళహస్తి పట్టణంలో నిర్వహించే ఏడుగంగమ్మల జాతర అత్యంత ప్రసిద్ధి చెందింది. ఎక్కడైనా జాతరలు వేసవికాలంలో నిర్వహించడం ఆనవాయితీ. అయితే శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతరను శీతాకాలంలో డిసెంబర్ మొదటి, లేదా రెండోవారంలో నిర్వహించడం ప్రత్యేకత. అంతేకాక జాతర అంటే మూలస్థానంలో అమ్మవారిని కొలువుదీర్చి పూజలు నిర్వహించి సంబరాలు నిర్వహించుకోవడం జరుగుతుంది. అయితే గంగాజటాధరుడు కొలువుదీరిన దక్షిణకైలాసంలో గంగమ్మతల్లి ఏడు రూపాలుగా భక్తులకు దర్శనమిస్తూ ఏడు ప్రాంతాల్లో కొలువుదీరి భక్తజన కొంగుబంగారంగా భాసిల్లుతూ కోరిన కోర్కెలుతీర్చే అమ్మవారిగా విశ్వరూపిణిగా దర్శనమివ్వడం ఈ ఏడుగంగమ్మల జాతర ప్రత్యేకత. ఏడు గంగమ్మల జాతరను ఆయా జాతర కమిటీలు ఏర్పడి పోటాపోటీగా గంగమ్మలను అలంకరించేందుకు చర్యలుతీసుకుంటున్నారు. ఈనేపథ్యంలో ఆయా జాతర కమిటీల ఆధ్వర్యంలో పట్టణంలో వివిధ ప్రాంతాల్లో గంగమ్మ కొలువుదీరే మూలస్థానాలందు ప్రత్యేకంంగా చలువపందిళ్ళు వేసి విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబుచేస్తున్నారు. అలాగే అమ్మవారు కొలువుదీరిన ఏడుగంగమ్మల ఆలయాన్ని ఇప్పటికే సర్వాంగ సుందరంగా రంగులతో తీర్చిదిద్ది ఆకర్షణీయంగా విద్యుత్ దీపాలతో వెలుగులు నింపుతున్నారు.. చలువపందిళ్ళు వేసి భక్తులకోసం ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తున్నారు. అలాగే ఆయా జాతర కమిటీల ఆధ్వర్యంలో తమ తమ గంగమ్మలను ప్రత్యేకంగా విభిన్నంగా ఉండేలా భక్తులను ఆకట్టుకునేలా చేసేందుకు అమ్మవారి వాహనాలను రూపుదిద్దుతున్నారు. ఈఏర్పాట్లతో శ్రీకాళహస్తి పట్టణంలో జాతర సంబరాలు నెలకొన్నాయి.

**జాతర చాటింపు:** ఏడుగంగమ్మల జాతర సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత పట్టణంలో చాటింపు వేయనున్నారు. గంగమ్మ ఆలయంలోను మరియు ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం నగరివీధిలో ఉన్న తెట్టురాయి వద్ద పూజలు జరిపి కుంభం వేసే కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహిస్తారు.. అనంతరం పట్టణ పురవీధుల్లో జాతర చాటింపును సంప్రదాయ పద్దతుల్లో నిర్వహిస్తారు. చాటింపు తర్వాత పట్టణం విడిచి బయటి ప్రాంతాల్లో నిద్రచేయరాదన్న సంప్రదాయాన్ని స్థానికులు పాటిస్తున్నారు.

# బిఆర్ఎస్‌పై ప్రజలకు నమ్మకం పోయింది

## మంత్రి కోమటిరెడ్డిని విమర్శించే స్థాయి బిజెపి ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డికి లేదు

## హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఏం మాట్లాడతారో ఆయనకే తెలీదు : మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీపై ఎప్పుడో నమ్మకం పోయిందని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డిని విమర్శించే స్థాయి బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డికి లేదనీ, హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఎప్పుడు ఏం మాట్లాడతారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మంత్రి కొండా బీఆర్ఎస్, బీజేపి నేతలు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులపై చేస్తున్న చౌకబారు విమర్శలపై కౌంటర్ ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని పొందేందుకు కేటీఆర్ రకరకాల జిమ్మిక్కులు చేస్తూ ప్రజల ఛీత్కారాన్ని ఎదుర్కొంటున్నారనీ, బీఆర్ఎస్ అవినీతి, అక్రమాల కేసుల విషయంలో చట్టబద్దంగానే ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ హయాంలో ఎంతో అణచివేతకు గురైనప్పటికీ ముఖ్యమంత్రి అయ్యాక ప్రతీకార చర్యలకు దిగలేదని స్పష్టం చేశారు. సీఎం ప్రతీకార చర్యలకు దిగాలని భావిస్తే బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతీ, అక్రమాలకు అందరికంటే మందు జైల్లో ఊచలు లెక్కించాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాధిస్తున్న విజయాలతో కేటీఆర్‌కు శాంతి కరువైందనీ, రాజ్యాంగబద్ధంగా ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం పడిపోతుందనడం ప్రజాస్వామ్యం పట్ల కేటీఆర్‌కు ఉన్న అవగాహన లేమిని తేటతెల్లం చేస్తున్నదన్నారు. గత పదేళ్లలో యువతకు బీఆర్ఎస్ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకపోవడంతో వారి భవిష్యత్ అంధకారమయమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే వేలాదిగా ఉద్యోగాలిచ్చి యువతకు ఓ దారి చూపిందని తెలిపారు. ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీ ఉద్యోగాల పేరుతో యువతను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నదని మండి పడ్డారు. ఎర్ర చందనం వ్యాపారం చేసే బీజేపి ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి మంత్రి కోమటిరెడ్డిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు హేయమైనమని మంత్రి సురేఖ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి పదవిని వదులుకున్న వ్యక్తిని రారా పోరా మడచిపెట్టుకో అంటూ పరుషంగా సంబోధించడం కుసంస్కారమన్నారు. మీ అవినీతి అక్రమాలతో ఓ వైపు నిధులు లేక అప్పులు చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే మరోవైపు, సీఎం రేవంత్ రెడ్డి ఫ్యామిలీ దోచుకుంటున్నదని కేటీఆర్ అర్థం లేని విమర్శలు చేస్తున్నాడని వ్యాఖ్యానించారు.

ప్రతిపక్షంగా మీరిచ్చే సలహాలు, సూచనలను తప్పనిసరిగా పాటిస్తామనీ, మీరెన్ని కుట్రలు చేసినా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజా ప్రభుత్వం ఐదేళ్ల కాలం పాటు సంపూర్ణంగా పాలించి రాష్ట్రాన్ని పురోగామిగా తీర్చిదిద్దుతుందని ఈ సందర్భంగా మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# విద్యార్థినుల ఆత్మహత్యలపై ఓ కార్పొరేట్ కళాశాలకు మహిళా కమిషన్ నోటీసులు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఓ ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలకు మహిళా కమిషన్ నోటీసుల జారీ చేసింది. విద్యార్థినుల వరుస ఆత్మహత్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఇటీవలే హైదరాబాద్ బాచుపల్లి ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న అనూష(16) అనే విద్యార్థిని ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆ ఘటన మరువక ముందే మాదాపూర్‌లోని సదరు కాలేజీలో మరో విద్యార్థిని ఫ్యాన్‌కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ముఖ్యంగా కార్పొరేట్ కళాశాలలోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడంతో ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం పై మహిళా కమిషన్ సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తూ సీరియస్ అయింది. అసలు ఎందుకు విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారో వివరణ ఇవ్వాలని తెలంగాణ మహిళా కమిషన్ సదరు కార్పొరేట్ కాలేజీలకు నోటీసులు ఇచ్చింది.



తొక్కిసలాటలో మరణించిన మహిళ(ఫైల్), చిత్రంలో భర్త పిల్లలు ఉన్నారు

# ప్రేక్షకురాలి మృతికి బాధ్యులపై కఠినచర్యలు

## పుష్ప-2 సినిమా ప్రదర్శించిన థియేటర్ వద్ద తీవ్రగందరగోళం, తొక్కిసలాట

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 5, ప్రభాతవార్త:** పుష్ప2 ప్రీమియర్ షో నేపథ్యంలో అపశ్రుతి చోటు చేసుకుంది. ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్‌లో ఈ సినిమాను వీక్షి ంచడానికి హీరో అల్లు అర్జున్ వచ్చారు. దాంతో ఆయనను చూసేందుకు అభిమానులు భారీ సంఖ్యలో ఎగబడ్డారు. అల్లు అర్జున్‌ను చూసేందుకు ఫ్యాన్స్ ఒక్కసారిగా ముం దుకు తోసుకుంటూ రావడంతో పోలీసులు వారిని చెదరగొట్టేందుకు లాఠీఛార్జి చేశారు. సినిమా ప్రీమియర్ షోకి.. భారీగా ఫ్యాన్స్ రావడంతో.. థియేటర్ గేట్లు మూసి ఉంచారు. ఐతే.. ఈ సినిమా చూసేందుకు అల్లు అర్జున్ రావడం, అదే సమయంలో గేట్లు తెరవడంతో.. అభిమానులు ఒక్కసారిగా ఎగబడ్డారు, దాంతో తొక్కిసలాట జరిగింది. దాంతో తొక్కిసలాట చోటు చేసుకోగా దిల్‌సుఖ్ నగర్‌కు చెందిన భాస్కర్, రేవతి, శ్రీతేజ, సాన్విక (7) ఫ్యామిలీ వచ్చింది. తొక్కిసలాటలో రేవతి (39) అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె తొమ్మిదేళ్ల కుమారుడు శ్రీతేజ్ కింద పడిపోయి జనం కాళ్ల మధ్య నలిగిపోయారు. ఇద్దరూ తీవ్ర గాయాలతో స్పృహ తప్పారు. వెంటనే ఆ సమయంలో అక్కడే విధులు నిర్వహిస్తోన్న చిక్కడపల్లి ఎస్సై మౌనిక తమ సిబ్బందితో కలిసి వారికి రక్షణగా నిలిచి సీపీఆర్ చేశారు. ఆ తరువాత వారిని సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రేవతి మృతి చెందింది. శ్రీతేజ్ పరిస్థితి విషమంగా ఉండడంతో పోలీసులు ప్రకాశ్‌నగర్‌లోని కిమ్స్‌కు తరలించారు. కుటుంబంతో కలిసి రేవతి దిల్‌సుఖ్‌నగర్ నుంచి ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సంధ్య థియేటర్‌కు వచ్చింది. మరికాసేపట్లో సినిమా చూస్తామనగా ఇలా అనుకోని పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. తొక్కిసలాటలో మరికొందరు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటనపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అర్ధరాత్రి కావడంతో ఎక్కడ ఏమి జరిగిందనే వార్తలు బయటకు రాలేదు.మరోవైపు సంధ్య థియేటర్‌కు హీరో అల్లు అర్జున్ రావడంతో సుమారు 200 మంది పోలీసులను మోహరించారు. ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద అర్ధరాత్రి 12 గంటల సమయంలోనూ అభిమానుల కోలాహలం నెలకొంది.

### అల్లు అర్జున్ టీంపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు

మహిళ మృతికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ తిరుపతి వర్మ నేతృత్వంలో న్యాయవాదులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హీరో అల్లు అర్జున్‌తో పాటు డైరెక్టర్ సుకుమార్, మైత్రి మూవీ మేకర్స్‌పై కేసులు నమోదు చేయాలని కోరారు. చనిపోయిన బాధితుల కుటుంబానికి చిత్ర యూనిట్ అండగా నిలవాలని, చనిపోయిన బాధితురాలి కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే హైకోర్టులో న్యాయపరమైన పోరాటం చేస్తామని హెచ్చరించారు.

### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం: డిసిపి

ఈ కేసుకు సంబంధించిన వివరాలను సెంట్రల్జోన్ డిసిపి అక్షాంశ యాదవ్ బుధవారం రాత్రి జరిగిన మీడియా ప్రతినిధులు సమావేశంలో వెల్లడించారు. బుధవారం రాత్రి.9.40 గంటలకు పుష్ప2 ప్రీమియర్ షోను ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని సంధ్య థియేటర్లో ఏర్పాటు చేశారు. దీనికి అధిక సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు. అభిమానులతో పాటు సినిమాలో నటించిన కీలక నటులు థియేటర్కు వస్తారని సమాచారం మాకు లేదని డిసీపీ వివరించారు.

కనీసం థియేటర్ యాజమాన్యం కూడా తమకు సమాచారం ఇవ్వలేదని, సమాచారం ఇవ్వకపోగా యాజమాన్యం కూడా ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదని తెలిపారు. పబ్లిక్ ను అదుపు చేసేందుకు థియేటర్ ఎంట్రీ, ఎగ్జిట్ లో ఎలాంటి ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటు చేయలేదని, రాత్రి 9:40 గంటలకు వ్యక్తిగత భద్రత సిబ్బందితో సంధ్యా థియేటర్ వద్దకు అల్లు అర్జున్ వచ్చారని, ఆ సమయంలో భద్రత సిబ్బంది ప్రేక్షకులను అదు పు చేసే క్రమంలో నెట్టివేయడం ప్రారంభించారని పేర్కొన్నారు. అప్పటికే థియేటర్ లోపల, బయట ప్రేక్షకులతో కిక్కిరిసిపోయి ఉందని, ఈ క్రమంలో తోపులాట జరిగిందని డిసిపి తెలిపారు. కాగా ఈ వ్యవహారంపై చిక్కడపల్లి పోలీసులకు తెలంగాణ న్యాయవాదులు ఫిర్యాదు చేశారు. మహిళ మృతి కారకులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనేక ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో పోలీసులు ఈ కేసు నమోదు చేశారు.విలేకరుల సమావేశంలోఅదనపు డీసీపీ ఆ నంద్, చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్‌కూడా పాల్గొన్నారు.

### సంధ్య థియేటర్ ఘటనపై మైత్రీ మూవీ మేకర్స్ స్పందన

పుష్ప2 ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియటర్ వద్ద తొక్కిసలాట జరగడం... రేవతి అనే మహిళ మృతి చెందడం తెలిసిందే. రేవతి కుమారుడు శ్రీతేజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆ బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ఘటనపై పుష్ప2 చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ స్పందించింది. ఇది ఎంతో విషాదకర ఘటన అని, దీని పట్ల తాము చాలా బాధపడుతున్నామని వెల్లడించింది. చికిత్స పొందుతున్న బాలుడు క్షేమంగా బయటపడాలని కోరుకుంటున్నట్టు తెలిపింది. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మైత్రీ మూవీ మేకర్స్ స్పష్టం చేసింది.

# అసిస్టెంట్ రిజిస్ట్రార్ భీంరాజ్ సేవలు చిరస్మరణీయం

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**చేవెళ్ల, డిసెంబరు 5, ప్రభాతవార్త:** సహకార శాఖలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా ఉద్యోగ భాద్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ డి.భీంరాజ్ చేసిన సేవలు చీరస్మరణీయమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ డి.భీంరాజ్‌ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ 1988లో ఉమ్మడి అంధ్రప్రదేశ్ వికలాంగుల క్రికెట్ అసోసియోషన్ అఖిల భారత క్రికెట్ అసోసియోషన్‌కు ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించడమే కాకుండా ఎంతో మంది క్రికెట్ అటగాళ్లను జాతీయ స్ధాయిలో క్రికెట్ అడటానికి ప్రోత్సహించారన్నారు.మంద క్రిష్ణా మాదిగ నాయకత్వంలో వికలాంగుల హక్కుల పోరాట సమితిని ఏర్పాటు చేసి తల్లిదండ్రుల ప్రేమకు నోచుకోని సమాజంలో ప్రోత్సాహం, ఆదరణ లేని వికలాంగులకు 2000 రూఏపాయల పెన్షన్‌ను ఇవ్వాలని పోరాటం చేశారన్నారు. 2008లో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి వికలాంగులను ఏకం చేసి ఉద్యమ దీక్ష చేసి నాటి సిఎం వైఎస్ రాజేశఖర్‌రెడ్డి హయంలో 1500 రూపాయల పించన్‌లు ఇప్పించారన్నారు. తెలంగాణలో 4000, ఆంధ్రప్రదేశ్‌లో 6000 రూపాయల పెన్షన్‌ను 100 శాతం వైకల్యం ఉన్న వారికి 15000 రూపాయలనఉ సుమారు 18 లక్షల మంది దివ్యాంగులకు పెన్షన్‌ను ఇప్పించారన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను పురస్క రించుకుని ప్రభుత్వం దివ్యాంగులకు చేసిన సేవలను గుర్పించి డాక్టర్ బీంరాజ్‌ను ఘనంగా సన్మానించారు

# వాణిజ్య పన్నుల అడిషనల్ కమిషనర్లపై వేటు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త :** రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలోని ఇద్దరు అదనపు కమిషనర్లపై తెలంగాణ సర్కార్ వేటు వేసింది. పరిపాలన కారణాలతో మరో నలుగురు జాయింట్ కమిషనర్లు, ఒక డిప్యూటీ కమిషనర్‌ను బదిలీ చేసింది. ప్రధానంగా ఐజీఎస్‌టీ అక్రమాల నేపథ్యంలో చర్యలు తీసుకోవడంలో భాగంగా వారిని వాణిజ్య పన్నుల శాఖ నుంచి తప్పించి గ్రామీణాభివృద్ధి శాఖకు అటాచ్ చేసింది. ఈ మేరకు వాణిజ్య పన్నులు, ఎక్సైజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ ఉత్తర్వులను జారీ చేశారు. ప్రస్తుతం కమిషనరేట్‌లో లీగల్ విభాగం అదనపు కమిషనర్‌గా ఉన్న కాశీ విశ్వేశ్వరరావు, అలాగే ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలోని మరో అదనపు కమిషనర్ సాంయకిశోర్ నేం గ్రామీణాభివృద్ధి శాఖకు పంపించింది. కాగా గతంలో ఇంటిగ్రేటెడ్ జీఎస్టీలో పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. అధికారుల లాలూచీ కారణంగా డీలర్లు దాదాపు రూ.1,000 కోట్లకు పైగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ)ను క్లెయిమ్ చేశారు. అప్పటి ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సోమేశ్ కుమార్ హయాంలో ఈ మోసాలు జరిగినట్లు ప్రచారం జరిగింది. ఇందులో కాశీ విశ్వేశ్వరరావుపై ఆరోపణలు వచ్చాయి. ఈ మోసాలపై వచ్చిన ఫిర్యాదులను సాయి కిశోర్ సరిగా పట్టించుకోలేదని అధికారులు గుర్తించారు. దీంతో ఈ ఇద్దరు అధికారులను వాణిజ్య పన్నుల శాఖ నుంచి తప్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# రేపు కాంగ్రెస్ విజయోత్సవ సభ

## ఐఎన్‌టియుసి తెలంగాణ అధ్యక్షుడు జనక్‌ప్రసాద్

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పాలకులు చేసిన అభివృద్ధి దేశానికి తెలుపాల్సిన బాధ్యత ఐఎన్‌టియుసి తీసుకోవానలి తెలంగాణ ఐఎన్‌టియుసి అధ్యక్షుడు జనక్ ప్రసాద్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లోవిలేఖరులతోమాట్లాడుతూ ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సంవత్సర పాలన విజయోత్సవ సభను ఈ నెల 7న ఆదివారం నిర్వహిస్తున్నామని దీనికి ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు ముఖ్యఅతిథిగా వస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకిరావడానికి కార్మికులే కారణమని ఆయన భాష్యం చెప్పుకున్నారు. ఆరుగ్యారెంటీలను కాంగ్రెస్ అమలుచేసిందని,రుణమాఫీ రైతులకు చేసిందని ఆయన తెలిపారు. సింగరేణిని కాంగ్రెస్ అక్కున చేర్చుకొందని కెసిఆర్ సింగరేణి డబ్బులు 30వేల కోట్లు వాడుకొని కార్మిక ద్రోహం చేశారని ఆయన ఆరోపించారు. కెసిఆర్ వరివేస్తే ఉరి అని భయపెట్టారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అంటేనే కార్మికులు,రైతులు, అణగారిని వర్గాలు అందుకే 11నెలలలో 60వేల కోట్ల అభివృద్ధి సిఎం రేవంత్‌రెడ్డి చేశారని ఆయన తెలిపారు.

# మిస్ అమెరికా.. మన తెలంగాణ అమ్మాయి

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక మిస్ అమెరికాగా తెలంగాణకు చెందిన అమ్మాయి ఎంపికైంది. అమెరి కాలో నిర్వహించిన అందాల పోటీల్లో తెలంగాణకు బాలిక సత్తా చాటింది. నేషనల్ అమెరికన్ మిస్ జూనియర్ టీన్ టైటిల్‌ను సాధించి మన రాష్ట్రానికి వన్నె తెచ్చింది. అమె రికాలోని నార్త్ కరోలినాలో జరిగిన నేషనల్ మిస్ అమెరికన్ పోటీల్లో తెలంగాణలోని వన పర్తికి చెందిన హన్సిక నసనల్లి (16) పాల్గొంది. అమెరికాలోని 50 రాష్ట్రాల నుంచి వచ్చిన 118 మంది బాలికలతో పోటీపడి మిస్ జూనియర్ టీన్ క్యాటగిరీలో విజేతగా నిలిచింది. అమెరికాలో స్థిరపడ్డ హన్సిక తండ్రి శేఖర్, భరతనాట్య కళాకారిణి అయిన తల్లి ప్రశాంతిని ప్రోత్సాహంతో హన్సిక పలు పోటీల్లో విజేతగా నిలిచింది.



వార్డర్లకు మెడల్స్ అందజేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు

## జైళ్లు కాదు.. పరివర్తనాలయాలు

### మంత్రి పొన్నం ప్రభాకర్

### శిక్షణ పూర్తి చేసుకున్న నూతన జైలు వార్డర్ల పాసింగ్‌ఔట్ పెరేడ్

**హైదరాబాద్ (ప్రభాతవార్త), డిసెంబరు 5, ప్రభాతవార్త:** నూతన ఉద్యోగ నియామకాల్లో భాగంగా తెలంగాణ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసు కున్న జైలు వార్డర్ల పాసింగ్‌ఔట్ పరేడ్ (దీక్షాంత్ పరేడ్) కార్యక్రమం గురువారం సికా గ్రౌండ్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జైళ్లశాఖ అనగానే ఖైదీలు అని ఊహించుకుంటాము, అయితే ఖైదీల్లో పరివర్తన తీసుకువచ్చి వారిలో నైపుణ్యాలను మెరుగు పర్చేలా జైళ్ల శాఖ పని చేస్తుందన్నారు. ప్రొఫెషనల్ ఖైదీల పట్ల కఠినంగా ఉంటూనే వారిలో మార్పు తీసుకురావాలన్నారు. ఖైదీలలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించి వారికి ఇప్పటికే జైళ్లశాఖ పెట్రోలు బంకులు నిర్వహిస్తుందన్నారు. శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరుతున్న వార్డర్లకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది నెలల శిక్షణలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన వార్డర్లకు మంత్రి చేతుల మెడల్స్‌ను ప్రదానం చేశారు.

**మై నేషన్ గ్యాస్ స్టేషన్ ప్రారంభం..**

జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే నడుస్తున్న పెట్రోలు బంకు పక్కనే నూతనంగా ఏర్పాటు చేసిన మరో పెట్రోలు బంకును మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా మరో పెట్రోలు బంకును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

## బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా రేపు రాష్ట్రానికి రాక

### కాంగ్రెస్ పాలనలో యేడాది వైఫల్యాలపై బహిరంగ సభ

**హైదరాబాద్, డిసెంబరు 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో 6 అబద్దాలు 66 మోసాలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో యేడాది పాలన వైఫల్యాలపై సరూర్‌నగర్ స్టేడియం(ఎల్.బి.నగర్)లో ఈనెల 7న మధ్యాహ్నం 3 గంటలకు బిజెపి ఆధ్వర్యంలో బహిరంగ సభ జరుగనుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి తెలిపారు. ఈ బహిరంగ సభకు పార్టీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అధ్యక్షత వహిస్తారని, ఈ బహిరంగ సభలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, పార్లమెంట్ సభ్యులు డికె అరుణ, ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు, పార్లమెంటరీ బోర్డు సభ్యు లు, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, బిజెపి శాసనసభా పక్ష నాయ కులు మహేశ్వర్ రెడ్డి, బిజెపి శాసనమండలి పక్ష నాయకులు ఏవియన్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు.

## తెలంగాణకు రెండు అఖిల భారత సమన్వయ పత్తి పరిశోధన కేంద్రాలు మంజూరు

### వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి అల్తాస్ జానయ్య



ప్రొ. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి అల్తాస్ జానయ్య

**హైదరాబాద్ (అత్తాపూర్) డిసెంబరు 5, ప్రభాతవార్త :** తెలంగాణలో పత్తి పంటకు సంబంధించి రెండు అఖిల భారత సమన్వయ పత్తి పరిశోధన కేంద్రాలకి (ఏఐసీ ఆర్‌పి) భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) ఆమోదం తెలిపింది. ఈ కేంద్రా లను మంజూరు చేస్తున్నట్లు ఐసీఏఆర్ పిజెటీఏయూ ఉప కులపతికి నిన్న అధికారికంగా లేఖ రాసింది. రాష్ట్ర విభజన అనంతరం భారత వ్యవసాయ పరిశోధన మండలి పరిధిలో పత్తి పరిశోధన చేసే సమన్వయ కేంద్రాలు తెలంగాణ రాష్ట్రం పూర్తిగా కోల్పోయింది. ఫలితంగా గత పదేళ్లలో జాతీయస్థాయిలో పత్తి పరిశోధన వ్యవస్థలో పిజెటీఏయూ భాగస్వామి కాలేకపోయింది. ఇటీవల నూతనంగా నియమితులైన ఉపకులపతి ప్రొఫెసర్ అల్తాస్ జానయ్య గత నెలలో ఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాఠక్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డా.టి. పి శర్మలను కలిసి తెలంగాణలో పత్తి పంట ప్రాధాన్యతను వివరించి వెంటనే అఖిలభారత పత్తి సమన్వయ పరిశోధన పరిశోధన పథకంలో పిజెటీ ఏయూకు భాగస్వామ్యం కల్పించి తదనుగుణంగా వరంగల్‌లో ఒక ప్రధాన కేంద్రం, ఆదిలాబాద్‌లో ఒక ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేయా ల్సిందిగా కోరారు. భారత వ్యవసాయ పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ మరియు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సానుకూలంగా స్పందించి కేంద్రాలని వెంటనే మంజూరు చేస్తున్నట్లు అధికా రికంగా సమాచారం అందిస్తూ లేఖను ఉపకులపతికి పంపించారు.

## విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్

### అదనపు బాధ్యతలు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త: రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఎఎస్ అధికారి ఎన్ శ్రీధర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శిగా కొనసాగుతున్న శ్రీధర్‌కి విద్యా శాఖ ముఖ్య కార్య దర్శిగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు(ఎఫ్ఏసీ) అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీచేశారు. ఇందుకు సంబంధించిన జీవో ఆర్‌టీ నంబర్ 1611ను జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయన విద్యాశాఖలో అదనపు బాధ్యతల్లో కొనసాగుతారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న బుర్రా వెంకటేశంను రాష్ట్ర ప్రభుత్వం టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమించిన విషయం తెలిసిందే. దీంతో ఆయన బుధవారం వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ (వీఆర్ఎస్)కి దరఖాస్తు చేసుకోవడంతో.. ప్రభుత్వం అనుమతించింది. ఈ నేపథ్యంలో బుర్రా వెంకటేశం స్థానంలో ఎన్ శ్రీధర్‌ను ప్రభుత్వం నియ మించింది. ఎన్ శ్రీధర్ 1997 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన అధికారి. ఆయన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు క్యాడర్లలో పని చేశారు. మొదట రాజమండ్రి సబ్ కలెక్టర్‌గా ఐఎఎస్ బాధ్యతలు ప్రారంభించిన ఆయన ఉట్నూరు ఐటీడీఏ పీఓగా, పోర్ట్స్ డైరెక్టర్‌గా కాకినాడలో పని చేశారు. అనంతరం అనంతపురం, కృష్ణ, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో కలెక్టర్‌గా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయంలో స్పెషల్ సెక్రెటరీగా మూడేళ్ల మూడు నెలల పాటు పని చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015 జనవరి ఒకటి నుంచి తెలంగాణలోని సింగరేణి కంపెనీ కాలరీస్ లిమిటెడ్ సీఎండీగా బాధ్యతలు నిర్వర్తించారు.

# 'మహాలక్ష్మి'తో ప్రయాణికులకు మరింత చేరువైన ఆర్టీసీ

### జీరో టికెట్ల నగదు బదలీతో లాభాల బాటలోకి

### కొత్తగా రెండు బస్‌డిపోలు ఏర్పాటు

### కాలుష్యరహిత ప్రయాణానికి ఎలక్ట్రిక్ బస్సులు

### యేడాదిలో టిజిఆర్టీసీ ప్రగతిబాట

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త :** తెలంగాణలో గత ఏడాది డిసెంబర్‌లో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో టీ ఆర్టీసీ మరింత చేరువైంది. మహిళల సాధికారతే లక్ష్యంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని పెద్ద ఎత్తున మహిళలు వినియోగిం చుకుంటున్నారు. ఇప్పటి దాకా ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 116.13 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారు. రూ.3913.81 కోట్ల రవాణా ఖర్చులను ఆదా చేసుకున్నారు. మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ స్కీంను విజయవంతంగా అమలు చేయడంలో ఆర్టీసీ ఉద్యోగులు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రస్తుతం ప్రతీ రోజు సగటున 58 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. జీరో టికెట్ల నగదును ఆర్టీసీకి ప్రభుత్వం ఎప్పటికప్పుడు రీయింబర్స్ చేస్తుండటంతో ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల బాటలోకి వెళ్లింది. కాగా, మొదటిసారిగా టీ ఆర్టీసీ హైదరాబాద్ శ్రీశైలం మార్గంలో 10 రాజధాని ఏసీ బస్సులను ప్రవేశపెట్టడం జరిగింది. హైదరాబాద్ నుంచి పలు జిల్లా కేంద్రాలను 75 డీలక్స్ బస్సులను వాడకంలోకి తెచ్చింది. అలాగే, రాజధాని హైదరాబాద్‌లో 125 మెట్రో డీలక్స్ బస్సులు అందుబాలులోకి వచ్చాయి. పర్యావరణ రహిత ప్రయాణ అనుభూతిని కలిగించడం కోసం హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్‌లలో 251 ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ ప్రారంభించింది. హైదరాబాద్‌లో 353, కరీంగనర్, నిజామాబాద్, వరంగల్, నల్లగొండ, సూర్యాపేటలో 446 ఎలక్ట్రిక్ బస్సులు 2025 మార్చి నాటికి అందుబాటులోకి రానున్నాయి. మరోవైపు, నిబద్ధతతో పనిచేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్న ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న 2017 పీఆర్సీని ప్రకటించడం జరిగింది. 21 శాతం ఫిట్మెంట్‌తో కూడిన వేతనాన్ని ఈ ఏడాది మే నెల నుంచి ఉద్యోగులకు సంస్త అందజేస్తోంది. ఈ పీఆర్సీ వల్ల 42057 ఉద్యోగులకు, 11014 ఉద్యోగులకు లబ్ధి చేకూరింది. ఆర్పీఎస్ 2013 బాండ్ల పెండింగ్ బకాయిలు రూ.280 కోట్లను విడుదల చేసి ఉద్యోగుల బ్యాంక్ ఖాతాలలో ఆ నగదును సంస్త జమ చేసింది. ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు రూ.కోటి బీమాను సంస్థ అందజేస్తోంది. టీ ఆర్టీసీలో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికుల ఆరోగ్య సంరక్షణకు పెద్ద పీట వేస్తూ హైదరాబాద్ తార్నాకలోని ఆర్టీసీ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దడం జరిగింది. ఈ ఆసుపత్రిలో పూర్తి స్థాయి ఎంఆర్ఐ, సిటి స్కాన్ సౌకర్యంతో పాటు ఎమర్జెన్సీ వార్డు 24 గంటల పార్మసి, ఫిజియోథెరపి యూనిట్‌ను కొత్తగా ఏర్పాటు చేయడం జరిగింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంతో పాటు ములుగు జిల్లా ఏటూరునాగారంలో రెండు కొత్త ఆర్టీసీ డిపోలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. హుస్నాబాద్ బస్ స్టేషన్‌ను సుందరీకరించడంతో పాటు జనగామ బస్‌స్టేషన్‌ను విస్తరించడం జరిగింది. ప్రయాణికుల సంఖ్యను మరింతగా పెంచే లక్ష్యంతో టీ ఆర్టీసీ మెట్రో ఎక్స్‌ప్రెస్ జనరల్ పాస్ దారులకు ఏసీ సర్వీసుల్లో 10 శాతం రాయితీని ఇవ్వడం జరిగింది. ఏడాదిలో బస్ ఆన్ కాంట్రాక్ట్ కింద 15171 బస్సులను పెళ్లిళ్ల, ముహూర్తాలు, విహారయాత్రల కోసం అద్దెకు ప్రజలు బుకింగ్ చేసుకున్నారు.

## తెలంగాణ తల్లి రూపాన్ని మారిస్తే తీవ్ర పరిణామాలు

### బిసి, ఎస్సీ, ఎస్టీ, కమిషన్ల మాజీ సభ్యులు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ అస్తిత్వానికి చిహ్నమైన తెలంగాణ తల్లి రూపాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్చే ప్రయత్నం చేస్తున్నారని బిసి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ల మాజీ సభ్యులు తీవ్రంగా మండి పడ్డారు. ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో బిసి కమీషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్, ఉపేంద్ర, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ, బి. విద్యా సాగర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రేవంత్ తెలంగాణ తల్లి రూపం జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చ రించారు. నాడు రచయితలు, మేధావులు, ఉద్యమకారులు అందరూ కలిసి సమావేశం పెట్టు కొని తెలంగాణ తల్లి విగ్ర హాన్ని రూపకల్పన చేశా రని తెలుగుతల్లి విగ్రహాన్ని అడ్డం పెట్టుకొని కుట్ర చేయడానికి సమైక్య వాదు లు ప్రయత్నిస్తే.. బతు కమ్మ, తెలంగాణలో పండే పంటలు, ఇక్కడ నేసే పట్టు చీరతో తెలంగాణ వైభవాన్ని చాటిచెప్పేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని సుసంప న్నంగా ఏర్పాటు చేసు కున్నామన్నారు. రేవంత్ సిఎం అయ్యాక తెలంగాణ తల్లి కిరీటం తీసేస్తాం.. చేతిలో ఉన్న బతుకమ్మని తీసేస్తాం, నగలను తీసేస్తాం అని కుట్ర చేస్తున్నాడు.. దాన్ని మేము తీవ్రంగా ప్రతి ఘటిస్తున్నాం. పార్టీలు వస్తుంటాయి, పోతుం టాయి.. తెలంగాణ తల్లి విగ్రహం రూపాన్ని మారిస్తే భస్మమవుతారు అని హెచ్చరించారు.



భరతమాత, తెలంగాణ తల్లి చిత్రాలతో శుభప్రద పటేల్, ఉపేంద్ర, నరసింహ, విద్యాసాగర్ తదితరులు

## కులగణనలో పాల్గొనని వారిపై సిఎం వ్యాఖ్యలు హాస్యాస్పదం

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** కులగణనలో పాల్గొనని వాళ్లను సామాజిక బహిష్కరణ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డికి సామాజిక బహిష్కరణ పదానికి అర్థం తెలిసి మాట్లాడారా తెలియక మాట్లాడారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి బాధ్యాతా రాహిత్యంగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్య మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సమాజంలో అల్లకల్లోలం సృష్టించాలని కాంగ్రెస్ భావిస్తుందా? అన్నారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర పేరుతో ఏకం చేస్తానంటే, రేవంత్ రెడ్డి సామాజిక బహిష్కరణ అంటున్నారని అన్నారు. ప్రధాని, కిషన్ రెడ్డి, గుజరాత్‌పై చేస్తున్న రేవంత్ రెడ్డి విమర్శలు సరైనవి కావన్నారు. గుజరాత్, కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడే భాషను మార్చుకోవాలని, తెలంగాణ భాష పరువు తీసేలా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారన్నారు.

## విజయోత్సవాలను చూపకూడదని బిఆర్‌ఎస్ వీధినాటకాలు

### భువనగిరి ఎంపి చామల కిరణ్

**హైదరాబాద్, డిసెంబరు 5,ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తైన సందర్భంగా అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలను చైతన్యపరచడానికి ప్రభుత్వం చేపట్టిన విజయోత్సవాలను చూపెట్టకుండా వీళ్ళు ఆడే వీధి నాటకాలను మీడియా చూపాలని హరీష్‌రావు, కౌశిక్‌రెడ్డి విశ్వప్రయత్నాలు చేస్తున్నారని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో జరగనిఅభివృద్ధి సంక్షేమం ఒక్క సంవత్సరంలోనే జరిగాయని ఆయన అన్నారు,. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రతి జిల్లా కేంద్రంలో విజయోత్సవాలలో పాల్గొంటున్న సమయంలో వారు మొన్నటి వరకు ప్రభుత్వం మీద బురద జల్లి ఏం చేయలేదు అని విష ప్రచారం చేసిన ప్రయత్నం కూడా విఫలం కావడంతో పోలీసులతో గొడవ పెట్టుకోవడం వంటి చిల్లరమల్లర వీధినాటకాలకు తెరలేపారని ఆరోపించారు. పోలీసు స్టేషన్‌కు వెళ్లి గొడవచేస్తే ఎవరినైనా అరెస్టు చేస్తారని ఆయన తెలిపారు.

## మెరుగైన రవాణా పారదర్శక సేవలు

### టిఎస్ నుంచి టిజిగా నామకరణం

### ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ ప్రమోషన్

### ప్రజాపాలన విజయోత్సవాల్లో రవాణా శాఖ ప్రగతి

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త :** తెలంగాణలో గత యేడాది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి మెరుగైన రవాణా పారదర్శక సేవలు లక్ష్యంగా రవాణా శాఖ ముందుకు వెళుతోంది. ఈఏడాది మార్చిలో తెలంగాణ వాహన రిజిస్ట్రేషన్ కోడ్‌ను టిఎస్ నుంచి టిజిగా మార్పును రవాణా శాఖ ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో నమోదైన వాహనాలకు ప్రత్యేక గుర్తింపును కల్పించేందుకు ఈ మార్పును అమలు చేశారు. ఈ మార్పు అమలులోకి వచ్చినప్పటి నుంచి గత అక్టోబర్ నాటికి టిజి కింద 6.43 లక్షల కొత్త వాహనాలు నమోదు చేయబడ్డాయి. ఇందులో భాగంగా టిజిపిఎస్‌సి నోటిఫికేషన్ ద్వారా 113 ఎంవిఐ పోస్టులు నోటిపై కాగా, 112 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. రాష్ట్రంలో ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న వాహన కాలుష్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రెండేళ్ల పాటు అమలులో ఉండే విధంగా నూతన వాహన పాలసీని ప్రకటించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొనుగోలు చేసిన నమోదు చేసుకున్న వివిధ రకాల ఎలక్ట్రిక్ వాహనాలకు 100 శాతం రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజులను మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సాధారణ పెట్రోల్, డీజిల్ కారుతో పోలిస్తే ఎలక్ట్రిక్ కారు వినియోగంపై సంవత్సరానికి నిర్వ హణ, ఇంధన వ్యయంలో మొత్తం సంవత్స రానికి రూ.100000 వరకు ఆదా కానుంది. అలాగే, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రిజిస్టర్డ్ వెహికిల్ స్క్రాపింగ్ ఫెసిలిటీస్, ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్స్ అమలులో ఉంటుంది. మొత్తం రూ.296 కోట్ల బడ్జెట్‌తో రాష్ట్రవ్యాప్తంగా 37 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ల ఏర్పాటును ప్రభుత్వం ఆమోదించింది. దీంతో రాష్ట్ర రహదారులపై పర్యావరణ సుస్థిరత, భద్రత దిశగా ముందడుగు పడినట్లయింది. ఇక చిన్న వయసులోనే పిల్లలకు ట్రాఫిక్, రోడ్డు భద్రత, జాగ్రత్తలపై అవగాహన కలిగించేందుకు విద్యాశాఖ సమన్వయంతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులను ఏర్పాటు చేయాలని రవాణా శాఖ నిర్ణయించింది. ఇందుకు గాను రాష్ట్రవ్యాప్తంగా 52 పాఠశాలలు ముందుకు వచ్చాయి. మహిళా ప్రయాణికుల భద్రత కోసం తెలంగాణలో వెహికిల్ ట్రాకింగ్ సిస్టమ్‌ను అమలు చేయనున్నారు. డిసెంబర్ 2023 నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ మొదలైన వాటికి సంబంధించి 15,209 లైసెన్సులు సస్పెండ్ చేయబడ్డాయి. రవాణా శాఖ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంటే 2024 25లో గత ఏడాది డిసెంబర్ 3 నుంచి ఇప్పటి వరకు రూ.4,627 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకుంది. ఇక గత ఏడాది డిసెంబర్ నుంచి రాష్ట్రంలోని వివిధ ఆర్టీవో కార్యాలయాలలో 9,80,053 కొత్త వాహనాలు నమోదయ్యాయి. వీటిలో 4,45, 472 వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్సులు మంజూరు చేశారు. కొత్తగా 1.94,002 అను మతులు మంజూరు చేయగా, 1,19,007 వాహ నాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లను జారీ చేశారు.

## అధికారం గుంజుకోవాలని బావ, బామ్మర్దుల దుర్మార్గపు ఆలోచన

### మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధికారాన్ని గుంజుకోవాలని బావబామ్మర్థులు హరీష్‌రావు, కెటిఆర్‌లు దుర్మార్గపు ఆలోచన చేస్తున్నారని మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ ఆరోపించారు. గురువారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కెటిఆర్ మంత్రిగా పనిచేసిండా సిఎం రేవంత్‌రెడ్డి అన్నట్లు సినిమా వాళ్ళతో తిరిగిండా? అను అనుమానం వ్యక్తంచేశారు. రోజు రోడ్లమీద కెటిఆర్‌హరీష్‌రావులు ఏదో హడావిడిచేయడం అని నిందించినారు. కెటిఆర్‌కు మంత్రిగా పనిచేసిండు కనీస జ్ఞానంలేదు ఆయనే కాగ్ అయ్యాడు అని ఎద్దేవాచేశారు. పదేళ్ళు మీ బావ, మీ అయ్య, నువ్వ, మీచెల్లి ప్రజలను మోసం చేశారు 11నెలలలో లక్ష కోట్లు అప్పుచేసిందని చెప్పడానికి కెటిఆర్‌కు సిగ్గుఉండాలి కేవలం 52వేల కోట్లు అప్పులు చేశామని ఆయన తెలిపారు. 11నెలలలో 50వేల ఉద్యోగాలు ఇచ్చాము మీరు చేసిన పాపాలకు దేవుడు మిమ్మల్ని ఉట్టిగా వదలడు ప్రజలు చెప్పులతో కొడుతారని హెచ్చరించారు. మీ పార్టీ ఉందో గంగల కలుస్తదో బిజెపిలో కలుపుతారో తెలియదని విమర్శించారు.

## ఇంటర్‌లో ఏ సబ్జెక్టు చదివినా ఏ డిగ్రీలోనైనా చేరొచ్చు

### కొత్త సంస్కరణలను తీసుకొచ్చిన యుజిసి

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) విద్యార్థులకు శుభవార్త అందించింది. ఇకపై ఇంటర్మీడియట్‌లో తాము చదువుకున్న సబ్జెక్టులతో సంబంధం లేకుండా డిగ్రీలో తాము అనుకున్న కోర్సులో చేరడానికి అవకాశం కల్పించింది. ఇంటర్‌లో ఆర్ట్స్ గ్రూప్ చేసిన వారు డిగ్రీలో తమకు నచ్చిన సైన్స్ గ్రూపుల్లో చేరడానికి అవకాశం కల్పిస్తూ యూజీసీ నిర్ణయం తీసుకుంది. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ గ్రూపులు తీసుకున్న వారే.. డిగ్రీలో బీఎస్సీ, బీజడ్‌సీ వంటి గ్రూపుల్లో చేరే అవకాశం ఉండేంది. అలాగే ఇంటర్ హెచ్ఈసీ తీసుకున్న వారు డిగ్రీలో బీకామ్‌లో చేరే అవకాశం లేకపోవడంతోపాటు.. ఇంటర్‌లో హెచ్ఈసీ, సీఈసీ గ్రూపులు చదవిన వారు డిగ్రీలో బీఎస్సీలో చేరడానికి అవకాశం ఉండేది కాదు.

అలాగే డిగ్రీలో కూడా ఇలాగే ఏ గ్రూపులో చేరితే అదే గ్రూపుకి చెందిన సబ్జెక్టుల్లో మాత్రమే పీజీలో చేరే అవకాశం ఉండేది.

అయితే ఇకపై అలా కాకుండా ఇంటర్‌లోని గ్రూపులు, సబ్జెక్టులతో సంబంధం లేకుండానే డిగ్రీలో కోర్సులు చేయడానికి.. అలాగే డిగ్రీలో చదివిన సబ్జెక్టులతో సంబంధం లేకుండా పీజీలో చేరడానికి అవకాశం కల్పించాలని యూజీసీ నిర్ణయం తీసుకుంది.

అయితే ఇందుకు సంబంధించి విద్యార్థి జాతీయ, యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించి ఉండాలని నిబంధన విధించింది. అలాగే డిగ్రీలోనూ వారు చేసిన కోర్సులతో సంబంధం లేకుండా పీజీలో కోర్సుల్లో చేరడానికి అవకాశం కల్పించనుంది. ఈ విధానాన్ని 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయడానికి యూజీసీ చర్యలు తీసుకోనుంది.

## తెలంగాణ ఇంటర్‌లాక్యుటరీ అప్లికేషన్.. విచారణకు స్వీకరించిన కెడబ్ల్యుడిటి

### ఎపి న్యాయవాదుల నుంచి వ్యతిరేకత

**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ -2 తెలంగాణ ఇంటర్‌లొక్యుటరీ అప్లికేషన్ విచారణకు స్వీకిరించింది. కెడబ్ల్యుడిటి-2 చైర్మన్ బ్రిజేష్‌కుమార్, సభ్యులు జస్టిస్‌లు రామ్ మోహన్‌రెడ్డి, తాళపత్రలతో కూడిన ధర్మాసనం గురువారం ఆంధ్రప్రదేశ్ సాక్షి ఎకెగోయల్ ను తెలంగాణ సీనియర్ న్యాయవాది సిఎస్ వైద్యనాథన్ ఆపరేషన్ ప్రోటోకాల్ సంబందించిన అఫిడవిట్ దాఖలు చేసిన సాక్షి ఎకె గోయల్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు, తెలంగాణకు అనుకూలంగా అఫిడవిట్ ఆధారంగా రూపొందించిన ప్రశ్నావళిలో 152,,157,160, 178,179,180,186,188 తదితర ప్రశ్నలకు తెలంగాణకు అను కూలంగా సాక్షి వాగ్మూలం ఉందని ఆంధ్రప్రదేశ్ పునర్వవ్యస్థీకర చట్టం అనుసరించి రెండు రాష్ట్రాల కృష్ణా పరివాహక ప్రాంతాలకు అనుగుణంగా నీటివాటాలు తేల్చుడానికి వెంటనే విచారణ చేపట్టాలని తెలంగాణ తరుపన న్యాయవాదలు కోరారు. తెలంగాణ ఐఎను ఒప్పుకోవద్దని ఎపి కోరింది. ట్రిబ్యునల్ అనుమతించిన ఐఎకు కౌంటర్ దాఖలు చేయాలని ఎపి కోరింది. ట్రిబ్యులన్ ప్రొసిడింగ్‌లను పొడిగించాలని ఎపి కోరిందని తద్వారా అవార్డును ముందుగానే ఖరారుచేయకూడని గంలో ఎపికి చేసిన కేటాయింపులు వీలైనన్ని ఎక్కువసంవత్సరాలు అనుభవించడానికి అనధికార నిర్మాణాలకు నీటిని కేటాయింపులు చేసుకోవడానికి ఇలా జాప్యంచేస్తున్నదని తెలంగాణ ఆరోపించారు. ఎలాంటి జాప్యం లేకుండా విచారణ కొనసాగిచాలని తెలంగాణ ట్రిబ్యునల్‌ను అభ్యర్థించారు. అభ్యర్థనలు క్రాస్‌ఎగ్జామినేషన్ పరీక్షలు ముగిన తర్వాత తుదివాదనలు జరుగాల్సి ఉండటం సాధారణ అచారం అని తెలంగాణ వాదనలు ప్రారంభించాడానికి అవకాశం ఇవ్వాలని కోరారు. కెడబ్ల్యుడిటి విచారణకు ప్రభుత్వ సలహాదారు ఆధిత్యనాథ్, సిఎస్ వైద్యనాథన్, సినియర్ న్యాయవాది రవీందర్‌రావు, కిష్వేందర్‌వోహ్రా, ఐఎస్‌డబ్ల్యుఆర్, హైడ్రాలజీఇ నిపుణుడు ఇంజనీర్ చేతన్ పండిట్‌హాజరైనారు ఎపి తరుపన జయదీప్‌గుప్తా, ఉమపతి, ఐఎస్‌డబ్ల్యు ఆర్ యూనిట్ ఇంజినీర్లు హాజరయ్యారు.

## షెడ్యూల్ ప్రకారమే టిజిపిఎస్‌సి పరీక్షలు

### భయంతో కాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలి

### తప్పులు చేసే వారిని క్షమించేది లేదు

### టిజిపిఎస్‌సి చైర్మన్‌గా బుర్రా వెంకటేశం బాధ్యతల స్వీకరణ



**హైదరాబాద్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జారీ చేసిన నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్షలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న విశ్రాంత ఐఎఎస్ అధికారి బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. నిరుద్యోగులు పరీక్షల షెడ్యూల్‌పై ఎటువంటి అపోహాలు పెట్టుకోవద్దని వివిధ పోటీ పరీక్షలను భయంతో కాకుండా ధైర్యంగా రాయాలని సూచించారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ)తో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుందని.. కమిషన్‌పై పూర్తి విశ్వాసాన్ని తిరిగి తీసుకు రావడానికి కృషి చేస్తామని తెలిపారు. టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం గురువారం కమిషన్ ఆఫీసులో బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు, సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పోటీ పరీక్షల నిర్వహణ ప్రక్రియను వేగవంతం చేస్తామని, ఎడ్యుకేషన్ లో ఉన్న సమయంలో 60 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేస్తామని గుర్తు చేశారు.

ప్రతీ పరీక్షను ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తామని.. పరీక్షలు ప్రశాంతంగా, విశ్వాసభరితంగా రాసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అభ్యర్థులు, నిరుద్యోగులకు న్యాయం చేసేందుకు మూడున్నర యేళ్ల సర్వీస్‌ను వదులుకుని టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినట్టు తెలిపారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలు లేకుండా పరీక్షలు రాయాలన్నారు. టీజీపీఎస్సీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా అంటే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించిన ఆయన.. అటువంటి సమాచారం కమిషన్‌కు ఇచ్చేందుకు ప్రత్యేక ఫోన్ నంబర్ కూడా కేటాయిస్తామని ప్రకటించారు. టీజీపీఎస్సీకి స్వయం ప్రతిపత్తి ఉందని, ఎవరికీ భయపడకుండా పని చేస్తామని బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు.

కమిషన్‌లో ఎవరూ తప్పులు చేసినా ఉపేక్షించబోమన్నారు. తాను నిన్నటి వరకు విద్యాశాఖలో ఉండటం వల్ల ప్రశ్నల తయారీపై మంచి అవగాహన సాధించానని, పోటీ పరీక్షల్లో వచ్చే ప్రశ్నల్లో తప్పులు లేకుండా చూస్తామని తెలిపారు. ఈ పదవిలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని.. తాను కూడా పోటీ పరీక్షలకి ప్రిపేర్ అయ్యే సమయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ కరెక్ట్‌గా పనిచేయడంతోనే తనకు ఉద్యోగం వచ్చిందని గుర్తు చేసుకున్నారు.

# 'ఏ రోజైతే చూశానో నిన్ను' షూటింగ్ షురూ

మహేష్ బాబు, నాగార్జున, రవితేజ వంటి ప్రముఖ కథానాయకులతో ఎన్నో విజయవంతమైన సినిమాలను అందించిన ఇనావర్స్ సినిమా ఫ్యాక్టరీ మరియు రాస ఎంటర్టైన్మెంట్ సంయుక్తంగా రూపొందిస్తున్నా నూతన చిత్రం ఏ రోజైతే చూశానో నిన్ను. ఈ చిత్రం ద్వారా ఇద్దరు బాలనటులు నూతన నాయకానాయికలు పరిచయమవుతుండటం విశేషం. స్క్రీన్‌ప్లే మరియు విజువల్ ఎఫెక్ట్స్ లో సుపరిచితుడైన రాజు బొనగాని దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఏ రోజైతే చూశానో నిన్ను చిత్రం ద్వారా చెక్, బుర్రకథ, రంగ రంగ వైభవంగా వంటి సినిమాల్లో చైల్డ్ హీరోగా



నటించి మెప్పించిన భరత్ రామ్ హీరోగా పరిచయ మవుతు న్నాడు. అలాగే ఈ చిత్రం ద్వారా ఒక యువ ప్రతిభావంతురాలను హీరోయిన్‌గా పరిచయం చేస్తున్నారు. చార్లీ 777, జాగ్వార్‌లాంటి పలు కన్నడ చిత్రాల్లో నటించి బాలనటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఐశ్వర్య గౌడ ఏ రోజైతే చూశానో నిన్ను చిత్రం ద్వారా తెలుగు తెరకు హీరోయిన్‌గా పరిచయమవుతోంది. ఈవిషయాన్ని తాజాగా నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఈ డిసెంబర్‌నెలలోనే ఏ రోజైతే చూశానో నిన్ను షూటింగ్ ప్రారంభంకానుంది. భరత్ రామ్,ఐశ్వర్య గౌడలను హీరో హీరోయిన్లుగా పరిచయం చేస్తూ రూపొందిస్తున్న ఈ చిత్రం, అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చేలా ఉంటుందని చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

# నందమూరి తనయుడితో ఆదిత్య 369 సీక్వెల్



లెజెండరీ యాక్టర్ నందమూరి బాలకృష్ణ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్, కమాండింగ్ స్క్రీన్ ప్రెజెన్స్‌కు చిరునామా. సంగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించిన 1991 సైన్స్ ఫిక్షన్ ఆదిత్య 369 ఎన్‌బికె ఐకానిక్ చిత్రాలలో ఒకటి. శ్రీ కృష్ణ దేవరాయలుగా బాలకృష్ణ పాత్ర ప్రేక్షకులపై చెరగని ముద్ర వేసింది. ఈ చిత్రం ఎవర్ గ్రీన్ క్లాసిక్. ఒక ఎక్స యిటింగ్ డెవల ప్మెంట్‌లో డిసెంబర్ 6, 2024న ప్రసారం కానున్న అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బికె (సీజన్ 4) ఆరవ ఎపిసోడ్ సందర్భంగా బాలకృష్ణ ఆదిత్య 369కి సీక్వెల్‌ను అనౌన్స్ చేశారు. ఆదిత్య 999 మ్యాక్స్ పేరుతో ఈ సీక్వెల్ అఫీషియల్ గా వర్క్ లో వుంది. ఈ మోస్ట్ అవైటెడ్ టైమ్‌ట్రావెల్ సాగాలో నెక్స్ట్ చాప్టర్ కోసం అభిమానుల్లో ఎక్స యిట్మెంట్‌ని క్రియేట్ చేసింది. ఆదిత్య 999 మ్యాక్స్‌లో బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ లీడ్ రోల్‌లో నటించనున్నారు. బాలకృష్ణ స్క్రిప్ట్‌లో నిమగ్నమై ఉన్నారు. సీక్వెల్ మోడరన్ సినిమాటిక్ ఎలిమెంట్స్‌ని యాడ్ చేస్తూ లెగసీని ముందుకు తీసుకెళుతోంది. అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బికె అప్ కమింగ్ ఎపిసోడ్‌లో బాలకృష్ణ తన ఆదిత్య 369 అవతార్‌లో కనిపిస్తారు, సీక్వెల్ గురించి మరిన్ని వివరాలను వెల్లడించడంతో పాటు ఆదిత్య 999 మ్యాక్స్ మేకింగ్ సంబంధించిన ప్రత్యేక గ్లింప్స్ అందిస్తుంది. డిసెంబరు 6, 2024న ఎపిసోడ్ ఆహాలో ప్రసారం అవుతోంది, బాలకృష్ణ, అతిధులు నవీన్ పోలిశెట్టి, శ్రీలీలతో కాండిడ్ మూమెంట్స్‌ని ప్రామిస్ చేస్తుంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆదిత్య 999 మ్యాక్స్‌లోని అన్ని ఇన్ సైడ్ డీటెయిల్స్ కోసం ఈ ఎక్స యిటింగ్ ఎపిసోడ్‌ని మిస్ అవ్వకండి.

# అందంతో కనువిందు చేస్తున్న శ్రద్ధ శ్రీనాథ్



ప్రస్తుతం తెలుగులో ఇతర భాషల నుంచి వచ్చిన ముద్దుగుమ్మలు ఎంతోమంది ఉన్నారు. అలాంటి వారిలో శ్రద్ధా శ్రీనాథ్ ఒకరు. యూటర్న్ మూవీతో శ్రద్ధాశ్రీనాథ్ కెరీరే మారిపోయింది. తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ దేశవ్యాప్తంగా ఫేమస్ అయ్యింది. అలా కన్నడలో బ్యాక్ టు బ్యాక్ అవకాశాలు దక్కించుకుంటూ తమిళ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది శ్రద్ధా శ్రీనాథ్. తమిళంలో కూడా కన్నడ లాగానే పేరు సంపాదించుకుంది. అప్పుడే తనకు జెర్సీతో తెలుగులో డెబ్యూ చేసే అవకాశం లభించింది. శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్‌గా తన కెరీర్ ప్రారంభించి ఇంకా పదేళ్లు కూడా అవ్వ లేదు. అయినా అప్పుడే సౌత్‌లో ఎన్నో సినిమాల్లో నటించి ఫేమ్ దక్కించుకుంది. సినిమాల్లో మాత్రమే కాదు, సోషల్ మీడియాలో కూడా శ్రద్ధా శ్రీనాథ్ చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా ఒక బ్లూ డ్రెస్‌లో ఫోటోలు షేర్ చేసింది.

# 29వ యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్

ప్రపంచంలోని వివిధ జాతులు, భాషలు, సంస్కృతులు, భావోద్వేగాలను తెలుసుకునేందుకు ఫిల్మ్ ఫెస్టివల్స్ ఎంతగానో దోహదం చేస్తాయని పలువురు వక్తలు అన్నారు. 29వ యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్ హైదరాబాద్ ఫిలిం క్లబ్ నిర్వహణలో డిసెంబర్ 6 నుండి 15 వరకు పది రోజులపాటు హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్ ప్రివ్యూ థియేటర్‌లో జరగనున్నది. ఈ సందర్భంగా స్థానిక శ్రీ సారధీ స్టూడియోస్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో పాల్గొన్న తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ భాషలకు చెందిన ఫిల్మ్ ఫెస్టివల్స్ రెగ్యులర్‌గా జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలాంటివాటికి తెలుగు చలనచిత్ర పరిశ్రమ సహకారంతో పాటు ముఖ్యంగా ప్రభుత్వ సహకారం అత్యంత ఆవశ్యకం. ఎలాంటి వాటికి సహకారం అందించాలన్న ఆలోచన తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ చేస్తే బావుంటుంది. ఇంతవరకు వారు ఆ దిశగా ఎలాంటి ప్రయత్నం చేస్తున్నట్లు కనిపించలేదు. మా దర్శకుల సంఘం తప్పకుండా ఫిల్మ్ ఫెస్టివల్స్‌కు మా వైపు నుంచి సంపూర్ణ సహకారం అందిస్తాం అని అన్నారు. మరో అతిథిగా పాల్గొన్న సీనియర్ దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ, గతంలో ఎన్.టి. రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రభుత్వ సారధ్యంలో జరిపిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవం నభూతో నభవిష్యతి అన్నట్లు జరిగింది. ప్రైవేట్ సంస్థ అయినప్పటికీ హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, గత యాభై ఏళ్లుగా అంకిత భావంతో వివిధ దేశాలకు చెందిన సినిమాలను తీసుకుని వచ్చి, ఫిలిం ఫెస్టివల్స్ రెగ్యులర్‌గా నిర్వహిస్తూనే ఉంది. ఈ కోవలోనే రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఫిల్మ్ ఫెస్టివల్స్ నిర్వహణకు పూనుకోవాలి అనిఅన్నారు. హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ ప్రెసిడెంట్ కె.వి.రావు మాట్లాడుతూ,



ఈ నెల 6వ తేదీ నుంచి 15వ తేదీ వరకు పది రోజుల పాటు హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో యూరోపియన్ యూనియన్‌లోని వివిధ దేశాలకు చెందిన 29 భాషల్లో అవార్డులు గెలుచుకున్న 24 చిత్రాలను ప్రదర్శిస్తాం. ఐరోపా సినిమాటిక్ విండోను అందించడం, ఖండంలోని అత్యుత్తమ చిత్రాలను ప్రదర్శించడం, క్రాస్‌కల్చరల్ అవగాహన పెంపొందించడం కోసం ఈ ఫెస్టివల్ ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ సెక్రటరీ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, మా ఫిల్మ్ క్లబ్ 50 ఏళ్ళు పూర్తి చేసుకుని, ఈ యేడాది గోల్డెన్ జూబిలీ ఇయర్‌లోకి ప్రవేశించింది. మేము నిర్వహిస్తున్న ఏడవ యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఇది. ఫెస్టివల్స్ నిర్వహణలో మాకు శ్రీ సారధీ స్టూడియోస్ అందిస్తున్న సహకారం మరువలేనిది. ఈ ఫెస్టివల్ లోని అన్ని చలనచిత్రాలు ఆంగ్ల ఉపశీర్షికలను కలిగి ఉంటాయి. ఎలాంటి డెలిగేట్ పాస్ లు లేకుండా ప్రేక్షకులకు అందరినీ ఆహ్వానిస్తున్నాం. ఈ ఫిల్మ్ ఫెస్టివల్ లైనప్‌లో లా చిమెరా, బాన్, జిమ్స్ స్టోరీ, యానిమల్, యాన్ ఐరిష్ గుడ్‌బై, అఫైర్, రిస్టోర్ పాయింట్ వంటి మరెన్నో ప్రశంసలు పొందిన చిత్రాలు ఉన్నాయి అని అన్నారు. హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ ఫిల్మ్ ఫెస్టివల్స్ కు స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందని, ఇదే ప్రెస్ మీట్‌లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ సోదరుడు, కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ ప్రెసిడెంట్ పొన్నం రవిచంద్ర, తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ సెక్రటరీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

## అవనీత్ కౌర్ నయా లుక్



# కన్నడ హీరో రిషబ్ శెట్టి 'కాంతార'

కన్నడ హీరో రిషబ్ శెట్టి కాంతార చిత్రంతో ఒక్కసారిగా ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేశాడు. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలవడమే కాకుండా వసూళ్ల పరంగా కూడా సాలిడ్‌కలెక్షన్స్ రాబట్టింది. ఇక ఇప్పుడు కాంతార2తో మరోసారి ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు క్రియేట్ చేసేందుకు రిషబ్ శెట్టి రెడీ అవుతున్నాడు. దీంతో పాటు ఆయన తెలుగులో జై హనుమాన్ మూవీలో కూడా నటిస్తున్నాడు. ఇలా పాన్ ఇండియా చిత్రాలతో సందడి చేయబోతున్న రిషబ్ శెట్టి, ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్టును అనౌన్స్ చేశాడు. ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించేందుకు రిషబ్ శెట్టి సిద్ధమయ్యాడు. ఈ సినిమాను సందీప్ సింగ్ డైరెక్ట్ చేయనున్నాడు. ఈ మేరకు అనౌన్స్‌మెంట్ పోస్టర్‌తో అందరినీ అవాక్కయ్యేలా చేశాడు రిషబ్‌శెట్టి. ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్టులో రిషబ్ శెట్టి శివాజీ మహారాజ్ పాత్రలో ఎలాంటి యాక్షన్ను తీసుకొస్తాడా అని అభిమానులు ఆసక్తిగా చూస్తున్నారు.



హీరో రిషబ్ శెట్టి

# దీపక్ సరోజ్ కొత్త చిత్రం ప్రారంభం

ఎన్నో సినిమాలలో బాల నటుడిగా అలరించి సిద్ధార్థ రాయ్ సినిమాతో హీరోగా మారి ప్రేక్షకులను అలరించాడు దీపక్ సరోజ్. ఆయన హీరోగా రొమాంటిక్ కల్ట్ లవ్ స్టోరీ జానర్ సినిమా ప్రారంభమైంది. శ్రీ లక్ష్మీనరసింహ ఆర్ట్స్ ప్రొడక్షన్ నెంబర్ వన్ సినిమా పూజా కార్యక్రమాలతో వైభవంగా ప్రారంభమైంది. హరీష్ గదగాని దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రంతో తన్నీరు హరిబాబు నిర్మాతగా మారుతున్నారు. దీక్షిక, అనైరా హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రంలో రఘుబాబు, హైపర్ ఆది, సత్య, యూట్యూబర్ పుంజు, యాదమ్మ రాజు, రచ్చ రవి వంటి వారు ఇతర కీలక పాత్రలలో నటిస్తున్నారు. అతిరధ మహారధుల సమక్షంలో ఈ చిత్రాన్ని సినిమా ఆఫీసులో వైభవంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దర్శకులు వేణు ఊడుగుల, ప్రదీప్ మద్దాలి, కమిటీ కుర్రాళ్ళు ఫేమ్ యదు వంశీ, క ఫేమ్ సుజిత్ సందీప్, సందీప్ సరోజ్, భరత్ పెద్దగాని, ఉదయ్ శర్మ, వంశీ చాగంటి, హైపర్ ఆది, రచ్చ రవి హాజరయ్యారు. పూజా కార్యక్రమాల అనంతరం ఈ సినిమా స్క్రిప్ట్‌ని ప్రదీప్ మద్దాల, యదువంశీ అందించగా వేణు ఉడుగుల క్లాప్ కొట్టారు. సుజిత్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా ఫస్ట్ షాట్‌కి సందీప్ డైరెక్షన్ చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ అందరికి నమస్కారమండి, ఈ పూజా కార్యక్రమం కొచ్చినందుకు అందరికీ కృతజ్ఞతలు. నా పేరు హరీష్ ఇది నా మొదటి సినిమా. కథచెప్పగానే నిర్మాత వెంటనే మొదలు పెడదాం అన్నారు. ఆయనకు జీవితాంతం రుణపడిఉంటా. ఈకథ ఒప్పుకున్నందుకు మా హీరో దీపక్, హీరోయిన్ అనైరా ఇద్దరికీ థాంక్స్ చెబుతున్నాను. ఇక్కడికి వచ్చిన గెస్టులు వేణుకి, వంశీకి, సందీప్ సుజిత్‌కు, ప్రదీప్‌కి చాలా థాంక్స్. ఇది కంప్లీట్ లవ్ జానర్ సినిమా. రొమాంటిక్ కాల్ టు లవ్‌స్టోరీగా ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. జనవరిలో మొదలు పెట్టి ఏప్రిల్ లో ముగించాలని ప్లాన్ చేస్తున్నాము. ఆశీర్వదించడానికి వచ్చిన అందరికీ చాలా థాంక్స్ ఉన్నారు. హీరో దీపక్ సరోజ్ మాట్లాడుతూ గుడ్‌మార్నింగ్ అందరికీనమస్కారం నాన్నోయ్ రైలుతెమ్మన్నాను తెచ్చావా? అన్న ఆఅబ్బాయిని నేనే. సిద్ధార్థ రాయ్ సినిమాకి మంచి రెసెప్షన్ ఇచ్చారు. నా పేరు దీపక్ సరోజ్.నాన్న రైలు డైలాగు ఎప్పుడూ ఎందుకు చెబుతానంటే.. నేను ఆ డైలాగ్ ద్వారానే తెలుగు ప్రేక్షకుల మనసుల్లో నిలిచి పోయాను. ఈ సినిమా డైరెక్టర్ హరీష్ ఒక మంచి ప్రేమ కథతో వస్తున్నారు. నేను మంచి కథకోసం చూస్తున్న ప్పుడు ఈ కథ విన్నాను నేను కచ్చితంగా చెప్పాల్సిన కథ అనిపించింది. టీం కూడా చాలా మంచి టీం అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. అనూప్ రూబెన్స్ ఇప్పటి వరకు ఎంత మంచి సంగీతం ఇచ్చారో మనకు తెలుసు. ఆయన నా సినిమాకి సంగీతం అందించడం నా అదృష్టం. మా నిర్మాత హరిబాబు ఇది మొదటి సినిమానే అయినా ఆయన చాలా కాలం ఇక్కడ ఉంటారని నాకు అనిపించింది.



# సమంత ఆసక్తికర పోస్ట్

పిఎం సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉండే సమంత, తాజాగా చేసిన ఇన్‌స్టా పోస్ట్‌లు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూనే ఉన్నాయి. అందులోనూ నాగచైతన్య వివాహం సమయంలో ఆమె సోషల్ మీడియాలో ఎలా స్పందించినా కూడా హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. ఇక లేటెస్ట్‌గా ఆమె మరో ఆసక్తికరమైన పోస్ట్ చేయడం కూడా ట్రెండ్ అవుతోంది. ఇటీవల తన వదిన నికోల్ జోసఫ్ పెట్టిన పోస్ట్‌ను సమంత షేర్ చేశారు. ప్రపంచంలో మంచి వదినలు కూడా ఉంటారు. మా వదినను ఎప్పటికీ ప్రేమిస్తాను అనే నికోల్ మాటల్ని షేర్ చేసిన సమంత లవ్ యూ అంటూ స్పందించారు. ఈ ఏడాది సెప్టెంబరులో జరిగిన సోదరుడు డేవిడ్ వివాహ వేడుకలో సమంత పాల్గొని ఎంతో సంతోషంగా కనిపించింది. పుష్ప 2 బాస్ డైలాగ్ మార్చేశారు..! ఇన్‌స్టాగ్రామ్‌లో స్టైలీ ఫొటోలతోపాటు, స్ఫూర్తిమంతమైన పోస్టులు షేర్ చేయడం సమంతకు కొత్తేం కాదు. తాజాగా, సిటడెల్: హనీ బన్నీ టీమ్‌తో పనిచేసిన అనుభవాన్ని పంచుకున్నారు. ఇంత గొప్ప టీమ్‌తో కలిసి పని చేయడం నిజంగా గొప్ప గౌరవం, అంటూ రాజ్ అండ్ డీకేతో పని చేయడం తనకు ప్రేరణనిచ్చిందని తెలిపారు. ఈ సిరీస్ ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వేదికగా ప్రసారం అవుతోంది. అలాగే సమంత మరో ఆసక్తికరమైన వీడియోను షేర్ చేశారు. అబ్బాయి, అమ్మాయి మధ్య జరిగిన కుస్తీ పోటీలో అబ్బాయిని ఓడించిన అమ్మాయి వీడియోను షేర్ చేస్తూ ఈ అమ్మాయిలాగా పోరాడండి అనే క్యాప్షన్ ఇచ్చారు. ఈ వీడియో అభిమానుల మధ్య వైరల్ అవుతూ చర్చనీయాంశంగా మారింది. ప్రత్యేకంగా సమంత పోరాటభావం, ఆత్మ విశ్వాసం గురించి అభిమానులు ప్రశంసిస్తున్నారు. గేమ్ ఛేంజర్ టికెట్స్ విషయంలో ఏం చేస్తారో? సమంత తన తండ్రిని కోల్పోయిన బాధలో ఉన్నప్పటికీ, ఆ సందర్భంలో తండ్రి చెప్పిన ప్రేరణాత్మక మాటలు తన జీవితంపై ఎంతో ప్రభావం చూపాయని చెప్పిన సమంత, నటిగా రాణించిన తర్వాత తల్లిదండ్రులు తనపై గర్వించారని గుర్తుచేశారు. ఈ విషాదం మధ్య తన ప్రాజెక్టులతో ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం సమంత వెబ్‌సిరీస్‌లు, సినిమాలతో బిజీగా ఉన్నారు. సిటడెల్: హనీ బన్నీ రిలీజ్ కాగా, మా ఇంటి బంగారం సినిమా కోసం సిద్ధమవుతున్నారు. అలాగే, రక్త్ బ్రహ్మాండ అనే మరో వెబ్‌సిరీస్‌పై కూడా ఆమె పని చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులు సమంత కెరీర్‌కు మరింత బూస్ట్ ఇవ్వనున్నాయి.



# 'వికటకవి' సిరీస్‌ను ఆదరిస్తోన్న ప్రేక్షకులకు ధన్యవాదాలు

డిఫరెంట్ కంటెంట్‌తో వెబ్ సిరీస్, సినిమాలతో ప్రేక్షకులను మెప్పిస్తోన్న ఓటీటీ జీ5. ఈమాధ్యమం నుంచి సరికొత్త వెబ్ సిరీస్ వికటకవి నవంబర్ 28 నుంచి స్ట్రీమింగ్ అవుతోన్న సంగతితెలిసిందే. నరేష్ అగస్త్య, మేఘా ఆకాష్ ప్రధాన పాత్రల్లో ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్.ఆర్.టి.ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్రొడ్యూసర్ రామ్ తాళ్లూరి ఈ సిరీస్‌ను నిర్మించారు. డైరెక్టర్ ప్రదీప్ మద్దాలి దీనికి దర్శకత్వం వహించారు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌తో రూపొందుతోన్న మొట్ట మొదటి డిటెక్టివ్ వెబ్ సిరీస్ ఇదే. విడుదలైన కొన్ని గంటల్లోనే సిరీస్ 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ సాధించటం విశేషం. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సక్సెస్‌మీట్‌లో, దర్శకుడు ప్రదీప్ మద్దాలి మాట్లాడుతూ, వికటకవి సిరీస్‌ను ఆదరిస్తోన్న ప్రేక్షకులకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ సిరీస్ అప్పుడే 100 మిలియన్స్ స్ట్రీమింగ్ మినిట్స్‌ను రీచ్ కావటం చాలా సంతోషాన్నిచ్చింది. ఈ జర్నీలో నాకు అండగా నిలిచిన జీ5 టీమ్‌కు థాంక్స్. అలాగే మా రైటర్ తేజకి, నా టీమ్‌కు థాంక్స్. వికటకవి సిరీస్‌ను డైరెక్ట్ చేయాలనుకున్నప్పుడు మేకర్స్ అనుకున్న ఔట్ పుట్‌ను ఎక్కడా తగ్గనీయకుండా అనుకున్న బడ్జెట్‌లో సిరీస్‌ను పూర్తి చేయటానికి అందరూ ఎంతో సపోర్ట్ చేశారు. మా సినిమాటోగ్రాఫర్ షోయబ్, ఎడిటర్ సాయి బాబు, కాస్ట్యూమ్ డిజైనర్ గాయత్రి, ప్రొడక్షన్ డిజైనర్ కిరణ్, వి.ఎఫ్.ఎక్స్ నాగుగారికి అందరికీ థాంక్స్ అన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సాగర్ మాట్లాడుతూ వికటకవి సిరీస్‌ను ఓ డిఫరెంట్‌గా రాసిన మా రైటర్ తేజ దీనికి తొలి హీరో. తను మూడేళ్లు ఈ కంటెంట్ కోసమే ఆలోచిస్తూ ఉండేవాడు. తను రాసిన దాన్ని సిల్వర్ స్క్రీన్‌పై అలాగే తీసుకొచ్చి ప్రాణం పోసిన వ్యక్తి దర్శకుడు ప్రదీప్‌గారు. ప్రొడక్షన్ వేల్యూస్ అంటే ఎస్.ఆర్.టి అని మరో సారి వికటకవి ప్రూవ్ చేసింది. మేమేంటో ప్రూవ్ చేసుకునే అవకాశం ఇచ్చిన జీ5 యాజమాన్యానికి థాంక్స్ అన్నారు. నిర్మాత రజనీ తాళ్లూరి మాట్లాడుతూ తేజ రాసిన కథ నచ్చడంతో జీ5 వంటి పెద్ద సంస్థ ముందుకొచ్చింది. సపోర్ట్ చేసిన యాజమాన్యానికి సందర్భంగా స్పెషల్ థాంక్స్. ప్రదీప్ మద్దాలి చాలా ప్లానింగ్‌తో, కాన్ఫిడెంట్‌గా పూర్తి చేశారు. నరేష్ అగస్త్య డౌన్ టు ఎర్త్ పర్సన్. రఘు కుంచెగారు చక్కటి రోల్ చేస్తున్నారు. సపోర్ట్ చేసిన ఎంటైర్ టీమ్‌కు థాంక్స్ అన్నారు. హీరో నరేష్ అగస్త్య మాట్లాడుతూ, జీ5 వారు నిర్మించిన పసుపు కుంకుమ సీరియల్‌తో నా కెరీర్ 2013లో స్టార్ట్ అయ్యింది. ఈ 11 ఏళ్ల ప్రయాణం మరచిపోలేను. అలాగే ఎస్ఆర్‌టి బెస్ట్ ప్రొడక్షన్ హౌస్. నటీనటులతో పాటు మంచి టెక్నికల్ టీమ్ కూడా కుదిరడటంతో మంచి కంటెంట్ ఉన్న సిరీస్‌ను ప్రేక్షకులకు అందించాం. ఇంత తక్కువ సమయంలోనే 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ సాధించటం చాలా ఆనందంగా ఉంది. వికటకవి సిరీస్‌ను ఆదరిస్తోన్న ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడ మాట్లాడుతూ వికటకవి సిరీస్ 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ రీచ్ కావటం ఓ టీమ్ మెంబర్‌గా ఎంతో సంతోషాన్నిస్తోంది. పని చేసే అవకాశం ఇచ్చిన



జీ5, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ వారికి, దర్శకుడు ప్రదీప్, రైటర్ తేజకు థాంక్స్. నరేష్ అగస్త్య టైటిల్ పాత్రను పోషించిన తీరు చక్కగా ఉంది. తనకు మాత్రమే సూట్ అయ్యే క్యారెక్టర్ అనేంత బాగా పాత్రలో ఒదిగిపోయారు. సపోర్ట్ చేసిన అందరికీ థాంక్స్ అన్నారు. రైటర్ తేజ దేశ్‌రాజ్ మాట్లాడుతూ తెలంగాణ డిటెక్టివ్ సిరీస్ రాసిన తొలి రైటర్ ఎవరంటే, నేనే రాశానని గర్వంగా చెప్పుకునేలా వికటకవి సిరీస్ ఉంది.

# పుస్తకాలే ఆమె నేస్తాలు




చదువుల వైపు ప్రోత్సహిం లైబ్రరీ కట్టించింది. అంత ఆలోచిస్తున్న ఆమెకు ఓనమాలే తెలియును. పైగా రైతు కూలీ ఆమె కర్ణాటకలోని మంటూడ రేవేల జనాభా ఉన్న చిన్న గ్రామమది. పైముడి స్కూలు మాత్రమే ఉంది. పైచదువులు కావాలంటే దూర ప్రయాణాలు చేయాల్సిందే. ఇంత మారు వెళ్లలేక, ప్రభుత్వోద్యోగాలకు ప్రయత్నిద్దామన్నా సరైన మెటీరియళ్లు కొనుక్కునే స్థోమత లేక చాలా మంది చిన్నచిన్న పిల్లలకు అంకితమైపోతున్నారు. ఇలాగైతే ప్రజలు, మన తల మారేదెటా? అందుకే లైబ్రరీ ఉంటే వాళ్లకి ప్రోత్సాహకరంగా అనుకుంటాం అనే గ్రామం పంచాయతీ ముందు ఉంచింది మల్లవ్వ కానీ వాళ్లు నిధులు లేమన్నారు. నావికామె నిరాశపడలేదు. రెండుసార్లు గ్రామపంచాయతీ సభ్యురాలిగా పనిచేసిన ఆమెకు దాన్ని ఉపయోగించింది. ఊళ్లో గుడికి సంబంధించి ఖాళీ స్థలముంది. గతంలో ఒక చెక్కగని కట్టించారు. అని ఖాళీగా ఉంది అది తనకిమ్మని అడిగింది. మల్లవ్వ ఆమె ఆలోచన విన్నవాళ్లు ఒప్పుకొన్నారు. తన సొంత డబ్బు రూ.1.2 లక్షలతోపాటు మరికొందరు దాతలనుంచి సేకరించిన నిధులతో మరో గది కట్టించింది. విద్యార్థులు కూర్చొని చదువుకునేలా తీర్చిదిద్దారు. చదువు పూర్తిచేసినవారు, వేరే ఊళ్లో స్థిరపడిన వారినుంచి మెటేరియట్ పుస్తకాలు సేకరించింది. తన కృషి ఫలించి ఈ ఏడాదే లైబ్రరీ అనుకూలంగా. పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న ఊరి పేద విద్యార్థులకు ఎంతగానో సాయ పడుతోంది. ఈమెకు ముగ్గురు పిల్లలు ఆర్థిక కారణాల రీత్యా వాళ్లు ఉన్నత చదువులు చదవలేకపోయారు. ఆ లోటు మనసులో ఉండిపోయింది. అందుకే తన ఇంట్లో అడుగుపెట్టిన కోడలిని చదువుపై ప్రోత్సహిస్తోందామె. అన్నట్టు ఈ లైబ్రరీ నిర్వహణ కోసం ప్రత్యేకంగా బృందాన్ని ఏర్పాటు చేసిందామె. అరచేతిలో టెక్నాలజీ ఉండగా పుస్తకాలు అవసరమేముంది అనేవారు చాలామంది. కానీ మొబైళ్లు ఎంత సమాచారమిచ్చినా... పుస్తక విలువను ఎవరూ తగ్గించలేదు అంటోన్న ఆమె ఆలోచనకూ పట్టుదలకూ ఆశ్చర్యపోతున్నారంతా. ఒక చదువులేని మహిళ దాని విలువను గుర్తించి ఇంతలా పాటుపడటం... అభినందించాల్సిందే కదూ!



# కళాకారుల శిక్షణ, రిహార్సల్ కోసం..

**సంస్థను పెట్టడం ఎవరివల్ల అవుతుందేమో కానీ, వ్యవస్థ నిర్మించడానికి మాత్రం తలోచేయి వేయాల్సిందే. నాటక రంగానికి సంబంధించి అలాంటి వ్యవస్థను నిర్మించేందుకు. ప్రయత్నించారు హారిక వేదుల, అందుకోసం 'మనం' అంటూ కళాకారుల్లో స్ఫూర్తి నింపుతున్నారు. ఇంతకీ ఆమె ఎందుకు చేస్తున్నారంటే...**

నాది ఇంజినీరింగ్ నేపథ్యం. అమెరికా వెళ్లి ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్‌లో ఎం.ఎస్. చేశా. మార్కెటింగ్ ఇంటెలిజన్స్‌లో అనలిస్ట్‌ల ఉద్యోగం చేశా. కానీ ఆ కెరియర్ సంతృప్తినివ్వలేదు. ఎందుకంటే, నా ఆలోచనలన్నీ నాటకరంగం చుట్టూ తిరిగేవి. దాంతో ఏడాదికే ఉద్యోగం మానేసి తిరిగి ఇండియా వచ్చా. నాటక రంగంలోకి పూర్తి స్థాయిలో అడుగుపెట్టా. 2010 నుంచీ ఇందులోనే కొనసాగుతున్నా. నటిగా మొదలుపెట్టి... రచన, దర్శకత్వం, ఇప్పుడు నిర్మాతగానూ మార. 'డ్రామాణన్' నాటక బృందంలో సభ్యురాల్ని. 'పాష్ పోరీస్' పేరుతో 2016లో వచ్చిన ఒక వెబ్ సిరీస్‌లోనూ నటించా. నాకో పాప... తనకు అయిదేళ్లు. పిల్లలకు మ్యాథ్స్, సైన్స్ చదువులు అవసరమే. వాటితోపాటే సృజనాత్మకత ఉంటే వారిలోని అనవసర భయాలూ, అనుమానాలూ చాలావరకూ పోతాయి. చాలా చిన్న వయసులోనే ఈ రంగంలోకి వస్తే వ్యక్తిగత జీవితంలో, కెరియర్‌లో ఉన్నతంగా ఎదగగలరు కూడా. అందుకు నేనే ఉదాహరణ.

వైజాగ్లో పుట్టిన నేను... మధురై, జాంబియా(ఆఫ్రికా)ల్లో పెరిగా, నాకు చాలా బిడియం, నలుగురిలో కలిసేదాన్ని కాదు. నేనేమీ చేయలేనను కునేదాన్ని. కానీ స్కూల్లో నాటకాలవైపు ప్రోత్సహించారు. అలా ఓసారి ఆడిషన్సివెళ్తే... ప్రధాన పాత్ర చేసే అవకాశం వచ్చింది. దానికి బహుమతీ వచ్చింది. అప్పట్నుంచీ నా ప్రవర్తన మారింది. మా పాప భవిష్యత్తు గురించి ఆలోచించినప్పుడు హైదరాబాద్‌లో సృజనాత్మక రంగాలను ప్రోత్సహించడానికి నిర్ణయానికి వచ్చా. అందుకోసం వి అజ్ కలెక్టివ్ను 2023లో ప్రారంభించా. ముందుగా నాకు పరిచయం ఉన్న నాటక రంగంతో దీన్ని మొదలుపెట్టా.

అలా ప్రారంభమైందే ఖిమనం థియేటర్ ఫెస్టివల్. పదేళ్ల కిందట నాకు ఎలాంటి అవకాశాలంటే బావున్ననుకునేదాన్నో....

దీనిద్వారా వాటిని కల్పిస్తున్నా.


**నెలరోజుల పండగ...** 'మనం'తో నాటక రంగంపై ఆసక్తి ఉండే వ్యక్తులను ఒక దగ్గరకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాను. నాటకం అంటే నటులు, దర్శకులే కాదు. రచయితలు, గాయకులు, సంగీతం అందించేవాళ్ళు, లైట్, స్టేజ్ సెట్ చేసేవాళ్లు ఎందరో ఉంటారు. ప్రతి ఒక్కరికీ వీటిలో ఏదో ప్రతిభ ఉంటుంది. దాన్ని బయటపెట్టేలా స్ఫూర్తి నింపడమే 'మనం' ఉద్దేశం. ఏదో ఒకరోజు నాటకం ఉంటే వస్తారు. చూస్తారు, వెళ్తారు. కానీ మేం నెలరోజులపాటు దీన్ని చేస్తుంది. నాటకాలతోపాటు వర్క్‌షాపు్లు, ప్యానల్ డిస్కషన్లు పెడుతున్నాం. దాంతో చర్చ మొదలవుతుంది. అనుబంధాలు పెరుగుతాయి. అప్పుడే ఆసక్తుల్ని స్వేచ్ఛగా చెప్పగలరు. 'కలిసి చూద్దాం. కలిసి చేద్దాం. మాట్లాడదాం...' అనేలా 'మనం'ను తీర్చిదిద్దాం. వయసు, భాష, ఆడమగా తేడాలేవీ అందర్నీ కలిపేలా చేస్తున్నాం. హైదరాబాద్ చిల్డ్రన్స్ థియేటర్ ఫెస్టివల్ వాళ్లనీ దీన్లో భాగం చేశాం. ఆల్మండ్ హౌస్ ఫౌండేషన్ దీనికి మద్దతిస్తోంది. ఈసారి టుగెదర్ వి బిలాంగ్ అనే దీన్ని తెచ్చాం. ఆడవాళ్లూ, మగవాళ్లూ ఒకరి గురించి మరొకరు ఎలా ఆలోచిస్తారు. ఏట మాట్లాడుకుంటారు.. ఈ థీమ్డ్ ఈసారి నాటకాలు ఉండేలా రూపొందించాం. కన్నడ, హిందీ. ఇంగ్లిష్.. ఇలా భిన్న భాషలూ, ప్రాంతాలకు చెందిన ప్రదర్శనలు ఉన్నాయి.

నగరవ్యాప్తంగా పలు వేదికలపై నవంబరు 15 నుంచి డిసెంబరు 15 వరకూ వివిధ తేదీల్లో వీటిని ప్రదర్శిస్తున్నాం. ప్రాజెక్ట్ డార్లింగ్, ఊర్మిళ, షికార్, హి, ద ఘోస్ట్ ఆఫ్ ది మోంటైన్స్... లాంటి నాటకాలు ఈసారి ఉన్నాయి.మొదటి ఎడిషన్‌కి స్పందన బాగా వచ్చింది. ఈసారి కూడా అన్ని వయసులవాడూ పెద్ద ఎత్తున వస్తున్నారు. స్థానికంగా అద్భుతమైన నాటకాన్ని అభివృద్ధి చేయాలనే మా ప్రయత్నం. ఖివి అజ్ హౌస్ఖి పేరుతో బంజారాహిల్స్‌లో ఒక వేదిక తెస్తున్నాం. ఇక్కడ శిక్షణకు, రిహార్సల్ చేయడానికి, ప్రదర్శనలు ఇవ్వడానికి... అవకాశం ఉంటుంది. దీన్ని కళాకారులు కేరాఫ్ అడ్రస్. మార్చాలనేది నా లక్ష్యం.

**ఓ చిన్ని ప్రాణాన్ని ఈ లోకంలోకి తీసుకొస్తున్నామన్న అనుభూతి అమ్మలకు ప్రత్యేకం. దాన్ని మాటల్లో వర్ణించడమూ కష్టమే! పైగా తొమ్మిది నెలల ప్రయాణంలో ఎన్నెన్ని మధురానుభూతులు? అందుకే ప్రపనమవ్వడం ఆలస్యం తల్లి పాత్రలోకి ఒదిగిపోతాం. మరి నాన్నలు వాళ్లకే చిన్నారి రాక గురించి ఎన్నెన్నో కలలుంటాయి. కానీ పాపాయిని పెట్టుకోవాలన్నా... వాళ్లకు సంబంధించిన పమలు చేయాలన్నా తడబడుతుంటారు. ఈ దంపతుల మధ్య చిన్ని గొడవలు. వాటికి అస్కారం ఉండొద్దంటే...**

తొమ్మిది నెలలు ఓ ప్రాణాన్ని కడుపులో మోయడం అంత సులువేమీ కాదు. శారీరకంగా, మానసికంగా ఎన్నో ఇబ్బందులు. అందుకే తల్లి మీద అందరూ ప్రత్యేక శ్రద్ధ పెడతారు. నిజానికి ఈ సమయంలో ఏమవుతోందో తెలియక నాన్నలూ కాస్త ఒత్తిడి, ఆందోళనలకు పెరుగుతారు. అందుకే ప్రయాణాన్ని కలిసి సాగించాలంటారు

# నాన్నలు సిద్ధం కావాలి!



నిపుణులు. అంటే మరేమీ లేదు. అమ్మ పాత్రలో ఒదగడం మనకు మాత్రం పుట్టుకతో వచ్చిన విద్యా ఏంటి? తీపి కబురు చెప్పినప్పట్నుంచీ అమ్మ. అత్త బామ్మ... ఇలా ఎవరో ఒకరు మా అప్పుడూ అంతే అంటూ తమ అనుభవాలను చెబుతారు. దీంతో ఆందోళన తగ్గి, మనమూ కాస్త నెమ్మదిస్తాం ఏదైనా సందేహమొచ్చినా పెద్దవాళ్ల దగ్గరో, వైద్యుల ద్వారానో నివృత్తి చేసుకుంటాం. అయితే వీటన్నింటిలో మీవారి భాగస్వామిని చేయండి. ఒక్కో నెలలో వచ్చే మార్పులు, ప్రసవమయ్యే తీరు, పిల్లల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వగైరా అన్నీ కలిసి తెలుసుకోండి పాపాయి కదలిక తెలిసినా, తొలిసారి తన్నినా... ప్రతి ఒక్కరూ అనుభూతి చెందేలా చేయండి. ఇక వైద్యులను కలవడం, స్కానింగ్ సమయాల్లోనూ వారి తోడు ఉండాల్సిందే పిల్లలను ఇలా పెంచడం... వారి భవిష్యత్తును తీర్చిదిద్దడం అని మాట్లాడుకోండి.ప్రసవమయ్యే వరకూ ఒకెత్తయితే... ఆ తరువాత మరొకెత్తు. వాళ్లకి డైపర్లు మార్చడం, నిద్రపుచ్చడం, స్నానం చేయడం ఇలా ఉంటుందా? దాదాపుగా ఈ పనులన్నీ తల్లిపైనే పడతాయి. నిద్రలేమితో శారీరకంగానే కాదు మానసిక సమస్యలూ తలెత్తుతాయి. ఈ ప్రభావం దాంపత్య బంధంపైనా పడుతుంది. తీరా బిడ్డ పుట్టాక నన్ను పటించుకోవట్లేదు అన్న ఫిర్యాదు దంపతులిద్దరికీ నుంచీ వస్తుంది. అందుకే దాని గురించీ మాట్లాడు పిల్లల పనులు ఎ పంచుకుంటూనే ఇద్దరూ కలిసి ఎలా సమయం గడపాలోఎ చర్చించుకోండి. ఇది నాన్నలను సిద్ధం చేసినట్లే అవదు. మీ దాంపత్యంలో మరింత దగ్గరితనం తెస్తుంది. మరి మీరూ కాబోయే నాన్నని సిద్ధం చేస్తారా?

**ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్న సౌమ్యకు తప్ప, మిగిలిన స్నేహితులందరికీ ఫోన్ ఇద్కు పిలుపొస్తుంది. కారణం... ఆమె రెజ్యూమె పేలవంగా ఉండటమే. అందుకే నెన్నెంతో శ్రద్ధాసక్తులతో మీరేంటో తెలిసేలా రూపొందించాలి.**

నియామకంలో పలురకాల అంశాలకు సంస్థ ప్రాముఖ్యతనిస్తుంది. అయితే ఈ ఎంపిక ప్రక్రియలో రెజ్యూమె పాత్ర చాలా ముఖ్యం. వేలాదిమంది దరఖాస్తు చేసినా కొద్దిమందిని మాత్రమే తర్వాతి దశకు ఎంపిక చేయడంలో ఇది అత్యంత కీలకం. అందుకే అందరిలోనూ ప్రత్యేకంగా మన దరఖాస్తు కనిపించాలి. అడిగిన వివరాలు ఇస్తూనే ప్రత్యేకమైన సంస్థ విషయాలకూ ప్రాధాన్యతనివ్వాలంటున్నారు కెరియర్ నిపుణులు. ముందుగా ఉద్యోగవివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి. ఆ తర్వాత సంస్థ నైపుణ్యాలు, అనుభవాలను తెలుసుకోవాలి. దానికి తగినట్లుగా అర్హతలను జోడిస్తూ రెజ్యూమెను మలుచు కోవాలి. ఇందులో మీరు పొందుతున్న సమాచార

# మీ రెజ్యూమె ప్రత్యేకం



మంతా తేలికగా గుర్తించేలా ఉండాలి. సులభంగా అర్థమయ్యే డిజైన్ ఎంచుకోవాలి. స్పష్టమైన ఫాంట్, అక్షరాలు పొందికగా, వాక్యాలు, పదాల మధ్య సమానమైన ఖాళీ ఉండేలా జాగ్రత్తపడాలి.మీ అనుభవాన్ని వివరిస్తూ టూకీగా ప్రారంభంలోనే మీగురించి చెప్పే రెజ్యూమె కంపెనీకి మీరెంత ఉపయోగపడతారో మొదట్లోనే అర్థమయ్యేలా చేస్తుంది. అలాగే మీరు దరఖాస్తు చేస్తున్న ఉద్యోగానికి సరిపడా మీకున్న నైపుణ్యాలను సవివరంగా పొందుపరచాలి.జనుభవం గురించి వివరించేటప్పుడు గత సంస్థలో బృందాన్ని నడిపించాను. అయిదుగురితో కూడిన బృందానికి నాయకత్వం వహించానని చెప్పడం బాగుంటుంది. మీకు జెటాయించిన సమయంలో పూర్తిచేసిన ప్రాజెక్టుల వివరాలు, ఆదా చేసిన ఖర్చులు వంటివాటిని సంఖ్యల్లో స్పష్టంగా రాస్తే మీ విజయాలు ప్రత్యేకంగా కనిపిస్తాయి. సమస్య పరిష్కారంలో మేపాత్రనీ ఒక్కతాటిపై మీరు నడిపించిన తీరువంటివి మీకు అందరి కమ్యూనికేషన్ స్కిల్స్‌ను వివరిస్తాయి.సంస్థ అభివృద్ధికి సాయపడేలా మీకున్న సామర్థ్యాని అదనపు కోర్సులు, ఎన్జీవోల్లో మీరు అందించిన ఒక తలను తెలియ జేయాలి ఇవన్నీ మీ జవరాలకీ చోటివ్వాలి. ఇవన్నీ మీ నైపుణ్యాలను మెరుగుపరుచు కోవడానికి ఎలా ఉపయోగపడా నడయో కూడా చెబితే మంచిది.

**కారణంగా సౌందర్యంపై ఇంతలా పడు తుంది కాబట్టి ఇలాంటి మానసిక సమస్యలకు దూరంగా ఉండకూడదని నిపుణులు ఈ చిన్న చిట్కాను పాటించాలి.**

✦ ఖాళీగా ఉంటే ఏవేవో ఆలోచనలతో మనసంతా అయోమయంగా ఉంటే ఇలాంటప్పుడు ఏపరైతే ఇష్టంగా చేయాలంటే ఆ పనిలో మారిపోమంటున్నారు నిపుణులు.

# ఒత్తిడి చిత్తు చేయాలంటే !

✦ మనం రోజూ తీసుకునే ఆహారం ద్వారా కూడా ఒత్తిడిని అదుపు చేసుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో డార్క్ చాక్లెట్ గుడ్లు, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు ఎకునకవగా ఉండే చేపలు, చామొమైల్ టీ.. వంటివి చక్కగా పనిచేస్తాయట! వీటిలో ఉండే పోషకాలు యాంటీ ఆక్సిడెంట్లే అందుకు ప్రధాన కారణమంటున్నారు నిపుణులు.



ఒత్తిడిని కలుగజేసే కార్టిసాల్ హార్మోన్ స్థాయుల్ని అదుపులో ఉంచడంలో వ్యాయా మం, యోగా, ధ్యానం.. వంటివి చక్కగా దోహం చేస్తాయంటున్నారు నిపుణులు. అందుకే రోజూ ఉద యం లేదా సాయంత్రం ఓ అరగంట పాటు మీకు నచ్చిన వ్యాయామాలు చేస్తే ఒత్తిడికి దూరంగా ఉండచ్చంటున్నారు.

✦ ఒత్తిడిగా అనిపించి నప్పుడు కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్ మీ మనసుకు నచ్చిన వారితో కాసేపు సమయం గడిపి చూడండి. మంచి ఉపశమనం లభిస్తుంది. ఈ చిట్కాలన్నీ పాటించినా ఒత్తిడి ఆందోళన చేస్తే మాత్రం వెంటనే మానసిక నిపుణులను సంప్రదించదు ఉత్తమురా మొదట్లోనే సమస్య నుంచి డచ్చు కాబట్టి ఇతర సమస్యలలో కూరుకుపోకుండా జాగ్రత్తపడండి.

# రాత్రి పూట ఇవి మాత్రం తినరాదు..



వివిధ కారణాల వల్ల కొందరు రాత్రిపూట భోజనం బాగా లేటుగా ఉంటారు. కొందరు ఇంట్లో ఉండి కూడా అర్ధరాత్రి వరకు భోజనం చేయ కుండా.. టీవీ చూస్తూ,కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సమయాన్నిగడి పేస్తారు. మరికొందరైతే అర్ధరాత్రి వరకు ఫ్రెండ్‌తో చాట్ చేస్తూ.. నిద్ర రాకుండా మధ్యమధ్యలో స్నాక్స్, బిస్కట్స్.. స్టాకింగ్ లాగించేస్తుంటారు. ఇలా రాత్రుళ్లు ఆలస్యంగానో లేక టైంపాస్కో ఆహారం తినడం వల్ల తీసుకున్న ఆహారం సరిగ్గా జీర్ణమవ్వదు సరికదా.. శరీరంలో అనవసరమైన కొవ్వులు, క్యాలరీలు చేరి క్రమంగా బరువు పెరగడం, నిద్రలేమి.. వంటి పలుఆరోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉంటుంది. ఈ రాత్రులు ఆలస్యంగా తినకూడని కొన్ని ఆహార పదార్థాలగురించి తెలుసుకుందాం రండి..

**తీపి పదార్థాలు.**తీపి పదార్థాలు తినడం వల్ల నిద్రొస్తుందనే భావన చాలామందిలో ఉంటుంది. అందుకేపడుకోవడానికి ముందు ఏదైనా స్వీటో లేదంటే చాక్లెటో, ఐస్క్రీమో.. ఇలా ఏదో ఒకటి తినేసి పడుకుంటారు. కానీచక్కెరలు ఎక్కువగా ఉంటే ఇలాంటి పదార్థాలు లేట్‌నెట్స్ తినకపోవడమే ఉత్తమం. ఒకవేళ తిన్న వాటిలోని చక్కెర రక్తంలోకి చేరిపోయి శరీరంలో శక్తిని క్షీణింపజేస్తుంది. అలాగే ఇవి నిద్రాభంగం కలిగించే అవకాశం కూడా లేకపోలేదు. కాబట్టి ఇలాంటి చక్కెరలు అధికంగా ఉండే ఆహార పదార్థాలను రాత్రిళ్లు తినకపోవడమే మంచిది

**.కొవ్వులు నిండినవి..**పిజ్జా, బర్గర్, ఐస్క్రీమ్స్, కేక్స్ వంటి కొవ్వులు అధికంగా ఉండే ఆహార పదార్థాలు తినడం వల్ల కడుపు నిండుగా అనిపించేలా చేస్తుంది. దీనివల్ల ఒక్కోసారి జీర్ణవ్యవస్థ మందగించి ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. దీంతో మరుసటి రోజు ఉదయం బద్ధకంగా అనిపిస్తుంటుంది. కాబట్టి రాత్రుళ్లు ఇలాంటి పదార్థాలకు దూరంగా ఉండడం మంచిది.



**కెఫీన్ అధికంగా...** కూల్డ్రింక్స్ నిమ్మజాతి పండ్లతో తయారు చేసిన రసాలు.. వంటి అనుత్వం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను రాత్రిళ్లు తీసుకోకపోవడమే మంచిది. ఎందుకంటే ఇందులో ఉండే ఆమ్ల గుణాలు జీర్ణవ్యవస్థలోకి చేరి పలు జీర్ణ సంబంధిత సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుంది. కాబట్టి వీటిని రాత్రిపూట తీసుకోకపోవడమే ఉత్తమం. అలాగే నైటిషిఫ్ట్ పనిచేసేవారికి పని ఒత్తిడి, తలనొప్పి.. వంటి వాటి నుంచి ఉపశమనం కాఫీలు, టీలు ఎక్కువగా తాగుతారు. ఇందులో ఉంటే కెఫీన్ కడుపులోకి చేరి జీర్ణవ్యవస్థలో అమత్వం మరింతగా పెంచే అవకాశం ఉంటుంది. ఇది కూడా ఆరోగ్యకరం కాదు. కాబట్టి వీటిని పదే పదే తాగకుండా జాగ్రత్తపడటం మంచిది.

**ప్రొటీన్లు ఎక్కువయ్యా?**

కొంతమంది రాత్రి పడుకునే ముందు చికెన్, మటన్.. వంటి పదార్థాల్ని ఫుల్గా తినేసి పడుకుంటారు. ఇలా ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలు ఎక్కువ మొత్తంలో తిని పడుకోవడం వల్ల కడుపు నిండుగా ఉండి ఉన్నట్లు అనిపిస్తుంది. అలాగే జీర్ణక్రియ కూడా సాఫీగా సాగక అజీర్తి సమస్య ఎదురవ్వవచ్చు. కాబట్టి రాత్రిపూట ఇలాంటి ఆహార పదార్థాలు ఎంత తక్కువగా తింటే అంత మంచిది. అలాగే ఎక్కువ మసాలాలతో తయారు చేసిన స్పైసీ ఫుడ్స్ జోలికి కూడా వెళ్లకపోవడం ఉత్తమం. అలాగే పండ్ల ఫ్లేవర్స్ తయారు చేసిన పెరుగు కూడా రాత్రుళ్లు తినడం అంత శ్రేయస్కరం కాదు. ఎందుకంటే ఇందులో అధికంగా ఉండే చక్కెరలు ఆరోగ్యానికి హాని చేస్తాయి. కాబట్టి దీనికంటే మామూలుగా మనం ఇంట్లో తయారు చేసుకునే పెరుగు తీసుకోవడం చాలా మంచిది.

# మహాశక్తి స్వరూపిణి

భక్తుల పాలిట కరుణార్ద్రహృదయ అయిన రాజరాజేశ్వరీదేవి దశమినాటి జాబిలిలా ప్రకాశిస్తూ శ్రీమాతగా, శ్రీమహా రాణిగా స్తుతులు అందుకుంటున్నాయి. శ్రీమత్ సింహాసనేశ్వరిగా దర్శనమిచ్చి విశ్వశాంతిని వికసింపజేస్తోంది, విజయాలు చేకూరుస్తోంది. అందుకే దేవీనవరాత్రుల్లో మహానవమి, విజయ దశమి తిథులకు అంత ప్రాముఖ్యత వచ్చింది. ఆచార సంప్రదాయాలను అనుసరించి నవమి నాడు నవదుర్గలలోని సిద్ధిదాత్రిని, దశమినాడు రాజరాజేశ్వరీ మాతను అర్చిస్తుంటారు. అమ్మవారి భక్తులు.ముగురమ్మల మూల పుటమ్మ చాల పెద్దమ్మనవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిదో రోజు మహా నవమి మహోత్సవం. దుర్గాదేవి రూపమైన సిద్ధిధాత్రిని ఈ రోజున ఆరాధిస్తారు. దుర్గా మాత ఈ అవతారం లోనే మహిషా సురుణ్ణి మట్టి కరిపించి లోకానికి కల్యాణం చేకూర్చింది. భక్తుల కోర్కెలను సిద్ధింపచేస్తుంది. అందుకే ఆ చల్లని తల్లిని.. 'అమ్మలగన్నయమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ'అంటూ స్తుతిస్తాం. ఆ ముగ్గురమ్మలే మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి స్వరూపాలుగా పూజలు అందుకునే తల్లులు. పెద్దమ్మ అంటే మహాశక్తి స్వరూపిణి అని అర్థం. అండపిండ బ్రహ్మాండాలంతట నిండిపోయిన శక్తిస్వరూపమే ఆమె. ఈ శక్తి స్వరూపిణి సమస్త జీవరాశుల్లోనూ ఇమిడి ఉంటుంది. సృష్టి ప్రారంభంలో అవత రించిన దివ్యశక్తి త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను సృజించింది. లక్ష్మి, సరస్వతులను సృష్టించి విష్ణువు, బ్రహ్మలకు ఇచ్చింది. ఈ జగన్మాతను ఆరాధించే శివయ్య సకల సిద్ధులనూ పొందాడు. తనలో సగం చేసుకుని శివుడు అర్ధనారీశ్వరుడు అయ్యాడు. శివుని శరీరంలో ఎడమ వైపున ఉంటే తల్లే సిద్ధిదాత్రీ దేవి అన్నది సాధకుల విశ్వాసం. ఆ శక్తిస్వరూపిణి అతీంద్రియ

ఆధ్యాత్మికం

# చిక్కుడు చిక్కీ

**పల్లీ చిక్కీ, నువ్వుల చిక్కీ లాంటివి అందరికీ తెలుసు కానీ చిక్కుడు గింజలతో కూడా చిక్కీ చేస్తారు. ఇది గోదారోళ్ల వంటకం. ఈ చిక్కు గింజలతో చిక్కీ రుచి మామూలుగా ఉండదు. మరి తెలుసుకుందాం..**

గోదావరి జిల్లాల్లో దేశవాళి చిక్కుడు పాదులు ఉంటాయి. కాయలు ముదిరిన తర్వాత కోసి, గింజలు తీస్తారు. ఇవి సోయాబీన్స్ లానే ఉంటాయి. ఈ చిక్కుడు గింజల్ని ముందు నానబెట్టి, ఆనక ఎండబెట్టి పొట్టు తీయాలి. బెల్లం ముదురు పాకం పట్టి, అందులో దోరగా వేయించిన చిక్కుడు పప్పు, కాస్త యాలకుల పొడి వేసి కలపాలి. ఒక పళ్లెంలో కాస్త నెయ్యి రాసి, చిక్కుడు పాకాన్ని సమంగా సర్ది, ముక్కలుగా కట్ చేయాలి. కప్పు గింజలకు కప్పున్నర బెల్లం పడుతుంది. ఇది రుచికి రుచి, పోషకాలు



మెండు, పిల్లలు ఇష్టంగా తినే ఈ చిరుతిండి బాలింతలు, గర్భిణులకూ చాలా మంచిది. ఇది శక్తిని పెంచుతుంది. ఎముకలను దృఢంగా చేస్తుంది. నడుమునొప్పి తగ్గుతుంది. హృద్రోగాలు, క్యాన్సర్లను కూడా నిరోధిస్తుంది. ఊబకాయం రాదు ఎంత మంచిదో కదా! నచ్చితే మీరూ ప్రయత్నించండి.

# క్యాబేజీ రోలర్

మిగతా కూరగాయలన్నింటినీ తరగడం ఒకెత్తు. కానీ క్యాబేజీ, క్యాలీఫ్లవర్ లాంటి వాటిని సన్నగా కట్ చేయడం మరొకెత్తు. ఆ శ్రమ లేకుండా మల్టీ ఫంక్షన్ రోలర్‌ను తీసుకురండి. క్యాబేజీని శుభ్రం చేశాకె రెండు చిన్న ముక్కలుగా చేసుకుని పై భాగంలో ఉన్న బాస్కెట్‌లో వేసి,హ్యాండిల్‌ను తిప్పితే సరి. సన్నని ముక్కలుగా బయటకు వచ్చేస్తాయం. అవికూడా మనకు కావాల్సిన ఆకారాల్లో వచ్చే బ్లేడ్‌లను ఏర్పాటుచేసుకునే వీలూ ఉంటుంది. దీంతో బంగాళాదుంపలు, క్యారెట్ సొరకాయ.. లాంటి ఇతర కూరగాయలూ కట్ చేయొచ్చు.





# తొలి వన్డేలో ఆస్ట్రేలియా విజయం

## 100 పరుగులకే భారత్ మహిళా జట్టు ఆలౌట్




**ఢిల్లీ:** ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ మహిళా జట్టుకు తొలి రోజే ఓటమి ఎదురైంది. తొలి వన్డేలో 5 వికెట్ల తేడాతో భారత్‌పై ఆస్ట్రేలియా విజయం సాధించింది. గురువారం జరిగిన తొలి వన్డేలో ఆతిథ్య ఆస్ట్రేలియా దూకుడు ప్రదర్శించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ మేగాన్ షట్ 6.2-1-19-5 దెబ్బకు 34.2 ఓవర్లలోనే 100 పరుగులకు ఆలౌట్ అయింది. కిమ్ గార్త్, అష్లే గార్డనర్, అన్నాబెల్, సదర్‌ల్యాండ్, అలానా కింగ్ తలో వికెట్ తీశారు. భారత్ ఇన్నింగ్స్‌లో జెమీమా రోడ్రిగెజ్ 42 బంతుల్లో 23 పరుగులు, ఒక ఫోర్‌తో టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఇక హార్లీన్ డియోల్ 34 బంతుల్లో 19 పరుగులు, 3 ఫోర్లు, హర్మన్‌ప్రీత్ కౌర్ 31 బంతుల్లో 17 పరుగులు, 2 ఫోర్లు, రిచా ఘోష్ 35 బంతుల్లో 14 పగులతో రెండంకెల స్కోర్లు చేశారు. అలాగే ప్రియా పూనియా 17 బంతుల్లో 3 పరుగులు, స్మృతి మంధన 10 పరుగుల్లో 8 పరుగులు, దీప్తి శర్మ 4 బంతుల్లో 1 పరుగు, సైమా ఠాకోర్ 18 బంతుల్లో 4 పరుగులు, టిటాస్ సాధు 4 బంతుల్లో 2 పరుగులు, ప్రియా మిశ్రా ఒక్క పరుగు కూడా చేయకుండా వైఫల్యం చెందారు. కాగా 101 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా ఆడుతూ పాడుతూ విజయ తీరాలక చేరింది. ఓపెనర్ల ఫోబ్ లిచ్‌ఫీల్డ్ 29 బంతుల్లో 35 పరుగులు, 8 ఫోర్లు చేయగా, జార్జియా వాల్ 42 బంతుల్లో 46 పరుగులు, 6 ఫోర్లు, ఒక సిక్స్‌తో నాటౌట్‌గా రాణించడంతో ఆ జట్టు కేవలం 16.2 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. ఆస్ట్రేలియాను మధ్యలో రేణుకా సింగ్ 2-0-45-3, ప్రియా మిశ్రా 2-0-11-2తో భయపెట్టారు అయితే తహిళ మెక్‌గ్రాత్ 4 పరుగుల నాటౌట్ సాయంతో జార్జియా వాల్ ఆస్ట్రేలియాను విజయతీరాలకు చేర్చింది. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో ఎల్లిస్ పెర్రీ 1 వికెట్, బెత్ మూనీ 1 పరుగు, అన్నా బెల్ సదర్ ల్యాండ్ 6 పరుగులు, అష్లే గార్డనర్ 8 పరుగులతో తక్కువ స్కోర్లకే ఔటయ్యారు. ?ఇక ఈ సిరీస్‌లో రెండో వన్డే బ్రిస్బేన్ వేదికగా ఈ నెల 8వ తేదీన జరగనుంది.

# భారత్‌దే ఆసియా కప్

## పాక్‌ను మట్టికరిపించి మూడో టైటిల్ కైవసం

**ఢిల్లీ:** ఆసియాకప్ జూనియర్ హాకీలో భారత జట్టు వరుసగా తమ ఖాతాలో మూడో టైటిల్‌ను వేసుకుంది. సూపర్ ఫామ్‌ను కొనసాగించిన ఈ జట్టు ఫైనల్స్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను 53తో మట్టికరిపించింది. ఇక ఆర్జీత్ నాలుగు గోల్స్‌తో భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో భారత్ తరఫున ఆర్జీత్ 4వ నిముషంలో, 18వ నిముషంలో, 47వ నిముషంలో, 54వ నిముషలంల నాలుగు గోల్స్ కొట్టగా, దిల్‌రాజ్ సింగ్ 19వ నిముషంలో ఓ గోల్ సాధించాడు. అయితే ఈ టోర్నీలో ఆర్జీత్ మూడు పెనాల్టీ కార్నర్‌లను గోల్స్‌గా మలిచాడు. అంతేకాకుండా ఓ ఫీల్డ్ గోల్ చేశాడు. మరోవైపు పాకిస్థాన్ జట్టులో సుఫియాన్ 30వ నిముషంలో, 39వ నిముషంలో రెండు గోల్స్ చేయగా, హనన్ షాహిద్ 3వ నిముషంలో ఒక గోల్ కొట్టాడు. అయితే అంతకు



ముందు రోజు జరిగిన రెండో సెమీఫైనల్స్‌లో భారత్ 3-1 గోల్స్‌తో మలేసియాపై ఘన విజయం సాధించింది. భారత్ తరఫున దిల్‌రాజ్ సింగ్ 10వ నిమిషంలో, రోహిత్ 45వ నిమిషంలో, శార్దానంద్ తివారి 52వ నిమిషంలో చెరో గోల్ తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక మలేసియా తరఫున అజీముద్దీన్ 57వ నిమిషంలో ఏకైక గోల్‌ను సాధించాడు. దీంతో భారత్ ఖాతాలో ఒక రేర్ రికార్డు నమోదు అయింది. ఈ టోర్నమెంట్‌తో భారత్‌కు ఇది అయిదో టైటిల్ కావడం విశేషం. అంతకుముందు 2004, 2008, 2015, 2023లో విజేతగా నిలిచింది. కొవిడ్ కారణంగా 2021లో ఈ టోర్నీ జరగలేదు. దీంతో ఇప్పటివరకు అత్యధికసార్లు ఈ టైటిల్ గెలిచిన జట్టుగా భారత్ రికార్డుకెక్కింది. ఇక టీమ్ఇండియా తర్వాత పాకిస్థాన్ ఈ ట్రోఫీని మూడు సార్లు అందుకుంది. కాగా ఈ ట్రోఫీ గెలిచిన సందర్భంగా భారత్ హాకీ ప్లేయర్లు, సిబ్బందికి హాకీ ఇండియా భారీ నజరానా ప్రకటించింది. ఒక్కో ఆటగాడికి 2 లక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా సిబ్బంది ఒక్కొక్కరికి 1లక్ష రూపాయల రివార్డును ఇవ్వాలని నిర్ణయించికున్నట్లు పేర్కొంది.



# ఐసిసికి తలనొప్పిగా ఛాంపియన్స్ ట్రోఫీ

## కొలిక్కిరాని పిసిబి, బిసిసిఐ మధ్య చర్చలు

## పాకిస్థాన్ ప్రతిపాదనకు భారత్ నో

## నిర్వహణపై కొనసాగుతోన్న ప్రతిష్టంభన

**ఢిల్లీ:** వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగాల్సి ఉన్న ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీ ఈ టోర్నీపై ఇంకా ప్రతిష్టంభన నెలకొన్నది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి), భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) మధ్య ఛాపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లను నిర్వహించే విషయమై జరుగుతున్న చర్చలు ఇప్పట్లో కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. పాకిస్థాన్‌కు టీమిండియాను పంపేది లేదని గతం నుండి బిసిసిఐ స్పష్టం చేస్తూ వస్తోంది. కానీ హైబ్రిడ్ మోడల్‌లో టీమిండియా ఆడే మ్యాచ్‌లను నిర్వహించాలని చెప్పింది. చివరకు ఐసీసీజోక్యంతో ఎట్టకేలకుహైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు అంగీకరించిన పాకిస్థాన్ మళ్లీ మెలిక పెట్టింది. ఇదే సమయంలో ఐసీసీఎదుట పలుడిమాండ్లను పెట్టింది. భారత్‌లో భవిష్యత్‌లో జరుగబోయే టోర్నీల్లో ఆడేందుకు తాము కూడా వెళ్లమని, ఆ మ్యాచ్‌లను కూడా హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించాలని పట్టుబడుతున్నది. అయితే పాకిస్థాన్ చేస్తున్న ఈ డిమాండ్లను భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు తిరస్కరించింది. భద్రతా కారణాల దృష్ట్యా ఛాంపియన్స్ ట్రోఫీకోసం టీమిండియాను పాక్ పంపేందుకు నిరాకరిస్తున్నట్లు స్పష్టంచేసింది. భారత్‌లో భద్రతాపరమైన ముప్పు లేనందున తమదేశంలో జరిగే ఐసీసీ ఈవెంట్స్‌కిహైబ్రిడ్ మోడల్‌ని అంగీకరించేది లేదంటూ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు డిమాండ్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు తోసిపుచ్చింది. ఈ విషయంలో ఐసీసీకి స్పష్టమైన సందేశం బిసిసిఐ పంపింది. దాంతో ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ వ్యవహారం ప్రస్తుతం ఐసీసీకి తలనొప్పి వ్యవహారంగా మారింది. కాగా రాబోయే కాలంలో భారత్ పలు ఐసీసీ టోర్నీలకు ఆతిథ్యం ఇవ్వబోతున్నది. శ్రీలంకతో కలిసి మహిళల వన్డే ప్రపంచకప్-2025, 2026లో టీ20 వరల్డ్ కప్‌కి ఆతిథ్యం ఇవ్వనున్నది. అలాగే 2029 ఛాంపియన్స్ ట్రోఫీ, 2031 వన్డే ప్రపంచకప్ భారత్‌లోనే జరగాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రస్తుత సంక్షోభానికి ముగింపు పలికేందుకు సామరస్యపూర్వకమైన పరిష్కారాన్ని కనుగొనేందుకు అటు ఐసీసీ, ఇటు బిసిసిఐ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే త్వరలోనే ఐసీసీతో భారత్ క్రికెట్ బోర్డు సమావేశం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇక ఛాంపియన్‌షిప్ ట్రోఫీ నిర్వహణ విషయమై తెగే వరకూ పాకిస్థాన్ మొండి వైఖరి అవలంబించినట్లయితే చివరి అస్త్రంగా ఈ వ్యవహారంలో ఐసీసీ కీలక నిర్ణయం తీసుకోవచ్చని సమాచారం. వచ్చే ఏడాది జరగాల్సిన ఈ ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యం ఇచ్చే హక్కులను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నుండి తప్పించే ఆలోచనలో ఐసిసి ఉన్నట్లు తెలుస్తోంది.



# మాస్టర్స్ టోర్నీలో ప్రిక్వార్టర్స్‌కు ప్రియాంశు, తన్వి

**ఢిల్లీ:** గువాహటి మాస్టర్స్ టోర్నీలో టాప్ సీడ్ ప్లేయర్లు ప్రియాంశు రజావత్, తన్విశర్మ ప్రికార్వర్ట్స్‌లోకి ప్రవేశించారు. పురుషుల సింగిల్స్ పోరులో ప్రియాంశు 22-20, 21-14తో ఆర్యపై విజయం సాధించాడు. ఇక మహిళల సింగిల్స్‌లో తన్విశర్మ 21-18, 21-14తో తాన్య హేమంత్‌పై గెలిచి ముందంజ వేసింది. వలిశెట్టి శ్రియాంశి 21-19, 21-14తో ఉన్నతి హుడాపై గెలిచింది.






# వరల్డ్ చెస్ డ్రా

## గుకేష్, లిరెన్ మధ్య తారస్థాయి పోటీ

**ఢిల్లీ:** ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో భారత గ్రాండ్‌మాస్టర్ డి గుకేష్, చైనాకు చెందిన డింగ్ లిరెన్ మధ్య పోరు ఉత్కంఠగా కొనసాగుతోంది. ఇద్దరూ గేమలను డ్రా చేసుకోవడంలో పోటీ పడుతున్నారు. చివరికి ఫైనల్‌లో వరుసగా నాలుగో గేమ్ డ్రా కావడం గమనార్హం. తాజాగా ఇద్దరి మధ్య జరిగిన ఎనిమిదో గేమ్ 51 ఎత్తుల్లో మరోసారి డ్రాగా ముగిసింది. ఇద్దరి మధ్య మొత్తం 14 గేములు జరుగుతాయి. ?ఇప్పటికి ఎనిమిది గేములు పూర్తయ్యాయి. ఇద్దరూ 4 పాయింట్లతో సమ ఉజ్జీగా ఉన్నారు. మొదటి 7.5 పాయింట్లు సాధించిన ప్లేయర్ విశ్వ విజేతగా నిలుస్తాడు. చెన్నైకు చెందిన 18 ఏళ్ల గుకేశ్ మూడో గేమ్‌లో నెగ్గాడు మిగిలిన ఆరు గేములు డ్రాగా ముగిశాయి. తొమ్మిదో రౌండ్ గేమ్ ఫలితం వచ్చేసరికి రాత్రి మరింత సమయం పట్టనుంది. ఇక ఇద్దరు ఆటగాళ్ల మధ్య జరిగిన రెండో,నాలుగో,ఐదో, ఆరో గేమ్‌లు కూడా డ్రా అయ్యాయి. చైనాకు చెందిన 32 ఏళ్ల లిరెన్ తొలి గేమ్‌ను గెలుపొందగా, 18 ఏళ్ల గుకేశ్ మూడో గేమ్‌ను గెలుచుకున్నాడు. 7వ గేమ్ సమయంలో, తెల్ల కాయిన్స్‌తో ఆడుతున్న గుకేశ్ పటిష్ట స్థితిలో ఉన్నప్పటికీ, చైనీస్ స్టార్ అద్భుతమైన డిఫెన్స్ చేయడంతో డ్రాగా ముగిసింది. 72 మూవ్స్ తర్వాత, గుకేశ్ ఒక బంటుతో ముందున్నాడు. ఈ డ్రా గేమ్ తర్వాత ఇద్దరు ఆటగాళ్లు తలో 3.5 పాయింట్లతో సమంగా నిలిచారు. 7వ మ్యాచ్ 5 గంటల 20 నిమిషాల పాటు సుదీర్ఘంగా సాగింది. చివరి మ్యాచ్ నాలుగు గంటలకు పైగా సాగింది. గుకేష్ చివరి వరకు ఒక అడుగు ఆధిక్యంలో ఉన్నప్పటికీ, అతను దానిని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. కాగా 14 గేమ్‌ల మ్యాచ్‌లో 7.5 పాయింట్లు సాధించిన మొదటి ఆటగాడు మ్యాచ్ గెలిచి ప్రపంచ ఛాంపియన్‌గా నిలుస్తాడు.

# విశాల్ మెగామార్ట్ రూ.8వేల కోట్ల ఐపిఒ

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** గురుగావ్ ప్రధాన కార్యాలయంలో దేశవ్యాప్తంగా సూపర్‌మార్ట్‌ను నిర్వహిస్తున్న విశాల్ మెగా మార్ట్ తొలి పబ్లిక్ ఇష్యూకు రానుంది. మార్కెట్ నుంచి రూ.8 వేల కోట్లు సమీకరించేందుకు ఉద్దేశించిన ఈ ఐపీఓ డిసెంబరు 11న ప్రారంభమై 13న ముగియనుంది. యాంకర్‌ఇన్వెస్టర్లకు డిసెంబరు 10న బిడ్డింగ్ విండో తెరుచుకోనుంది. ధరల శ్రేణి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఐపీఓ పూర్తి ఆఫర్ ఫర్ సేల్ రూపంలో జరగనుంది. ప్రమోటర్ సంస్థ అయిన సమయత్ సర్వీసెస్ ఎల్ఎల్పీ.. ఇష్యూ ద్వారా తన వాటాలను విక్రయించనుంది. ప్రస్తుతం విశాల్ మెగామార్ట్‌లో ఆ సంస్థకు 96.55 శాతం వాటా ఉంది. తాజా షేర్లు జారీ చేయడం లేదు. అంటే మార్కెట్ నుంచి సమీకరించిన నిధులు మొత్తం వాటాదారులకే చేరనున్నాయి. ఇష్యూ కోసం కాన్ఫిడెన్షియల్ మార్గంలో సెబీకి పబ్లిక్ దరఖాస్తు చేసుకోగా, సెప్టెంబర్ 25న గ్రీన్ సిగ్నల్ లభించింది. మధ్య, దిగువ మధ్యతరగతి స్థానానికి విశాల్ మెగామార్ట్ వివిధ నగరాల్లో నెలకొల్పింది. 2024 జూన్ 30 నాటికి దేశవ్యాప్తంగా 626 దుకాణాలు ఉన్నాయి. మొబైల్ యాప్, వెబ్‌సైట్ ద్వారానూ విక్రయాలు జరుపుతోంది. తమ రిటైల్ స్టోర్లలో ఇన్‌హౌస్‌తో పాటు థర్డ్ పార్టీ బ్రాండ్లనూ విక్రయిస్తోంది. దుస్తులు, జనరల్ ఉత్పత్తులు, ఎఫ్ఎమ్‌సీజీ ఉత్పత్తులు ఈ స్టోర్లలో లభిస్తాయి. కోటక్ మహీంద్రా కేపిటల్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఇంటెన్సివ్ ఫిస్కల్ సర్వీసెస్, జెఫ్రీస్ ఇండియా, జెపి మోర్గాన్ ఇండియా, మోర్గాన్ స్టాన్లీ ఇండియా ఈ పబ్లిక్ ఇష్యూకు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.




# లావాదేవీల్లో రూపే కార్డు కొత్త ట్రెండ్!

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** రూపే క్రెడిట్ కార్డ్‌లపై యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా ప్రాసెస్ చేసిన లావాదేవీలు 2025 ఆర్థిక సంవత్సరం మొదటి ఏడు నెలల్లో ఆర్థిక మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం 2024ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రెట్టింపు అయ్యాయి. రూపే అనేది భారతదేశానికి సంబంధించిన సొంత చెల్లింపు నెట్‌వర్క్ వ్యవస్థ. ఇది ప్రభుత్వ మద్దతుతో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ద్వారా 2012లో ప్రారంభించారు. రూపే క్రెడిట్ కార్డ్ జూన్ 2017లో ప్రారంభించారు. అప్పటి నుంచి 2024 అక్టోబర్ వరకు రూ.63,825.8 కోట్ల విలువైన 750 మిలియన్ల లావాదేవీలు జరిగాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో యూపీఐ రూపే క్రెడిట్‌కార్డ్ లావాదేవీలు రూ. 33,439.24 కోట్ల విలువైన 362.8 మిలియన్లుగా నమోదయ్యాయి. కాబట్టి 2025 మొదటి ఏడు నెలల్లో దాదాపు రెండింతలు పెరిగింది. 2023 ఆర్థిక సంవత్సరంలో రెండోభాగంలో మొత్తం రూ.134.67 కోట్లతో 0.86 మిలియన్ లావాదేవీలను నమోదు చేసింది. దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత సెప్టెంబరు 2022లో యూపీఐ రూపే క్రెడిట్ కార్డ్‌లను లింక్ చేయడానికి అపెక్స్ పేమెంట్స్ బాడీ ప్రోగ్రామ్‌ను రూపొందించింది. వినియోగదారులు బిజినెస్ చెల్లింపులు చేయడానికి యూపీఐ యాప్‌లలో తమ రూపే క్రెడిట్ కార్డ్‌లను లింక్ చేయవచ్చు. టైర్॥ నగరాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్రెడిట్ కార్డుల చెల్లింపులను చేరువ చేసేందుకు యూపీఐ ద్వారా క్రెడిట్ కార్డు లావాదేవీలను అందుబాటులోకి తీసుకొచ్చారు. యూపీఐ చెల్లింపులు చేసే వినియోగదారులకు అదనపుక్రెడిట్ సదుపాయాన్ని అందించే యూపీఐ అనుసంధానించబడిన రూపే క్రెడిట్ కార్డ్‌ను ప్రవేశపెట్టామని ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి రాజ్యసభ్యలో పేర్కొన్నారు. యూపీఐ లింక్ చేసిన రూపే క్రెడిట్ కార్డ్‌లపై వ్యాపారి తగ్గింపు రేటు, ఇంటర్‌చేంజ్ ఫీజు చిన్నవ్యాపారులకు రూ.2,000వరకు ఎలాంటి చార్జీలు లేవని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే క్రెడిట్ కార్డు యూపీఐ చెల్లింపులు పెరిగాయని పేర్కొంటున్నారు.




# హ్యుండయ్ ధరల షాక్


**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ప్రముఖ కార్ల తయారీ కంపెనీ హ్యుండయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హ్యుండయ్) ఉత్పత్తికి షాక్ ఇచ్చింది. జనవరి 1 నుండి తమ కార్ల ధరలను పెంచినట్లు ప్రకటించారు. అన్ని మోడళ్లపై రూ.25 వేల వరకు పెంపు (హ్యుండయ్ ధరల పెంపు) కనిపిస్తుంది. ఉత్పత్తి వ్యయం, లాజిస్టిక్ ఖర్చులు పెరగడంతో పాటు, మారకం విలువ ప్రభావంతో ఈ పెంపు చేపడుతున్నట్లు హ్యుందాయ్ గురువారం ఓ ప్రకటనలో ప్రదర్శించారు. ఉత్పత్తి వ్యయంతో పెరిగిన పెంపు నిర్ణయం తప్పలేదని, దీనితో కొంత భాగం వస్తువులకు బదలాయించినట్లు హ్యుండయ్ ఇండియా ఓల్టైమ్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తరుణ్ గార్ తెలిపారు. మోడల్‌ను బట్టి ఈపెంపు ఉంటుందని తెలుస్తుంది. ముఖ్యంగా 2025లో విడుదలయ్యే అన్ని కార్లపైనా ఈ ధరల ప్రభావం ఉండదు. దేశీయంగా హ్యుండయ్ సంస్థ గ్రాండ్ ఐ10 నియోస్ నుంచి ఐయోనిక్ 5 ఈవీ వరకు రూ.5.92 లక్షల నుంచి రూ.46,05 లక్షల వరకు వివిధ మోడల్ కార్లను విక్రయిస్తోంది. ఇప్పటికే ఆడి, బీఎండబ్ల్యూ, బెంజ్ కంపెనీలు ధరల పెంపును ప్రకటించాయి. మరిన్ని కంపెనీలు సైతం ఆ దిశగా అడుగులు వేసే అవకాశం ఉంది.



# జొమాటో షేర్ రికార్డ్

**ముంబై, డిసెంబరు 5:** స్టార్టప్ కంపెనీ జొమాటో ఇంట్రాడేలో షేర్లు రికార్డు సృష్టించాయి. తొలిసారిగా కంపెనీ షేర్ల ధర ఒక్కోటి రూ.304.65 స్థాయికి చేరుకుంది. మధ్యాహ్నం సమయంలో స్టాక్ ధర ఒక్కోటి రూ.299.20 వద్ద ఎన్ఎస్ఈలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే. దీంతో కంపెనీ మార్కెట్ క్యాప్ ప్రస్తుతం రూ.2.85 లక్షల కోట్లుగా ఉంది. దీంతో కంపెనీ షేర్లు తమ సరికొత్త 52 వారాల గరిష్ఠ ధరను చేరుకున్నాయి. ఈ క్రమంలోనే పాటు దీర్ఘ కాలంలోకూడా బులిష్ మెమెంటం కలిగి ఉండటంతో ఇన్వెస్టర్లు ప్రస్తుతం కంపెనీ షేర్లను కొనుగోలు చేయటానికి ఆసక్తి చూపుతున్నారు. వాస్తవానికి కంపెనీ పనితీరు

బ్రోకరేజ్ కంపెనీలు తమ బులిష్ వ్యూ గురించి వెల్లడించాయి. ఈ క్రమంలో రానున్న సమీప భవిష్యత్తులో కంపెనీ షేర్ల ధర ఒక్కోటి రూ.335 స్థాయికి చేరుకుంటుందని టార్గెట్ ధరను ప్రకటించింది. స్విగ్గీతో పోలిస్తే జోమాటోకు అధిక నగరాల్లో కవరేజ్ ఉందని బ్రోక రేజ్ పేర్కొంది. అయితే ఇదే క్రమంలో స్విగ్గీకి హైఫ్రీక్వెన్సీ యూజర్లు ఉండగా జొమాటో మాత్రం రెస్టారెంట్ గ్రాస్ ఆర్డర్ వ్యాల్యూ పరంగా స్విగ్గీ కంటే ముందు వరుసలో ఉందని బ్రోకరేజ్ వెల్లడించింది. టెక్నికల్స్ పరిశీలించినప్పుడు సైతం జొమాటో స్టాక్స్ సమీప భవిష్యత్తుతో ను పరిశీలిస్తే స్టాక్ మార్కెట్లో గడచిన ఏడాది కాలంలో ఇన్వెస్టర్లకు 154 శాతానికి పైగా రాబడిని అందించింది. అలాగే రెండేళ్ల కాలంలో తన ఇన్వెస్టర్లకు 353శాతం మల్టీబ్యాగర్ రాబడులను అందించి పెద్ద సంచలనంగా మారింది. అలాగే గడచిన యేడాది కాలంలో కంపెనీ షేర్లలో ఓలటాలిటీ తక్కువగా ఉండటంతో పాటు స్థిరంగా ముందుకు సాగింది. ఇదే క్రమంలో మరో బ్రోకరేజ్ సంస్థ సీఎల్ఎస్ఏ కంపెనీ షేర్లపై గతంలో అందించిన ఔట్ పెర్ఫామ్ రేటింగ్ కొనసాగిస్తూ టార్గెట్ ధరను రూ.370కి పెంచటం గమనార్హం. వాస్తవానికి జొమాటో వేగవంతమైన వృద్ధి స్టాక్ టార్గెట్ ధరను అప్ గ్రేడ్ చేయటానికి ప్రధాన కారణంగా బ్రోకరేజ్ వెల్లడించింది.




# లాభాల్లో స్టాక్ సూచీలు

**ముంబై, డిసెంబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ లాభాల్లో ముగిసాయి. గురువారం కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు లాభాలకు కారణమయ్యాయి. ఆరంభంలో సూచీలు కాస్త నష్టాల్లోకి జారుకున్నా, తర్వాత బలంగా పుంజుకున్నాయి. ముఖ్యంగా ఐటి షేర్లు. ఉదయం సెన్సెక్స్ 81,182.74 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత కాసేపు నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 80,467.37 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. తర్వాత మళ్లీ పుంజుకొని దాదాపు 1300 పాయింట్లు మేర లాభపడి 82,317.74 పాయింట్ల వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. చివరికి 809.53 పాయింట్లు పెరిగి 81,765.86 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 240.95 పాయింట్లు పెరిగి 24,708.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.72గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఏసియన్‌పెయింట్స్, ఎన్‌టిపిసి వంటి షేర్లు మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిసాయి. ముఖ్యంగా టిసిఎస్, ఇన్ఫోసిస్, టైటాన్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 72.51 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2671 డాలర్ల వద్ద కొనసాగింది.




# వాణిజ్యం

## లక్ష డాలర్లకు బిట్‌కాయిన్!

**ముంబై, డిసెంబరు 5:** క్రిప్టోరెన్సీ బిట్ కాయిన్ విలువ ఏకంగా 1,00,000కు పెరిగింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నిక సందర్భంగా కొన్నాళ్లుగా ఇది భారీగా ర్యాలీ చేస్తున్న విషయం తెలిసిందే. గత నాలుగు వారాల్లోనే సైతం పెరిగింది. దీని దూకుడు అర్థం చేసుకోవచ్చు. క్రిప్టో కరెన్సీ విషయంలో నిబంధనలను పంచుకుంటానని ట్రంప్ ఇచ్చిన కొన్ని గంటల్లోనే ఇది 1,00,000 డాలర్ల మార్కును దాటింది. ఒక దశలో అత్యధికంగా 1,00,512ను తాకింది. మడ్‌రెక్స్ సిఇఒ ఈ పరిమాణాలపై స్పందిస్తూ, బిట్ కాయిన్ దూకుడు వెనక మస్క్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ సామర్థ్యం కట్టబెట్టడం వంటి కారణాలు ఉన్నాయి. దీంతో పాటు అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్చేంజ్ కమిషన్ ఛైర్మన్‌గా పాల్ అట్కిన్‌కు ట్రంప్ బాధ్యతలు అప్పగించడం వంటివి కలిసొచ్చాయి. దీంతో క్రిప్టో అనుకూల పాలసీలు వస్తాయన్న అంచనాలు బలపడ్డాయి.



భవిష్యత్తులో బిట్‌కాయిన్ 1,20,000 డాలర్లకు కూడా చేరే అవకాశం ఉంది అని పేర్కొన్నారు. గతంలో పాల్ అట్కిన్ గతంలో జార్జ్ డబ్ల్యూ బుష్ హయాంలో కూడా ఎస్ఇసి బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత పదవిని వీడాక అమెరికాలో మార్కెట్ నియంత్రణ చాలా తీవ్రంగా ఉందని న్యాయపోరాటం చేశారు. తాజాగా మళ్లీల ఆయనకే ట్రంప్ ఎస్ఇసి పగ్గాలు అప్పజెప్పడం విశేషం. అమెరికా ఎన్నికల రోజున బిట్‌కాయిన్ విలువ 69,374 డాలర్లుగా ఉంది. రెండేళ్ల క్రితం 17వేల డాలర్ల దిగువకు జారిపోయిన ఈ క్రిప్టో కరెన్సీ ఇప్పుడు లక్ష డాలర్లను దాటేయడం విశేషం.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.